తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 255 పేజీలు: 12 వెల: 6.50











**GST 2.0 సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమం మరియు అభివృద్ధి కార్యక్రమాల కోసం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేస్తున్న..**

గౌ॥ భారత ప్రధాని

# శ్రీ నరేంద్ర మోదీ గారికి

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

## మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహృదయ సుస్వాగతం!

**16 అక్టోబర్ 2025, సాయంత్రం 4 గంటలకు రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో**

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ

### ప్రధాని పాల్గొనే కార్యక్రమాలు

గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిచే రూ.13,429 కోట్లు విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన । ప్రారంభోత్సవాలు । జాతికి అంకితం

### శంకుస్థాపనలు

- కర్నూలులో రూ.2,886 కోట్ల విద్యుత్ ప్రాజెక్టులు
- కర్నూలు జిల్లా, ఓర్వకల్లులో రూ.2,786 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- కడప జిల్లా, కొప్పర్తిలో రూ.2,136 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- రూ.677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు
- రూ.964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం-షీలా నగర్ రోడ్డు

### ప్రారంభోత్సవాలు

- రూ.1,142 కోట్లతో చేపట్టిన 6 రహదారి ప్రాజెక్టులు
- కృష్ణాజిల్లా, నిమ్మలూరులో రూ.362 కోట్లతో చేపట్టిన రక్షణ పరికరాల ఉత్పత్తి ప్రాజెక్టు
- రూ.200 కోట్లతో చిత్తూరులో చేపట్టిన ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం

- రూ.546 కోట్లతో చేపట్టి పూర్తిచేసిన రైల్వే ప్రాజెక్టులు
- రూ.1,730 కోట్లతో నిర్మించిన 422 కి.మీ.ల శ్రీకాకుళం-అంగుల్ సహజ వాయు పైప్‌లైన్

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**జీఎస్టీ లాభాలకు ధన్యవాదాలు - ప్రధాని, ముఖ్యమంత్రి కృషికి అభినందనలు**

16-10pg2exHMNWJQEK 2_16-10pg2exHMNWJQEK.qxd 10/16/2025 12:28 AM Page 1





బుధవారం శ్రీశైలంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీశైలంలోని బహిరంగ సభ ప్రాంతంలో టిడిపి, జనసేన, బిజెపి పతాకాలు



ముస్తాబైన ప్రధాని మోడీ బహిరంగసభ వేదిక

# బెంగళూరులో గుంతల రోడ్లు ట్రాఫిక్ జామ్

### ఆస్తిపన్ను కట్టేదిలేదంటూ ప్రజల ఆగ్రహం

**బెంగళూరు, అక్టోబర్ 15:** భారీ వర్షాలు, నిర్వహణ లోపాలతో కర్ణాటక రాజధాని బెంగళూరులో గుంతల మయమైన రోడ్లపై సర్వత్రా చర్చ జరుగుతోంది. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, గుంతలు నిండిన రోడ్ల మీద ప్రయాణంలో ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అధ్వాన్నంగా మారిన రహదారులు, మౌలిక సదుపాయాలపై నగరవాసులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. గుంతల రోడ్లతో విసిగిపోయిన స్థానికులు కర్ణాటక సర్కార్‌పై విమర్శలు చేస్తున్నారు. ఇకపై తాము ఆస్తి పనులు చెల్లించేది లేదంటూ తెగేసి చెబుతున్నారు. ప్రజలబెదిరింపుల నేపథ్యంలో ఈ సమస్యపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పందించారు. రోడ్లపై గుంతలు పూడ్చే పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. అంతేకాదు నగరంలో ట్రాఫిక్‌సమస్యను సరిచేసేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. బెంగళూరు నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగేలా ప్రాధాన్యత ఇస్తున్నాం. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుంతలు పడిన రోడ్లను తారుతో పూడ్చే పనులు వేగంగా జరుగుతున్నాయి అని ఎక్స్ పోస్టులో డికె రాసుకొచ్చారు. గుంతల రోడ్లు, చెత్తకుప్పలు దర్శనమిస్తున్న బెంగళూరు దుస్థితి గురించి తీవ్ర చర్చ నడుస్తోంది. బెంగళూరును సందర్శించిన ఓ విదేశీ అతిథి తనకు ఎదురైన ప్రశ్నను బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా నెటిజన్లతో పంచుకున్నారు. బెంగళూరు రోడ్లు మాత్రమే కాదు వీధుల్లో పేరుకున్న చెత్తను గురించి చైనానుంచివచ్చిన ఆ సందర్శకురాలు వేసిన ప్రశ్నను భారతీయుల దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోడీ రాక నేడే

>> పీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోడీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడినతర్వాత ఎపిలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**సభకు భారీ ఏర్పాట్లు**

జిఎస్‌టి 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జిఎస్‌టి సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికిచెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకుపైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు.

సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకువస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సిఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూనేఉన్నారు. అలాగే జిఎస్‌టి సంస్కరణ లపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శి స్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం ఎప్పటికప్పుడుచర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారంరోజులనుంచి మకాంవేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షి ంచారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ, సమిష్టిగాసభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షి ంచు కుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని**

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ.13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ.9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ.1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోడీ ప్రారంభించనున్నారు. ఇక రూ.2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

**అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:**

- విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థకు శంకుస్థాపన-రూ. 2886కోట్లు
- ఓర్వకల్లు- కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ శంకుస్థాపన రూ. 4922 కోట్లు
- కొత్త వలస- విజయనగరం మధ్య 4వ లైన్ శంకుస్థాపన రూ.493 కోట్లు
- పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ శంకుస్థాపన రూ.184 కోటు
- సబ్బవరం- షీలానగర్ జాతీయ రహదారి శంకుస్థాపన రూ.964 కోట్లు
- రేణిగుంట-కడప-మదనపల్లె రోడ్డు ప్రారంభం రూ. 82 కోట్లు
- కడప-నెల్లూరు చునియంపల్లి రోడ్లు ప్రారంభం రూ. 286 కోట్లు
- కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం రూ.70 కోట్లు
- గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం రూ.98 కోట్లు
- కళ్యాణదుర్గం- రాయదుర్గం- మొలకలమూరు రోడ్డు ప్రారంభం రూ.13 కోట్లు
- పీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం రూ.593 కోట్లు
- నిమ్మకూరులోని తీనిలిలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం రూ.362 కోట్లు
- చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం రూ. 200 కోట్లు
- కొత్తవలస -కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం రూ. 546 కోట్లు
- శ్రీకాకుళం అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం రూ.1730 కోట్లు

**ప్రధాని పర్యటన ఇలా:**

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి

# చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్

>> రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షి ణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోనే అతిపెద్ద చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో"కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాల్సి అని చెప్పారు. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు.. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం" అన్నారు. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రి స్పందించి... వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎపి పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఎపి పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. ఈ రోజు సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఎపి పర్యటనపై ప్రధాని మోడీ తెలుగులో ట్వీట్

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పర్యటనపై ప్రధాని నరేంద్ర మోడీ "ఎక్స్" వేదికగా తెలుగులో ట్వీట్ చేసారు. రేపు, అక్టోబర్ 16న నేను ఏపీలో ఉంటా.. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రార్థనలు చేస్తా.. కర్నూలులో 13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటా.. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతోపాటు మరిన్ని రంగాలను సంబంధించినవి అంటూ ప్రధాని మోడీ ట్వీట్ చేసారు.

## విశాఖ ఉక్కుప్లాంట్‌కు ఊరట

### షేర్లుగా విద్యుత్తు బకాయిలు మారుస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ప్లాంటుకు ఊరట లభించింది. ప్లాంట్‌కు సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైజాగ్ స్టీల్స్ చెల్లించాల్సిన రూ.2400 కోట్ల విద్యుత్ బకాయిలు షేర్లుగా మార్పు చేసింది. ఇందుకు సంబంధించి ఉక్కు మంత్రిత్వశాఖ ప్రతిపాదన చేసింది. ఇందుకు ఏపీ ప్రభుత్వ సుముఖతను వ్యక్తం చేసింది. మొత్తం 7 శాతం బకాయిలను షేర్ కేపిటల్‌గా మార్చేందుకు నిర్ణయం తీసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

16-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి ఉ.10.38
ఆశ్లేష మ.12.45
వర్జ్యం : రా.1.22-3.03
దు.ఉ.9.56-10.43, 2) మ.2.39-3.26
శుభసమయం: ఉ.8.15-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. కోర్టు కేసులు ఓ కొలిక్కి వస్తాయి.

**వృషభం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం:**సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:**బాధ్యతలు సమర్ధవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కన్య :** సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయతాలు కలిసివస్తాయి.

**తుల :** బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థలాలు కొనుగోలు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:**కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయటానికి విఫల యత్నం చేశారు.

**కుంభం:**ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

**మీనం :** పుస్తక పఠనం యందు ఆసక్తి కలిగియుంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బాలసరస్వతీ దేవి ఇక లేరు

>> తెలుగు వారికి సుపరిచితం. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీతో సహా పలు భాషల్లో ఇప్పటివరకు 2000కు పైగా పాటలు ఆలపించి లలిత సంగీత సామ్రాజ్ఞిగా పేరు పొందింది బాల సరస్వతి దేవి. స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి ్మ, మంచి మనసుకు మంచి రోజులు తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏపి కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు. రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి , కావేటి పార్థసారథి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నైలో కొంత కాలం ఉండి అనంతరం గుంటూరుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్లి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. కాగా రావు బాలసరస్వతి దేవి మరణం పట్ల సినీ,రాజకీయ ప్రముఖులు, సంగీత అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు సినీ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం ముగిసినట్లైందని పేర్కొన్నారు.

# ఇక క్షేత్రస్థాయి తనిఖీలు

>> మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్దం చేస్తున్నాం. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధించటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం" అని చంద్రబాబు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. విశాఖలో డేటాసెంటర్ గూగుల్‌తో ఎపి ఒప్పందం చేసుకున్నాం, ప్రపంచంలోనే ఈ నగరం అతి ఎఐ హబ్‌గా మారుతుంది. ఒక వైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పి4 కింద పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఓవైపు సంపద సృష్టి.. మరోవైపు పేదల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఎపిని మారుస్తాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటమే లక్ష్యం. డేటా లేక్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం, పౌరసేవలు ఇలా అన్నిటినీ అనుసంధానం చేశాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం డిజినెర్వ్ సెంటర్ ప్రాజెక్టులోనూ టాటాతో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం కుప్పంలో అమలు అవుతోంది. దీనికి సంజీవని అని పేరు పెట్టాం. సంజీవని ద్వారా ప్రపంచంలో ఉన్న వైద్య చికిత్సల టెక్నాలజీని ఒక చోటకు తెచ్చి రాష్ట్రంలోని అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది మా లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సిఎం సూచించారు.

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు. పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం ఆక్షేపించారు. పిపిపి ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఐటీ, ఆర్టిజిఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

## యూనిఫాంతో షూ వేసుకురాలేదని విద్యార్థినికి పనిష్మెంట్

### అవమానభారంతో విద్యార్థిని అనుమానాస్పద మృతి

**రాంచీ, అక్టోబరు 15:** చెప్పులు వేసుకుని స్కూల్‌కు వచ్చిన విద్యార్థిని చెంపపై ప్రిన్సిపాల్ కొట్టింది. నాటి నుంచి మానసికంగా కుంగిపోయిన ఆ బాలిక ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మరణించింది. జార్ఖండ్‌లోని గర్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బార్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్‌లో దివ్య కుమారి 12వ తరగతి చదువుతున్నది. సెప్టెంబర్ 15న ఆ విద్యార్థిని బూట్లకుబదులుగా చెప్పులు ధరించి స్కూలుకు వచ్చింది. అసెంబ్లీకి అలాగే హాజరైంది. డ్రెస్ కోడ్ పాటించని విద్యార్థిని దివ్య కుమారిని, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ద్రౌపది మింజ్ అందరి ముందు తిట్టింది. అంతేగాక ఆమె చెంపపై కొట్టింది. దీంతో కుటుంబ సభ్యులు డాల్టన్‌గంజ్‌లోని ఆసుపత్రిలో దివ్యకు ప్రాథమిక చికిత్స అందించారు. ఆ తర్వాత రాంచీలోని రిమ్స్‌కు ఆమెను రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతున్న దివ్య అక్టోబర్ 14న మరణించింది.

# రాష్ట్రంలో అద్భుతాలు

>> కృత్రిమ మేధస్సును (ఏఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. గతంలో ఐటీ విప్లవం వల్ల భారత్ లాభపడింది. 2రీ విప్లవం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల రూపురేఖలు మార్చింది. ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ఏఐ)తో కొత్తతరం నగరాలు అభివృద్ధి చెందబోతున్నాయి. అందుకే విద్యకు అంతటి ప్రాధాన్యమైన పాత్ర ఉంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయన్ని గ్రహించారు. అందుకే విద్య, ఐటీని ఒకే మంత్రిత్వ శాఖ కిందకు తెచ్చి, ఆ బాధ్యతలను నాకు అప్పగించారు. ఈ రెండు రంగాల్లో క్షేత్రస్థాయి అత్యుత్తమ ఫలితాలను తేవడమే నా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్ (ఆర్టీజీ). దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమా జంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం మని అన్నారు. గ్రేటర్ విశాఖ ఎకనమిక్ కారిడార్ ను 1ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి, ఇంటిగ్రేటెడ్ ప్రణాళికలు (ఎయిర్ పోర్టు, రైల్వే, రహదారులు) రూపొందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి 30ఏళ్లు పడితే, పదేళ్లలోనే విశాఖను అదేతరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. విశాఖ,అమరావతి, రాయలసీమ ఎకనమిక్ కారిడార్ లను ప్రపంచస్థాయి అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ఎపి నెం.1గా నిలబడుతుంది. ఎంఒయులను పట్టించుకోకుండా నేరుగా ఎగ్జిక్యూషన్ కే వెళ్తున్నాం. ఆర్సెలర్ మిట్టల్ తో ఇప్పటికీ ఎంఒయు లేదు, నవంబర్ లో భూమి పూజ చేస్తున్నాం. చాలామంది దావోస్ వెళ్లి ఏంచేశారని అడిగారు. దావోస్ లో గూగుల్ క్లౌడ్ సిఇఓను సిఎంకలిశారు. నేను ముంబాయి వెళ్లినపుడు టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో పలు ప్రాజెక్టుల పురోగతిపై చర్చించాను. పెట్టుబడుల కోసం క్రియాశీలకంగా ముందుకెళ్తున్నామన్నారు.

# మన్యంలో మళ్లీ రగులుతున్న పోలవరం

### నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలంటూ ఆందోళన

**చింతూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త:** మన్యంలో మళ్లీ పోలవరం రగులుతుంది. పోలవరం బ్యాక్ వాటర్‌తో ఈ ఏడాది పంటలు పండే పరిస్దితి కూడా లేకుండా పోయింది. నాలుగు నెలల పాటు రహదారులు నీటమునిగి ప్రజలు అవస్దలు పడ్డారు. వ్యవసాయం చేయాల్సిన సమయంలో చేయాటనికి వాతావరణం అనుకూలించక, పోలవరం బ్యాక్ వాటర్‌తో పంటభూములు నీటమునిగి వ్యవసాయం దాదాపు కనుమరుగు అయ్యే పరిస్దితి. దాంతో రోజు వారి కూలీలకు కూలి దొరకని పరిస్దితి. కాస్తో కూస్తో ఆర్దికంగా ఉన్న కుటుంబాలు గ్రామాలను వదిలి వేరే ప్రాంతాలకు తరలిపోతున్నాయి. సామాన్యులు, మద్య తరగతి కుటుంబాలు పోలవరం పరిహారం కోసం ఎదురుచూస్తు కాలం వెళ్ళ దీస్తున్నారు. బుధవారం చింతూరు ఐటిడిఎలో జిల్లా కలెక్టర్ గ్రీవెన్సె నిర్వహిస్తున్న సమయంలో కడుపు మండిన ముంపు గ్రామాల ప్రజలు తమ సమస్యను జిల్లా కలెక్టర్ ఎయస్ దినేష్‌కుమార్, చింతూరు ఐటిడిఎ పివో శుభం నోక్వాల్‌కు తెలియ జేయటానికి తరలివచ్చిన సుమారు 2వేల మంది చింతూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఎ ముందు బైటాయించారు. ఐటిడిఎ కార్యాలయం గెట్లను మూసేసిన పోలీసులు ఆందోళకారులు ఎవరు లోపలి రాకుండా గెట్ల వద్ద అడ్డుకున్నారు. బుధవారం ఎండ తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో జిల్లా కలెక్టర్ బయటకు రావాలని నినాదాలు చేసిన ఆందోళకారులు గెట్లను నెట్టివేసి గ్రీవెన్స్ సెల్ లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేశారు. ఐటిడిఎ కార్యాలయం లోపలి గేట్లు మూసివేన పోలీసులు ఆందోళకారులను నిలువరించారు. విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళటంతో బయటకు వచ్చిన ఆయన ఆందోళకారులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. బాధితులు తమకు పోలవరం పరిహారం త్వరగా ఇచ్చి గ్రామాలను ఖాళీ చేయించి తమకు పునరావాసం కల్పించాలని, ఈ ఏడాది వేసిన పంటలు వరదలు, బ్యాక్ వాటర్ కారణంగా కుళ్ళిపోయాయని, తమకు పంట నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఉందని ,వాణిజ్య పంటలు వేసుకునే కాలం కూడా వెళ్ళిపోయిందని, ఈ ఏడాది తమకు పంటలు పండే అవకాశం లేదని, తమ భాధను అర్దం చేసుకోని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వివరించారు. దాంతో స్పందించిన కలెక్టర్ పోలవరం ప్రాజెక్టు ఉన్నతాధికారు లతో మాట్లాడి మొదటి దశగా 41.15కాంటూరు ఉన్నవాటిని పర్వేలు పూర్తి చేసి న్యాయం చేయటానికి ప్రయత్నం చేస్తామని హామి ఇచ్చారు.

# గోవా మాజీ సిఎం రవినాయక్ కన్నుమూత

**పనాజి, అక్టోబరు 15:** గోవా రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ సీఎం రవి నాయక్ ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా గోవా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన రవి నాయక్ మృతితో రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రవి నాయక్ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోవా మంత్రి రవి నాయక్‌జీ మరణవార్త నన్ను కలచివేసింది. అనుభవజ్ఞుడైన పరిపాలనాదక్షుడిగా, గోవా అభివృద్ధికి పాటుపడిన అంకితభావం గల ప్రజాసేవకుడిగా ఆయన చిరకాలం గుర్తుండిపోతారు. ముఖ్యంగా అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు.

గోవా సీఎం ప్రమోద్ సావంత్ కూడా రవి నాయక్ మృతిపై సంతాపం ప్రకటించారు. మా సీనియర్ నేత, కేబినెట్ మంత్రి రవి నాయక్ మరణం తీవ్రంగా బాధించింది. ముఖ్యమంత్రిగా, మంత్రిగా అనేక కీలక శాఖల్లో ఆయన దశాబ్దాల పాటు అందించిన సేవలు రాష్ట్రంపై చెరగని ముద్ర వేశాయి. ఆయన నాయకత్వం, వినయం, ప్రజా సంక్షేమానికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. రవి నాయక్ తన రాజకీయ ప్రస్థానాన్ని 1980లలో మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజీపీ)తో ప్రారంభించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి కీలక నేతగా ఎదిగారు. ఆయన రెండుసార్లు గోవా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1991లో, ఆ తర్వాత 1994లో సీఎంగా పనిచేశారు. 1998 నుంచి 1999 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా సేవలందించారు. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. ప్రమోద్ సావంత్ నేతృత్వంలోని ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో బలమైన సంబంధాలు కలిగిన నేతగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 255 పేజీలు: 12 వెల: 6.50

గోవా మాజీ సిఎం రవినాయక్ కన్నుమూత 2లో

పోర్టులు, రైల్వే ద్వారా సంపద సృష్టి: సిఎం చంద్రబాబు 10లో

# ఇక క్షేత్రస్థాయి తనిఖీలు

## ప్రభుత్వ పథకాల అమలుతీరును స్వయంగా పరిశీలిస్తా

## ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం

## వన్ గవర్నమెంట్-వన్ సిటిజన్ విధానం అమలు

## ఆర్టీజిఎస్, గవర్నెన్స్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం జరిగిన ఆర్టిజిఎస్, గవర్నెన్స్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ,అక్టోబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సిఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టిజిఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జిఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సిఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జిఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సిఎం సూచించారు. వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సిఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సిఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు.

దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సిఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. సంపద సృష్టి జరగాలంటే ఆర్థిక వృద్ధి అవసరం. గత 10 యేళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించ బోతున్నాం. అప్పుడు సంపద >>2


బుధవారం శ్రీశైలం ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

# ప్రధాని మోడీ రాక నేడే

● కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటన ● మల్లన దర్శనం, ప్రత్యేక పూజలు ● పిఎం టూర్ ప్రాంతాల్లో భారీ భద్రత ● ఏర్పాట్లు పర్యవేక్షించిన మంత్రులు, డిజిపి ● పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**విజయవాడ, కర్నూలు, శ్రీశైలం, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** జిఎస్‌టి సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జిఎస్‌టి సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళివరకు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈవేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తి >>2



# 2030 కామన్వెల్త్ క్రీడలు అహ్మాదాబాద్‌లో..

## నవంబరు 26న అధికారిక ప్రకటన

గ్లాస్గో,(యుకె), అక్టోబరు 15: కామన్వెల్త్‌క్రీడలు 2030లో భారత్‌లోని అహ్మాదాబాద్‌లో నిర్వహించాలని క్రీడల ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది. అయితే ఇదే క్రీడలు 2030లో నిర్వహించేందుకు నైజీరియాలోని అబూజాలో నిర్వహిస్తామని పోటీపడుతున్న సంగతి తెలిసిందే. అయితే అహ్మాదాబాద్‌లో అయితే అన్నివిధాలా సౌకర్యవంతంగా ఉంటుందని కామన్వెల్త్ ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది. గ్లాస్గోలో జరగనున్న వచ్చేనెల 26వ తేదీ సర్వసభ్యసమావేశంలో అధికారికంగా ప్రకటన వెలువడుతుంది. మొట్టమొదటిసారిగా ఈక్రీడలు 1930లో కెనడాలోని హ్యామిల్టన్‌లో జరిగాయి. 2010లో న్యూఢిల్లీలో ఈక్రీడల నిర్వహణ తర్వాత తాజాగా 20 ఏళ్లతర్వాత మళ్లీ భారత్‌లో జరుగుతున్నాయి. అలాగే 2036 ఒలింపిక్స్ నుకూడా అహ్మాదాబాద్‌లోనే నిర్వహించాలని భారత్ భావిస్తోంది. భారత్,నైజీరియాలు రెండూ కూడా కామన్వెల్త్ 2030 క్రీడలు నిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తంచేయడంపట్ల ఎగ్జిక్యూటివ్‌బోర్డు హర్షం ప్రకటించింది.

# భారత్‌లో వెండికి తీవ్ర కొరత

## పారిశ్రామిక వినియోగం పెరగడమే కారణం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** భారత్ మార్కెట్‌లో వెండికి తీవ్ర కొరత ఏర్పడింది.పారిశ్రామిక యూనిట్లలో వినియోగం పెరగడం, పండుగల సీజన్ కావడంతో ఆర్డర్లు భారీగా రావడం వంటివాటికితోడు అంతర్జాతీయంగా కూడా సరఫరా కొరతవల్ల వెండికి ఏర్పడిన భారీ గిరాకీ అనుకోకుండాధరలను అమాంతం పెంచేసింది. ఇన్వెస్టర్ల డిమాండ్ భారీగా పరగడంతో కిలో వెండి బుధవారం ఎంసిఎక్స్‌స్పాట్ మార్కెట్‌లో కిలో ఒక్కింటికి రూ.1,75,364గా ట్రేడ్ అయింది. అలాగే డిసెంబరునాటికి ఎంసిఎక్స్ వెండి ఫ్యూచర్స్ కూడా 1,62,150గా ఉన్నాయి మార్కెట్‌దరకంటే 13,214 తక్కువగానే నమోదుకావడం గమనార్హం. భారత్‌లోని అనేక నగరాల్లో ముఖ్యంగా పారిశ్రామిక యూనిట్లు అత్యధికంగా ఉన్న నగరాల్లో వెండి గిరాకీ భారీగా ఉంటుంది. స్పాట్, ఫ్యూచర్ మార్కెట్‌దరలమధ్య 8శాతం తేడా కనిపిస్తోంది.



# నాటి మేటి గాయని రావు బాలసరస్వతీ దేవి ఇక లేరు

## తెలుగు, తమిళం, కన్నడం, హిందీ సహా పలు భాషల్లో నేపథ్యగాయనిగా ప్రసిద్ధి

**హైదరాబాద్, అక్టోబరు 15,ప్రభాతవార్త:** తెలుగు సినీ సంగీతప్రపంచంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.తెలుగు చిత్రసీమ తొలి తరం నేపథ్య గాయనిగా ప్రసిద్ధి చెందిన రావు బాలసరస్వతిదేవి (97) బుధవారం ఉదయం హైదరా బాద్‌లో కన్నుమూశారు. హైదరాబాద్ మణి కొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1928 ఆగస్ట్ 29నజన్మించినబాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో >>2

# సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్

## ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు గర్వకారణం

## వీరాపురం పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు

### కొల్లేరు లేక్ మేనేజ్‌మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు: డి.సిఎం పవన్



**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు., ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడినేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించానన్నారు. చిత్తడినేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని >>2

# మన్యంలో మళ్లీ రగులుతున్న పోలవరం 2లో

# పరకామణి చోరీ కేసు రికార్డులు హైకోర్టుకు

## రేపు సమర్పించనున్న సిఐడి అధికారులు, ఇక సూత్రధారులు బట్టబయలు!

**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి భక్తులు ఎంతో భక్తివిశ్వాసాలతో శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణి నుండి విదేశీ కరెన్సీని చోరీచేసినఘటనలో సిఐడిఅధికారులు హైకోర్టుకు సమర్పించనున్న రికార్డులు కీలకంకానున్నాయి. ఈ కేసుకు సంబంధించిన రికార్డులను సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ నుండి స్వాధీనం చేసుకున్న విషయంతెలిసిందే. హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో స్వయంగా సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ తిరుమలకు చేరుకుని మంగళవారం టిటిడి పరకామణి భవనం,లోపల కరెన్సీనోట్లు, నాణేల లెక్కింపు ప్రక్రియ,భద్రత అంశాలపై గమనించారు. ఈ కేసుపై తిరుమల పోలీసు,విజిలెన్స్ అధికారులతో చర్చించారు. విచారణ చేపట్టారు. అయితే స్వాధీనం చేసుకున్న రికార్డులను రెండురోజుల్లో హైకోర్టుకు అప్పగిస్తామని డిజి అయ్యన్నార్ తెలిపారు. 2023 మార్చినెలలోని పరకామణిలో చోరీ కేసు వివరాలను తిరుమల పోలీసుల నుండి స్వాధీనం చేసుకున్న అయ్యన్నార్ తదుపరి కోర్టుకు సమర్పిస్తే సూత్రధారులెవరనేది తేల్చేయనుంది. ఇప్పుడు ఆ రికార్డుల్లోని కీలక ఆధారాలపై తదుపరి ఏం జరగనుందనే ఉత్కంఠ టిటిడిలో నెలకొంది.2023 మార్చిలో జరిగిన ఈ చోరీ కేసు విచారణ, పూర్తిస్థాయి దర్యాప్తు చట్టపరంగానే సాగించారా!లేక ఏదేని అక్రమాలు చోటుచేసుకున్నాయా అనేది ఇప్పుడు హైకోర్టు ధర్మాసనం వెలువడించే నిర్ణయంపై ఆధారపడనుంది. సిఐడి డిజి ప్రత్యేక బృందం రికార్డులు హైకోర్టుకు సమర్పించిన తరువాత ఏం జరగనుందినేది టిటిడిలో,పోలీసుశాఖలో ఉత్కంఠనెలకొంది.

# మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

## 70 మంది అనుచరులతో లొంగుబాటలో ఆశన్న

## జగ్దేవ్‌పూర్‌కు రెండు బస్సుల్లో చేరుకున్న బృందం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌తో కకావికలం అవుతున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, మహారాష్ట్ర అధిపతి మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి 62 మంది అనుచరులతో మహారాష్ట్ర సిఎం దేవేంద్ర పడ్న వీస్ సమక్షంలో ఆయుధాలతో బుధవారం నాడు లొంగిపోగా ఆయన బాటలోనే మరో సీనియర్ నేత కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవ రావు అలియాస్ ఆశన్న 70 మంది అనుచరులతో ఆయుధాలతో గురువారం నాడు చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగి పోనున్నారు. ఇం దుకు సంబంధించి ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాగా ఆశన్న బృందం రెండు బస్సుల్లో ఆయుధాలతో బుధవారం సాయంత్రం జగ్దల్‌పూర్‌కు చేరుకుంది.

# డబుల్ ఇంజిన్ బుల్లెట్ రైలుతో రాష్ట్రంలో అద్భుతాలు

● సమష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక ● ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు ● పేద విద్యార్థుల మేలుకే పిపిపి విధానం ● మీడియాతో మంత్రి లోకేష్


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 15, ప్రభాత వార్త ప్రతినిధి:** చరిత్ర సృష్టించాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ సాధించామని తెలిపారు. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులతో గూగుల్ ఎఐ హబ్ ఏర్పాటు చేయబోతుందని వెల్లడించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని, ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేష్ అన్నారు. 'కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు. ఎఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. గూగుల్ పెట్టుబడితో లక్షమందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. సెప్టెంబర్ 2024లోగూగుల్ ప్రతినిథులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను.వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా.నవంబర్‌లో గూగుల్ ప్రతినిథులు సిఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయి.విశాఖపట్నంలో ఏర్పాటుకానున్న ఏఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించడం మాత్రమే కాదు... ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలసి పనిచేసిందని రాష్ట్ర మంత్రి లోకేష్ అన్నారు. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలోవస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి, >>2

# మద్యం కొనాలంటే.. క్యుఆర్ కోడ్ తప్పనిసరి!

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నకిలీమద్యం నివారణకు రాష్ట్రప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు ప్రభుత్వం చేపట్టింది నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఎపి ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది.వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతిదుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. క్యుఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలోర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని, తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకంచేయాలని పేర్కొంది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొంది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. నకిలీమద్యం కనుక్కుంటే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

వార్త

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు, అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.

-మహాత్మాగాంధీ

# కనకం ఇక గగనమే!

ఒక కిలో బంగారం మనం వద్ద ఉంటే 2030 నాటికి విలువతో రోల్స్ రాయిస్ కారు కొనచ్చు. 2040లో ఒక ప్రైవేట్ విమానమే కొనవచ్చు. ప్రముఖ వ్యాపారవేత్త సియట్, ఆర్పీజీ గ్రూప్ చైర్మన్ హర్ష గోయెంకా వివరించిన పసిడి పలుకులు ఇవి. రోజురోజుకీ పెరుగుతున్న బంగారం ధర విషయం లో వస్తున్న అంచనాలివి. ఇంట్లో బోలెడంత డబ్బు మూలుగుతూ, ఎడాపెడా చేతినిండా సంపాదిస్తున్న 'నియో రిచెస్' కయితే ఈ వ్యాఖ్యలు ఎంతో ఆనందంగా చెవిన తాకుతాయి. వారు జాగ్రత్తపరు లు కనుక వారికి అదృష్టం పట్టినట్లే!. తాజా పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేనిది. బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా,ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలి? అన్న అంశాలపై పూర్తి అంచనా ,విశ్లేషణలు అవసరం. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. మార్కెట్ విశ్లేషకుల సమీక్షల ప్రాతిపదికగా బంగారం పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడ మంటే అదొక లాటరీ భావనే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుంది. కనుక అంతవరకు ఆగితే ఒళ్లంతా బంగారమేనని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉండదని నిట్టూరుస్తున్నారు. అందుకోలేని ధరల గురించి చెప్పు కుని బాధపడాల్సిందే! ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభ రణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు ఇంటి నిండా సంపదే! ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతు న్నాయి. వాటిపై బ్యాంకు రుణాలిస్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. బంగారం మీదవచ్చే రుణ పరపతి కూడా ముఖ్యమే! సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.

ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం 99.3 శాతం స్వచ్ఛత కల 30 వేల ఎనిమిది వందల చేరింది మరోవైపు వెండి ధర కూడా 1లక్షా 55వేలు తగ్గింది పండుగ సీజన్ సందర్భంగా జువెలరీలు రిటైలర్ నుంచి డిమాండ్ పెరగడంతో ఈ పెరుగుదలకు కారణం అని చెప్తున్నారు. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ. 2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.1,21,150 గా ఉంది. ఇక హైదరాబాద్లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. ఏడాది క్రితం ఇదే రోజున 78వేలు ఉన్న 10 గ్రాముల బంగారం రేటు తాజాగా రూ.1.3 లక్షలకు చేరింది.2022లో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ధనత్రయోదశి రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రద మని దేశ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆనాటికి రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలున్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10గ్రాములు రూ.1లక్షా 50వేలు దాటిపోవచ్చునన్నది బులియన్ వర్గాల అంచనా. అటు వెడి ధర కూడా భారీగా పెరుగుతోంది. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జా తీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4.115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51డాలర్లు దాటింది. అమెరికా షట్డౌన్ ఎత్తివేతపై అని శ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణా మాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ. 2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ. 8.363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లో పసిడికి మరించి డిమాండ్ ఉంటుందని మార్కెట్ సిద్ధమవుతోంది. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. బంగారాన్ని ఆ ఇంటి ఇల్లాలు ఆభరణంగా దాచుకుంటే సరే.ఎప్పటికీ దాని మన్నిక మారాదు. కాని పెట్టుబడుల కని బంగారం కొంటే ఒకవేళ కొన్ని విశ్లేషణలకు లోబడి ఏమాత్రం ధర తగ్గినా మనిషి దిగాలుపడతాడు.

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

నౌకకు అండగా నిల్చే నీళ్లే ఒక్కోసారి నౌకను తలకిందులు కూడా చేయగలవు.



తిరుక్కురళ్

# ప్రజావాక్కు

### సమాజం ఆలోచించాల్సిన సమయం

హర్యానాలో ఐపీఎస్ అధికారి ఆత్మహత్య ఘటన మనసును కలిచివేసింది. ఒక ఉన్నతాధికారి ఇంతటి పరిస్థితుల్లో జీవితం ముగించుకోవడం మన సమాజం, ప్రభుత్వ వ్యవస్థల పనిచేసే స్థితిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇది పరిపాలనా వ్యవస్థలో ఉన్నఒత్తిళ్లు,రాజకీయ జోక్యాలు, అన్యాయాల వల్ల ఏర్పడిన దుస్థితిని ప్రతిబింబిస్తుంది. ఈ ఘటనపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందన సమయోచితంగా అనిపించింది. ఆయన హర్యానా ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ, బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతుగా నిలవడం మానవతాదృక్పథాన్ని సూచిస్తోంది.ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు కేవలం పరామర్శలు కాకుండా,వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలి. ఇది సమాజం మొత్తం ఆత్మ పరిశీలన చేయాల్సిన సమయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### గురుకుల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్ర గిరిజన శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ మేను, మెస్ హాల్ చిన్న తరగతి విద్యార్థులతో కాకుండా వేర్వేరుగా ఉండాలి. హైస్కూల్, ఇంటర్ మీడియట్, డిగ్రీ వేరు వేరుగా ఉండాలి. ఈ డిగ్రీ కళాశాలలుసాంక్షన్ ఒక చోట తరగతులు మరో చోట జరగడం వలన సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. సిబ్బంది విభజనచేసి డిగ్రీమేను,మెస్ తరగతులుసాంక్షన్ అయినా సొంత స్థలంలో ఉండేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి. రాష్ట్ర గిరిజన గురుకుల డిగ్రీసెక్రటరీ తగిన చొరవ తీసుకొని పేదగిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### మూగ జీవులపై ప్రేమ చూపండి

మూగ జీవులను రక్షించండి అంటూ గోలపెడుతున్న ఈ మానవతావాదులు, ఈ జంతు ప్రేమికులకు ఆ వీధి కుక్కల విహారం వల్ల ఎంత మంది పసిపిల్లల ప్రణాలకు హానికరం వస్తోందో, ఎంతమంది రేబిస్ వాత పడి బాధపడుతున్నారో కనబడుట లేదా. ఇటువంటి సమయంలో సుప్రీం కోర్ట్ వారి వాత కొంతవరకూ ఎంతో సమంజసం. జంతు జాలంపై మక్కువ చూపేవారిని ఒక డాగ్స్ క్లబ్గా ఏర్పడి చక్కగా చూసుకోమంటే ఒక్కడు మళ్ళీ కనపడడు.

- జి. సీతారామయ్య, హైదరాబాద్

### ఇవేస్ట్ సంక్షోభం

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అత్యంత ఘోరమైన ప్రమాదం ఇవేస్ట్సంక్షోభం. సాంకేతిక విప్లవం మన జీవితాన్ని సులభతరం చేసినా, అదే విప్లవం ఇప్పుడు మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని ముప్పు పొంచే స్థితికి తెచ్చింది. స్మార్ట్ఫోన్లు, టీవీలు, ల్యాప్టాప్లు వంటి పరికరాల తక్కువ జీవితకాలం, నిరంతర సాంకేతిక నవీకరణలతో వీటన్నీ వేగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలుగా మారుతున్నాయి.తాజా గణాంకాల ప్రకారం, చైనా, అమెరికా తరువాత భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంచనా ప్రకారం 2024-25 నాటికి ఇవేస్ట్ ఉత్పత్తి దాదాపు 14 లక్షలమెట్రిక్ టన్నులకు చేరింది. వీటిలో సుమారు 70 మాత్రమే అధికారికంగా రీసైకిల్ అవుతుండగా, మిగతా వ్యర్థాలు అసంఘటిత రంగంలోప్రమాదకరంగా కాల్చబడుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజల కోసం పోరాటం

వెనిజులా సామాజిక కార్యకర్త మారియాకు నోబెల్ శాంతి బహుమతి లభించడం ప్రజాస్వామిక వాదులందరి విజయం అయితే తన చారిత్రక ఆనవాళ్లను తన వారసత్వపు విలువల నుండి పాఠాలునేర్చిన మారియా వెనిజులాలో ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రజాస్వామిక పవనాలు స్వేచ్ఛగా వీచే విధంగా పోరాటం చేస్తున్నారు.ఆమెఒక్కరి ఆధిపత్యంమాత్రమే చెల్లుబాటు కావాలె అని కోరుకోలేదు. ఆమె సమూహ అధికారాన్ని కోరుకున్నారు. వెనిజులాలో ఆమె వాళ్ళ ప్రజల మధ్యనే ఉండి ప్రజాస్వామిక సామ్యవాదం సాధించే దిశగా పోరాటం చేస్తున్నారు.

-భారత అవినాష్, జనగామ

### అన్నిటికి అమెరికానే ఆధారమా?

మన దేశంలో విద్య నుండి ఉద్యోగం వ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలోఉద్యోగం.మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య.అమెరికాలో వరుడితోనే వివాహం.ఇలాప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధార పడిన మనం ఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు అనే పరిస్థితిలోఉన్నాం. కావునా ఇకనైనా అమెరికా పై అతిగా ఆధార పడవద్దు. ప్రపంచంలో అనేక దేశాలున్నాయి అని గ్రహించాలి.

- పి.సాయినాథ్, కర్నూలు

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆహార భద్రతతోనే దేశ సంక్షేమం

**కేవలం కడుపు నింపే ఆహారంపై కాకుండా, సమతుల్యమైన, విభిన్నమైన ఆహార ప్రాధాన్యతకు దృష్టి సారించాలి. ఇందులో పండ్లు, కూరగాయలు,చిక్కుళ్ళు,పాలఉత్పత్తులు చేర్చబడాలి. ముఖ్య మైన విటమిన్లు, మినరల్స్తో ఆహార పదార్థాలను సుసంపన్నం చేయడం ద్వారా లోపాలను నిర్మూలించవచ్చు. పోషకమైన ఆహారం అందరికీ అందుబాటులోకి రావాలంటే వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలి, పేదరికం, అసమానతలను లక్షిత జోక్యాలతో తగ్గించాలి. పోషకాహారానికి సంబంధించిన అవగాహన, విద్యను విస్తరించడం చాలాకీలకం. అలాగే సరైన ఆహార నాణ్య తను నిర్ధారించడం, ఆహార వ్యర్థాలను తగ్గించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం వంటివి ఈ సంక్లిష్ట సమస్యను పరిష్క రించడానికి అత్యవ సరం. ప్రొటీన్లు అధికంగా ఉండే సోయాబీన్స్, కాయధాన్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ఆహార ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు.**

డి.మోహన్రావు

గాలి, నీరు తర్వాత మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకమైన మూడవ వనరు ఆహారం. ప్రతి పౌరుడికి వైవిధ్యమైన పోషకారం అందుబాటులో ఉంచడం, సరైన పోషణ, ఆర్థిక స్థోమత, ఆహార భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రతి దేశంపై ఉంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సరిపడా ఆహారం ఉత్పత్తి అవుతున్నప్పటికీ, ఆకలి కేకలు మాత్రం ఆగడం లేదు. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేక, తక్కువ ఖరీదైన, అనారోగ్యకరమైన ఆహారాలపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితికి అనేక అంశాలు దోహదపడుతున్నప్పటికీ, వాతావరణ అననుకూలత, సంఘర్షణలు, ఆర్థిక మాంద్యం, అసమానతలు, ఆహార వ్యర్థం వంటివి ప్రధానంగా పరిగణించవచ్చు ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన 'ప్రపంచ ఆహార పోషకాహార స్థితి సోఫీ 2025' నివేదిక ప్రకారం, 2024లో ప్రపంచ జనాభాలో 8.2 శాతం అంటే దాదాపు 67.3 కోట్ల మంది దీర్ఘకాలిక ఆకలితో సతమతమవుతున్నారు. 2030 నాటికి ఈ సంఖ్య 51.2 కోట్లకు తగ్గవచ్చని అంచనా. ఇందులో 60 శాతం మంది ఆఫ్రికాలో కేంద్రీకృతం కావచ్చు అని నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 280 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేని స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితి పోషకాహార లోపానికి ప్రధాన కారణంగా పరిణమించింది. ప్రతీ ఒక్కరూ సరిపడా ఆహారం తీసుకునే హక్కును మానవ హక్కుగా గుర్తించారు. ఈ సందర్భంగా, వ్యవసాయ ఆహార ఉత్పత్తిని వృద్ధి చేయడం, అందరికీ ఆహార భద్రత కల్పించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, దానివల్ల సంభవించే మరణాలను నివారించడం, ఆహార వ్యర్థాన్ని కనిష్ఠం చేయడం వంటి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి దేశం కృషి చేయాలి. ఈ దిశగా ప్రభుత్వేతర ప్రయత్నాలకు కూడా ప్రోత్సాహం అందించాలి. సోఫీ నివేదిక తెలిపిన దాని ప్రకారం మన దేశంలో 17.20 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 2006లో 24.3 కోట్ల మందితో పోలిస్తే ఇది మెరుగుదల అయినప్పటికీ,మనదేశం ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా 48వ స్థానంలో, ఆసియాలో 7వ స్థానంలో ఉంది. సుమారు 42.9మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. ఆహార ధరలు, కొనుగోలు శక్తి మధ్య ఉండే అంతరం పెరగడమే దీనికి కారణం, ఇది దీర్ఘకాలిక ఆహార అభద్రతను సూచిస్తోంది. పోషకాహార లోపం ఇతర లక్షణాలను పరిశీలిస్తే, 18.7 శాతం మంది అంటే సుమారు 2.1 కోట్ల మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. అలాగే సుమారు 3.74 కోట్ల మంది పిల్లలు వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడం దీర్ఘకాలిక పోషకాహార లోపానికి నిదర్శనం. 15-49 ఏళ్ల మహిళల్లో 53.7శాతం అంటే సుమారు 20.3కోట్ల మందికి రక్తహీనత పీడిస్తోంది. ఈ విషయంలో మనదేశం ప్రపంచంలోనే నాల్గవ స్థానంలో ఉంది.ఒకవైపు పోషకాహార లోపం తీవ్రంగా ఉండగా, మరోవైపు అధిక పోషకాహారం సమస్య కూడా పెరుగుతోంది. అధిక బరువు ఉన్న పిల్లలు 42 లక్షల మంది ఉన్నారు. గత దశాబ్దంలో స్థూలకాయం ఉన్న పెద్దల సంఖ్య రెట్టింపు అయి, ఇప్పుడు 7.14 కోట్లకు చేరుకుంది. వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడం వలన మానసిక అభివృద్ధి కుంటుపడి, విద్యా విషయక పనితీరు తగ్గుతుంది. మరోవైపు, ఎత్తుకు



తగ్గ బరువు లేకపోవడం రోగనిరోధక శక్తిని బలహీనపరిచి, వ్యాధుల తీవ్రతను పెంచుతుంది. ఇక అధిక బరువు వలన హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువవుతుంది. సరసమైన, ఆరోగ్యకరమైన ఆహారాల అందుబాటు లోపం దేశం అంతటా విస్తరించి ఉంది. దేశజనాభాలో 60శాతం పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జనాభా పెరుగుదల వలన వ్యవసాయ భూములు తగ్గిపోవడం వంటి సవాళ్లను ఈ రంగం ఎదుర్కొంటోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. ఆర్థిక సమస్యల కారణంగా దేశంలోని అనేక కుటుంబాలలో, ముఖ్యంగా పిల్లలకు, పోషకాహారం అందుబాటులో ఉండటం లేదు. పోషకాహార లోపం, ఆహార అభద్రత ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నాయి. పోషకాహార వైరుధ్యానికి మూల కారణాలను పరిశీలిస్తే దేశం ఆహార ఉత్పత్తిలో ముందంజలో ఉన్నప్పటికీ, మెజారిటీ ప్రజలు పోషక విలువలున్న పండ్లు, కూరగాయలు, పప్పులు, పాల ఉత్పత్తులు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోవడమే మనదేశంలో పోషకాహార వైరుధ్యాన్ని సూచిస్తోంది. పేదరికం కారణంగా కోట్ల మంది ప్రజలు కేవలం అధిక క్యాలరీలున్న బియ్యం, గోధుమల వంటి ప్రధాన ఆహారధాన్యాలపై మాత్రమే ఆధారపడక తప్పడం లేదు. దీనివల్ల వారికి తగినన్ని విట మిన్లు, ఖనిజాలు అందక 'దాగిఉన్న ఆకలి'అనే సమస్య ప్రబలుతోంది.ముఖ్యంగా లింగ అసమానత వలన,కుటుంబంలో మహిళలు,బాలికలకు ఆహారపంపిణీలో వివక్ష ఏర్పడి వారి ఆరోగ్యం దెబ్బతింటోంది. మరోవైపు, అపరిశుభ్రత, సరియైన పారిశుధ్య లోపంవల్ల ప్రజలు తరచుగా వ్యాధుల బారినపడుతూ, తీసుకునే ఆహారంలోని పోషకా లను శరీరం సరిగా గ్రహించలేకపోతోంది.ఆహారం, పోషక భద్రతకు సంబంధించిన పథకాలు మనదేశంలో అత్యంత కీలకమైనవి. వాటిలో ప్రధానమైనవిపరిశీలిస్తే జాతీయ ఆహార భద్రతాచట్టం ప్రధానమైంది. దీనికింద పేదవారికి చౌకదుకాణాల ద్వారా చాలా తక్కువ ధరకే ఆహార ధాన్యాలను అందిస్తున్నారు. పీఎం పోషణ్ పథకం బడికెళ్ళే పిల్లలందరికీ ఉచితంగా వేడి భోజనం అందిస్తోంది. పోషణ్ అభియాన్ అనేది పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్నితగ్గించడానికి దృష్టి సారించిన జాతీయ మిషన్. మనదేశం ఎదుర్కొంటున్న పోషకాహార వైరుధ్యాన్ని పరిష్కరించడానికి సమగ్రమైన, బహుళ అంచెల వ్యూహాలు తప్పనిసరి. కేవలం కడుపు నింపే ఆహారంపై కాకుండా, సమతుల్యమైన, విభిన్నమైన ఆహార ప్రాధాన్యతకు దృష్టి సారించాలి. ఇందులో పండ్లు, కూరగాయలు,చిక్కుళ్ళు,పాలఉత్పత్తులు చేర్చబడాలి. ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్తో ఆహార పదార్థాలను సుసంపన్నం చేయడం ద్వారా లోపాలను నిర్మూలించవచ్చు. పోషకమైన ఆహారం అందరికీ అందుబాటులోకి రావాలంటే వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలి, పేదరికం, అసమానతలను లక్షిత జోక్యాలతో తగ్గించాలి. పోషకాహారానికి సంబంధించిన అవగాహన, విద్యను విస్తరించడం చాలాకీలకం. అలాగే సరైన ఆహార నాణ్య తను నిర్ధారించడం, ఆహార వ్యర్థాలను తగ్గించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం వంటివి ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడానికి అత్యవ సరం. ప్రొటీన్లు అధికంగా ఉండే సోయాబీన్స్, కాయధా న్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ఆహార ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. •

# నైపుణ్యలేమితో యువత ఇబ్బందులు!

బి.మధుసూదన్ రెడ్డి

పదిహేను నుంచి ఇరవైనాలుగేళ్ల ఏండ్ల వయస్సు కలిగిన ప్రపంచ యువత చదువులు, కొలువులు లేదా నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లో తప్పనిసరిగా నిమగ్నం కావాలి. దానికి విరుద్ధంగా చదువులు, కొలువులు లేదా నైపుణ్య శిక్షణలు లేకుండా నేటి యువశక్తి నిర్వీర్యం కావడం ప్రపంచ మానవాళికే శాపంగా మారే ప్రమాదం ఉందని ఐఎల్ఓ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గత నాలుగు ఏండ్లుగా ప్రపంచ కార్మిక మార్కెట్లో యువత భాగస్వామ్యం పెరగడంతో పాటు రానున్న రెండేళ్ళలో కూడా మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గ్లోబల్ ఎంప్లాయిమెంట్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ అనంతరం 15 -24 ఏండ్ల యువత చదువు, కొలువు లేదా శిక్షణల్లో ఏదీ చేయకుండా ఖాళీగా ఉంటూ నేడు పెద్ద ప్రపంచ సమస్యగా మారుతున్నదని విశ్లేషిస్తున్నారు.ఎలాంటి ప్రయోజనకరమైన పనులకు దూరంగా నిష్క్రియాత్మకంగా తిరుగుతున్న యువతను"నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్ ఆర్ ట్రెనింగ్, ఎన్ఈఈటీ (ఉద్యోగం, చదువు లేదా శిక్షణల్లో లేనివారు)" వర్గంగా భావించి అధ్యయనం చేశారు. 2023లో 13 శాతంగా నమోదైన నిరుద్యోగ రేటుతో 64.9 మిలియన్ల యువత ఉండగా 2019లో 13.8 శాతంగా గమనించబడింది. 2024లో నిరుద్యోగ రేటు 12.8 శాతానికి తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అరబ్ స్టేట్స్, తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాల నిరుద్యోగ రేటు 2019తో పోల్చితే 2023లో అధికంగా కనిపించడం విచారకరం. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గౌరవప్రదమైన ఉద్యోగాల కొరతతో నీట్ విభాగంలో యువత కొట్టుమిట్టాడుతున్నట్లు తెలుస్తున్నది.2023లో ప్రతి ఐదుగురిలో ఒక్కరు, అనగా దాదాపు 20 శాతం వరకు ప్రపంచ యువత నీట్ స్థాయిలో ఉన్నట్లు తేలుతున్నది. మహిళల్లో దాదాపు 33.33 శాతం వరకు, అనగా ప్రతిముగ్గురిలో ఒక్క మహిళ నీట్ దుస్థిలో ఉన్నట్లువిధితం అవుతున్నది. నీట్ కెటగిరీలో జింబాబ్వే యువత 32.2 శాతం, భారత్ 23.5 శాతం, నైజీరియా 13.9 శాతం, యూకే 12.8 శాతం, ఫ్రాన్స్ 11.8 శాతం, యూఎస్ 11.2 శాతం, జర్మనీ 7.5శాతం, చైనా 5.9 శాతం యువత ఉన్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. గౌరవ ప్రదమైన, అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులు లేక ప్రపంచ యువత అయోమయం, నిరాశానిస్పృహల్లో మగ్గుతున్నారని ఐఎస్ఓ నివేదిక వెల్లడిస్తున్నది. యువకులతో పోల్చితే యువతులు ఉద్యోగ సాధనలో వెనుకబడి ఉండడం (2023లో మాత్రం యువకుల నిరుద్యోగ రేటు 12.9శాతం, యువతులకు 13 శాతం) గమనించారు. ప్రపంచవ్యాప్తంగా నీట్ యువతలో యువతులకు 28.1 శాతం, యువకులకు 13.1శాతం నిరుద్యోగ రేటు నమోదు అయ్యింది.2024లో ప్రపంచ నిరుద్యోగ రేటు కొంతపెరగవచ్చనే అంచనాలు మన కలవరానికి కారణం అవుతున్నాయి. అధిగమిస్తూ నేటి ప్రపంచ యువత తమ నైపుణ్యాలు పెంచుకుంటూ, ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఆకర్షణీయ ఉద్యోగాల్లో స్థిరపడడానికి ప్రణాళికలు అమలు పరుచుకోవాలని, ప్రభుత్వాలు కూడా ఈ దిశగా పటిష్ట అడుగులు వేయాలని సూచిస్తున్నారు. 2023-24 వివరాల ప్రకారం 15 ఏండ్లు దాటిన యువత లేబర్ఫోర్స్ పారేటిసిపేషన్ రేటు 60.1 శాతంగా నమోదు కావడం గమనించాల్సిన అంశం. అధిక ఆదాయం కలిగిన అభివృద్ధి చెందిన దేశాల్లో 17 శాతం యువత తాత్కాలిక ఉద్యోగాల్లో ఉండగా, 76 శాతం యువత శాశ్వత ఉద్యోగాల్లో స్థిరపడ్డట్లు తెలుస్తున్నది. మధ్య ఆదాయ దేశాల్లో 17శాతం స్వయం ఉపాధుల్లో, 22 శాతం తాత్కాలిక ఉద్యోగాల్లో, 57శాతం శాశ్వత ఉద్యోగాల్లో పని చేస్తున్నట్లు తేలింది. రానున్న ఈ సంక్షోభాన్ని గుర్తించి నేటి యువతను సన్మార్గంలోకి తీసుకువచ్చి, ప్రపంచ మానవాళి అభివృద్ధికి దోహదపడే విధంగా మలుచుకోవడానికి అన్నివర్గాలు సమిష్టి కృషిచేయాలి.యువతలో నైపుణ్యం పెంపొందించే చదువులు అందుబాటులో ఉండాలి. •


# అమ్మతనానికి అనేక సవాళ్లు!

యేచన్ చంద్ర శేఖర్

సృష్టిలో ప్రతి ప్రాణికీ జన్మప్రదాత అమ్మ. ప్రసవ వేదన పడేది అమ్మ. ప్రాణ ప్రతిష్ట పోసేది అమ్మ. ప్రతి స్త్రీ జీవితంలో మాతృత్వం అనేది ఒక దివ్య మధురానుభూతి. పెళ్ళైన ప్రతి జంట కాలానుగుణంగా తల్లిదండ్రులు కావాలని కలలు కనడం సర్వసాధారణం. అయితే, మారిన జీవనశైలి, ఉరుకులు పరుగుల పోటీ జీవితంలో మానసిక ఒత్తిడి, పర్యావరణ కాలుష్యం లాంటి కారణాలతో కొంత మంది జంటల ఈ కల అంత సులభంగా సాకారం కావడం లేదు. ఇటీవలి కాలంలో వంధ్యత్వ శాతంలో పెరుగుదల, గర్భధారణను ఆలస్యం చేస్తున్న జంటల సంఖ్య పెరుగుదల, పెరుగుతున్న అవగాహన కారణంగా ఇన్ విట్రో ఫెరిలైజేషన్ (ఐవిఎఫ్) ఇతర సహాయక పునరుత్పత్తి సాంకేతికతలకు (ఏఆర్టి) డిమాండ్ పెరుగుతోంది. కాగా,భారతదేశంలో వంధ్యత్వ సమస్యతో బాధపడుతున్న జంటల కోసం ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అత్యంత ప్రజాదరణ పొందిన అధునాతన వంధ్యత్వ చికిత్స. భారతదేశంలో ప్రధానంగా ప్రైవేట్ రంగం ద్వారా వంధ్యత్వ చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ సామాన్యులకు వాటి లభ్యత గణనీయంగా తగ్గిపోతోంది. అధిక ఖర్చులు, ప్రభుత్వ రంగ సేవల కొరత,పట్టణ,గ్రామీణ మౌలిక సదుపాయాల మధ్య విస్తృత అంతరం దీనికి ప్రధాన కారణం. ఈ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇటీవలి కాలంలో ప్రభుత్వ చొరవతో మారుతున్న నిబంధనలు, ప్రజలలో పెరుగుతున్న అవగాహనతో పరిస్థితిలో కొంత ఆశావహ మార్పు గోచరిస్తున్నప్పటికీ ముఖ్యమైన అడ్డంకులు అలాగే అపరిష్కృతంగా కొనసాగుతున్నాయి. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారతదేశంలోని దదాపు 27.5 మిలియన్ల వంధ్య జంటలలో ఒక శాతం ఐవిఎఫ్ సహా సహాయక పునరుత్పత్తి సాంకేతికతను (అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ) ఆశ్రయిస్తారు. 2025లో భారతీయ ఐవిఎఫ్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతుండగా, దేశవ్యాప్తంగా 2,500 కంటే ఎక్కువ సంతానోత్పత్తి కేంద్రాలు మెట్రో నగారాలలో (ఢిల్లీఎన్సిఆర్, ముంబై, అహ్మదాబాద్, చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు పూణే) కేంద్రీకృతమై ఉన్నాయి. ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అనుసరించే చాలా మంది మహిళలలో గర్భధారణ విజయవంతం అయ్యేందుకు సాధారణంగా రెండు నుండి మూడు చక్రాలు (సైకిల్స్) అవసరం అవుతుంది. అయితే స్త్రీ వయస్సు, రోగ నిర్ధారణ, ఆరోగ్యపరిస్థితి వంటి అంశాలు చక్రాల సంఖ్యను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. సగటున, ప్రతి ఐవిఎఫ్ చక్రం చికిత్సకు దాదాపు రూ.70,000 నుండి రూ.1,25,000 వరకు ఖర్చవుతుంది. కాగా ఈ మొత్తం ఆసుపత్రి నుండి ఆసుపత్రికి మారుతూ ఉంటుంది. భారతదేశంలో ప్రపంచస్థాయి సంరక్షణ,అధిక విజయ రేటును అందించే అనేక అగ్రశ్రేణి ఐవిఎఫ్ కేంద్రాలు గల ఉత్తమ



నగరాల్లో ఢిల్లీ ఒకటిగా నిలుస్తుంది. భారతదేశంలోని2022 సరోగసీ (నియంత్రణ)చట్టం దోపిడీని నిరోధించడమే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, సంతానోత్పత్తి లేక నిరాశానిస్పృహలకు గురైన జంటలు,దుర్బల మహిళలను దోపిడీ చేసే అక్రమ శిశువుల అక్రమ రవాణా పథకాలు దేశంలో అప్పుడప్పుడూ బయటపడుతూనే ఉన్నాయి. ఐవిఎఫ్,సరోగసీ (అద్దె గర్భం) ముసుగులో పనిచేసే నేరపూరిత నెట్వర్క్లు తప్పుడు పత్రాలను సృష్టించి పెద్దమొత్తంలో డబ్బుకు అక్రమ రవాణా చేయబడిన శిశువులను విక్రయిస్తాయి. భారతదేశంలో పుట్టబోయే బిడ్డకు సరోగేట్ తల్లితో జన్యుపరమైన సంబంధం లేకుండా తల్లిదండ్రుల గుడ్డు, వీర్య కణాలను ఉపయోగించి ప్రయోగశాలలో పిండాన్ని తయారు చేసి తర్వాత ఆ పిండాన్ని సరోగేట్ తల్లి గర్భంలో ప్రవేశపెట్టే గెస్టేషనల్ సరోగసీ", సరోగేట్ తల్లి గుడ్డును తండ్రి వీర్యకణంతో ఫలదీకరణం చేసే ట్రెడిషనల్ సరోగసీ" పద్ధతుల ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం ఉంది. అయితే, ట్రెడిషనల్ సరోగసీ పద్ధతిలో సరోగేట్ తల్లికి పుట్టే బిడ్డతో జన్యుపరమైన సంబంధం ఉండడంతో న్యాయపరమైన చిక్కులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో ముందుగానే న్యాయపరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021 వాణిజ్య సరోగసీని నిషేధించేందుకు, నైతిక ప్రమాణాలను స్థాపించడానికి మహిళలను ఆర్థిక దోపిడీ నుండి రక్షించడానికి రూపొందించబడింది. భారతదేశంలో వాణిజ్య సరోగసీ ప్రక్రియను నిషేధించినందున, ఇప్పుడు అది అక్రమ మార్గంలో దుర్వినియోగం అవుతోంది. సంతానం లేని భారతీయ జంటలకు పరోపకార ఏర్పాట్లకు పరిమితం చేయాల్సిన ఈ చట్టం, దోపిడీని తొలగించడానికి బదులుగా దుర్బల మహిళలకు మరింత ప్రమాదకరంగా పరిణమించింది.పారదర్శక నియంత్రణ లేకపోవడం వలన ప్రధానంగా స్వల్పాదాయ నేపథ్యం నమోదుకాని దాతల ద్వారా మహిళలు ఐవిఎఫ్ దుర్వినియోగానికి గురవుతుంటారు. తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు మహిళలు తమ అండాలను అమ్ముకునేలా మధ్యవర్తులు వారిని ప్రలోభపెట్టి బలవంతం చేస్తారు. పని పూర్తయినతరువాత కొందరు మధ్యవర్తులు క్లినిక్లుసదరు మహిళలకు ఎంతో కొంత ముట్టచెప్పి ఒప్పందం కుదుర్చుకున్న మొత్తాన్ని చెల్లించకుండా దాట వేస్తారు. గర్భధారణ విజయావకాశాలను పెంచడానికి, కొన్ని క్లినిక్లు బహుళ పిండ బదలీలను నిర్వహించడం,హార్మోన్ చికిత్సల దుష్ప్రభావాలను పూర్తిగా వివరించకపోవడం వలన పిండదాతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. సరైన పరిహారం లభించని పిండదాతలు తరచుగా ఐవిఎఫ్ ప్రక్రియానంతరం ఉత్పన్నమయ్యే సమస్యలకు అవసరమైన తదుపరి సంరక్షణను భరించలేరు. సికింద్రాబాద్లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా సరోగసీ ప్రక్రియ ద్వారా బిడ్డను పొందిన జంట అనుమానం వచ్చి డిఎన్ఏ పరీక్ష నిర్వహించగా, వారికి అందించబడిన బిడ్డతో వారికి జీవసంబంధమైన సంబంధం లేదని తేలింది. విషయాన్ని వారు జూలై 2025లో పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసుల విస్తృత దర్యాప్తులో అది బహుళ సంవత్సరాల రాకెట్టును బహిర్గతం చేసింది. పోలీసుల ప్రకారం, క్లినిక్ యజమాని ఐవిఎఫ్ బదులు సరోగసీకి జంటను ఒప్పించి, సరోగసీ నిర్వహించకుండానే రూ.35 లక్షలు వసూలు చేశారు.వాస్తవానికి, సరోగసీ ప్రక్రియలను నిర్వహించకుండానే తరచుగా పేదకుటుంబాల నుండి ఏజెంట్లద్వారా నవజాత శిశువులను కొనుగోలు చేసి సంతానం లేని జంటలకు లక్షాల్లో విక్రయించింది. •



सत्यमेव जयते
భారత ప్రభుత్వం



# వృద్ధి. అవకాశం. శ్రేయస్సు.
# ఆంధ్ర ముందుంది

## ₹13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం & జాతికి అంకితం





## శ్రీ నరేంద్ర మోదీ

**గౌ॥ ప్రధానమంత్రి**

వారి అమృత హస్తాల మీదుగా

**గురువారం, 16 అక్టోబర్, 2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి**

**రాగ మయూరి గ్రీన్ హిల్స్, నన్నూరు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్**

### శంకుస్థాపన

- కర్నూలు-III పిఎస్ వద్ద పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల సమీకరణ కోసం ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ బలోపేతం
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతం
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతం
- NH-516C లోని సబ్బవరం నుండి షీలానగర్ సెక్షన్ వరకు 6 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే
- రెండు రైల్వే ప్రాజెక్టులు - కొత్తవలస మరియు విజయనగరం మధ్య 4వ రైలు మార్గం & పెందుర్తి మరియు సింహాచలం నార్త్ మధ్య రైలు ఫ్లైఓవర్ మార్గం

### ప్రారంభోత్సవం

- NH-71 లోని పీలేరు నుండి కాలురు సెక్షన్ (భాక్రపేట వరకు) నాలుగు లేన్లతో సహా ఆరు రోడ్లు & హైవేల ప్రాజెక్టులు
- కృష్ణా జిల్లా నిమ్మలూరు గ్రామంలో అడ్వాన్స్డ్ నైట్ విజన్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ
- చిత్తూరులో LPG బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం

- శ్రీకాకుళం - అంగుల్ సహజ వాయువు పైప్ లైన్
- కొత్తవలస - బొడ్డవర సెక్షన్ & షిమిలిగూడ - గోరాపూర్ సెక్షన్ మధ్య రైలు మార్గాన్ని డబ్లింగ్ చేయడం

### ప్రయోజనాలు

- కర్నూలు నుంచి జాతీయ గ్రిడ్‌కు పునరుత్పాదక విద్యుత్తు సరఫరా, అనుసంధానం.
- రాయలసీమ ప్రాంతంలో కొప్పర్తి మరియు ఓర్వకల్లు వద్ద పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి ద్వారా భారీ ఉపాధి కల్పన.
- విశాఖపట్నం, ఎస్ ఆర్ పురం, డి జి పేట, సి ఎస్ పురం, గుడివాడ, మరియు ఎన్. గుండ్లపల్లి పట్టణాలలో వివిధ రోడ్లు & హైవేలు ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గింది.
- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణల మధ్య వేగవంతమైన మరియు సులభతరమైన అంతర్‌రాష్ట్ర ప్రయాణం.
- తిరుపతి మరియు శ్రీ కాళహస్తి వంటి ప్రధాన పుణ్యస్థానాలకు మెరుగైన రాకపోకలు.
- కొత్తవలస - విజయనగరం మార్గంలో 4వ లైన్ ద్వారా విజయనగరం జిల్లాతో మరింత సౌకర్యవంతమైన రైలు అనుసంధానత వల్ల వాణిజ్య కేంద్రాలు, స్థానిక వ్యాపారానికి ఊతం.
- పెందుర్తి - సింహాచలం నార్త్ - దువ్వాడ రైలు కారిడార్ ద్వారా ఆర్థిక వృద్ధిని మరియు వేగవంతమైన రవాణాను పెంచడం.
- ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో గృహాలు, పరిశ్రమలు, వాణిజ్య యూనిట్లు, ఆటోమొబైల్ రంగాలు మరియు CNG స్టేషన్లకు పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న సహజ వాయువు సరఫరా.
- చిత్తూరులోని LPG బాట్లింగ్ ప్లాంట్ ద్వారా తక్కువ ధరలో అందుబాటులో ఉండనున్న గ్యాస్, దాదాపు 7.2 లక్షల మంది వినియోగదారులకు సేవలందించనున్న బాట్లింగ్ ప్లాంట్.

### వీరి సమక్షంలో

**శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్**
గవర్నర్, ఆంధ్రప్రదేశ్

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు**
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

**డా. చంద్రశేఖర్ పెమ్మసాని**
కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి

**శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ**
భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి

**శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్**
ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి**
రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల మంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ గొట్టిపాటి రవి కుమార్**
విద్యుత్ శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ టి. జి. భరత్**
పరిశ్రమలు & వాణిజ్య శాఖ, ఆహార ప్రాసెసింగ్ మంత్రి, ఆంధ్రప్రదేశ్ & ఎమ్మెల్యే, కర్నూలు

**శ్రీ బస్తిపాటి నాగరాజు పంచలింగాల**
పార్లమెంట్ సభ్యులు, కర్నూలు

DD NEWS ఈ కార్యక్రమాన్ని DD న్యూస్ ప్రత్యక్ష ప్రసారంలో చూడండి.

# కీచక టీచర్‌పై సస్పెన్షన్ వేటు

**-టెన్త్ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు**
**-తల్లిదండ్రులు, గ్రామస్తుల ఆగ్రహం-విచారణ జరిపి**
**సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారులు**



గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 15, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ఫణిదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు జరార్డ్ బాబు పై సస్పెన్షన్ వేటు పడింది. అదే పాఠశాల లో 10తరగతి విద్యార్థిని పట్ల అసభ్యకరంగా సదరు ఉపాధ్యాయుడు జరార్డ్ బాబు అసభ్యకరంగా ప్రవర్తించాడనే ఆరోపణతో జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన విచారణ జరిపి సస్పెన్షన్ చేశారు. ఇదిలా ఉంగా సదరు ఉపాధ్యాయుడి తీరుపై విద్యార్థిని తల్లిదండ్రులవద్ద ఘోడు వెల్లబోసుకుంది. దీంతోఉపాధ్యాయుడికి విద్యార్థుల తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. ఈసంఘటనపై బుధవారం జిల్లా విద్యాధికారులు తగిన విధంగా విచారణ చేసిన ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ విధించారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సి న ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించటం ఏంటని, దీనికి తగిన విధంగా శిక్షించాలని బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరారు.

## ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం: వర్సిటీ రెక్టార్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు15, ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఆదర్శప్రాయులుగా నిలుస్తారని ఏఎన్‌యు ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ అన్నారు. బుధవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని కలాం విగ్రహం వద్ద పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్‌బాయ్ నుంచి దేశానికే ప్రెసిడెంట్‌గా ఎదిగిన సామన్య వ్యక్తి అబ్దుల్‌కలాం అని కొనియాడారు. ఆయనను మిసైల్‌మ్యాన్ ఆఫ్ ఇండియా పిలుస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకు మక్కువ



ఎక్కువగా ఉందన్నారు. ఎప్పుడు విద్యార్థులతో గడపటం ఆయనకు ఇష్టమన్నారు. అలాగే విద్యార్థులకు మోటివేట్ చేస్తూ ఉంటారని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అనే నినాదంతో అబ్దుల్ కలాం చాలామందికి స్ఫూర్తిప్రధాతగా నిలిచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య యం.సురేష్‌కుమార్, ఆచార్య కె.వీరయ్య, ఆచార్య సి.హెచ్.లింగరాజు, ఆచార్య కె.తేజోమూర్తి, సిడిసి డీన్ ఆచార్య రవికుమార్, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య యం.త్రిమూర్తిరావు, ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ యం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ యం.డి తౌసిఫ్ అహ్మద్, సిఇ శివప్రసాదరావు, నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాశరావు,వికాస నాయకులు జైన్‌లాబ్దిన్, బషీర్‌అహ్మద్, వై.రాధాకృష్ణ, ఏఆర్ కావూరి శ్రీనివాసరావు, డాక్టర్ కన్యాకుమారి, డాక్టర్ సుశీల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎ.పి.జె అబ్దుల్ కలాం జయంతి

పెదనందిపాడు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డా. ఎ.పి.జె అబ్దుల్ కలాం 94 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వీర రాఘవయ్య కళాశాల అధ్యాపకులు పలువురు ప్రముఖులు పూలమాల లువేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరరాఘవయ్య మాట్లాడుతూ డాక్టర్



ఎ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని "ప్రపంచ విద్యార్థుల దినోత్స వం"గా జరుపుకుంటారు అని. కలాం గారు భారతదేశం యొక్క మాజీ రాష్ట్రపతిగా మరియు ఒక గొప్ప శాస్త్రవేత్త గా భారతదేశానికి విశేష సేవలు అందించారని అందుకే వారికి"మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని పేరు కూడా వచ్చింది అని పేర్కొన్నారు.అబ్దుల్ కలాంని ఆదర్శనంగా తీసుకొని విద్యార్థులు తమ భవిషత్ ని తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె ప్రతాప్ కుమార్. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్. సివిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి కే శ్రీనివాసమూర్తి.కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 7.96లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

పెదనందిపాడు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీలే కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు అనేక కొత్త పథకాల కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రైతు సంఘం నాయకులు జంపని హనుమంతరావు అన్నారు. బుధవారం పెదనందిపాడు మండల టిడిపి పార్టీ కార్యాలయంలో ఏడుగురు బాధితులకు 7.96 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మన శాసనసభ్యులు



రామాంజనేయులు ఆదేశాలు ప్రకారం ఈరోజు బాధితులకు చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. పత్తిపాడు నియోజకవర్గ ఐటీడీపీ దివి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తమ పార్టీ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి నాయకులు చిన్నం ఈశ్వరమ్మ. తుమ్మల సీతారామయ్య. బొగ్గవరపు చంద్రయ్య. నాగండ్ల శ్రీనివాస రావు. మాకినేని శ్రీకాంత్. నాగిశెట్టి శ్రీమన్నారాయణ. చెక్కుల అందుకున్న పొదిలి నరసింహారావు .ముద్దుకూరి భూలక్ష్మి. నాగిశెట్టి వెంకట సాయి .కొల్లా నరేంద్ర. కోడూరి శివయ్య. కంచర్ల అర్జున్. చీరాల రామారావు పాల్గొన్నారు.

## 'పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలి'

పెదనందిపాడు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందించి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. బుధవారం నాగులపాడు లో గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించారు. నాగులపాడు లో 1.50 సెంట్లు చొప్పున 299 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, పెదనందిపాడు మండలంలో మొత్తం 2,026 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని తెలిపారు.ఫేజ్ 2 లో ఉందని మండలంలో ఏ ఒక్కరికి గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని తెలిపారు. అవి ప్రస్తుతం



ముళ్ళ చెట్లు, పిచ్చి కంప మొలిచి, ఏ ఇళ్ల స్థలం ఎవరిదో తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణం చేపడుతామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని తెలిపారు. దానిలో భాగంగా గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను 3 సెంట్లు కు పెంచి, ఇంకా ఇళ్ల స్థలాలు రాని అర్హులైన పేదలను గుర్తించి, అందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 'చిరస్మరణీయుడు అబ్దుల్ కలాం'

పెదనందిపాడు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం పెదనందిపాడు శాఖా గ్రంధాలయం లో అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు, గ్రంథాలయ నిర్వాహకులు డి శివ నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు గేరా మోహనరావు మాట్లాడుతూ 2002 2007 లో 11 వ భారత రాష్ట్రపతిగా పని



చేసి దేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలో పయనింపజేసిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొంది శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మేధావి, శాస్త్రజ్ఞుడు ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు.తుది శ్వాస వరకు భారతమాత సేవలో తరించి, యువత భవిత కోసం తపించిన మహా మనిషి ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఆయన జీవితం ప్రజలందరికీ ఆదర్శనీయమని, ప్రజలందరి హృదయాల్లో ఆయన చిరస్మరణీయులుగా ఉన్నారని పేర్కొన్నారు. గ్రంథాలయ అధికారి డి. శివనాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి గొప్ప ఆయుధాలను సమకూర్చి దేశ రక్షణకు ఎనలేని సేవలు అందించి దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి మంజుల.బి రత్నకుమార్.కే రాజబాబు.పటాన్ గౌస్. ఆనందరావు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## కలాంకు కలెక్టర్ ఘననివాళి



గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలామ్ కు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సా రియా ఘనంగా నివాళులర్పించారు .బుధవారం కలెక్టరేట్‌లో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి జరిగింది.కలెక్టర్ తమీమ్ అన్సా రియా,జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలితో కలసి డాక్టర్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మిస్సైల్‌మ్యాన్ ఆఫ్ ఇండియా గా కీర్తి గడించిన మహనీయులు ఏపిజే అబ్దుల్ కలాం అన్నారు.సామాన్య కుటుంబం నుంచి దేశం గరి ్వంచదగిన శాస్త్రవేత్తగా ఎదిగిన డాక్టర్ అబ్దుల్ కలాం తన ప్రసంగాలతో యువతో స్ఫూర్తి నింపారని,ఆయన జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్స వంగా జరుపుకోవడం మనందరికి గర్వకారణమన్నారు.కార్యక్రమంలో ఏవో పూర్ణచంద్రరావు,సెక్షన్ సూపరింటెండెంట్ లు మల్లేశ్వరి,కళ్యాణి,కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గూగుల్‌తో ఒప్పందం సువర్ణాధ్యాయం : తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : సీఎం చంద్రబాబునాయుడ,విదాశాఖ మంత్రి నారా లోకేష్ దార్శనికతకు,విజనరీకి నిదర్శనం గూగుల్‌తో ఒప్పందమని ఇది ఏపి చరిత్రలో సువర్ణ అధ్యాయమని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు.గూగుల్ సంస్థ విశాఖపట్నం లో సబ్-సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్‌కు ఏపితో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు.దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు.దేశంలోనే 15బిలియన్ డాలర్ల పారిశ్రామిక ఒప్పందం జరగడం ఇదే ప్రథమమన్నారు.ఈ డేటా సెంటర్ ఏరా ్పటుతో ప్రత్యక్షంగా,పరోక్షంగా 1.88లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పాలన సాగుతోందని స్పష్టంచేశారు.సబ్-సీ సెంటర్ ను అంతర్జాతీయ సంస్థలకు అనుసంధానం చేయడం ద్వారా విశాఖ పట్నానికే మంచి పేరు రానుందన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా 2028-32నుంచి రాష్ట్రస్థూల ఉత్పత్తికి ఏటా 10,518కోట్లు సమకూరుతుందన్నారు.దేశంలో వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర విజన్-2047కు సాధనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు.

## లాడ్జీల యజమానులతో అత్యవసర సమావేశం

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాడ్జి ఓనర్లకు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు సిఐ వీరయ్య చౌదరి,ఈస్ట్ డిఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్.తొలుత పాఠశాలకు సంబంధించిన విద్యార్థి,విద్యార్థులకు రూములు ఇవ్వకూడదని తెలిపారు.అదే విధంగా సరైన అడ్రస్ ప్రూఫ్ లేకుండా ఆధార్ ఏ ఇతర ఆధారాలు లేకుండా రూములు ఇవ్వరాదని స్పష్టంచేశారు.ప్రతి లాడ్జిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఒక నెలకు తక్కువ కాకుండా



స్టోరేజి ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఎప్పటికప్పుడు సిసి కెమెరా పుటేజ్‌ను సిడిలతో భద్రపరిచి అవసరమైనప్పుడు పోలీసులకు అందించాలన్నారు.విదేశీయులకు వసతి కల్పించినట్లయితే అన్ని వివరాలు రికార్డు చేయాలన్నారు.మహిళలను లాడ్జిలో పెట్టి వ్యభిచార వృత్తి నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించే అసాంఘీక కార్యక్రమాలకు అవకాశం కల్పించిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ముఖ్యంగా లాడ్జి ఓనర్స్ అందరూ లాడ్జికి వచ్చిన వ్యక్తుల పూర్తి వివరాలు ఆ ఏరియాకి సంబంధించిన పోలీసు అధికారులకు తప్పనిసరిగా అందజేయాలన్నారు.విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై పోలీసులు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాద్యులవుతారని హెచ్చరించారు.కార్యక్రమంలో పట్టాభిపురం సిఐ ఎం.వీరయ్యచౌదరి,ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టళ్ల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం : ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గంలో విద్యార్థుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి చురుకైన చర్యలు తీసుకుంటున్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు




కార్యాలయంలో నియోజకవర్గంలోని 10ఎసీ ్సి,5బిసి,4ఎస్టీ హాస్టళ్లపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో హాస్టళ్ళలోఉన్న వసతులు,విద్యార్థుల భోజన నాణ్యత, స్టడీ హవర్స్ నిరా ్వహణ వంటి అంశాలపై కూలంకుషంగా చర్చజరిగింది.ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష ్యత్తు సురక్షితం కావడానికి హాస్టళ ్ళ నిర్వహణలో ఎలాంటి రాజీ ఉండకూడదు.ప్రతినెలా మోటివేషన్ క్లాసులు నిర్వహించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి, అలాగే నాణ్యమైన భోజనం,శుభ్రమైన తాగునీరు అందేలా చూడాలన్నారు.హాస్టళ్ళలో అవసరమైన మౌలిక వసతుల కొరతలను గుర్తించి,వాటిని తీరె ్చందుకు ప్రభుత్వంతోపాటు సేవా దాతల సహకారం కూడా కోరతామని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూ అధికారులు,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ప్రతిపౌరుడి గుండె చప్పడూ.... మేజర్ భరద్వాజ్ : ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : దేశ సేవ కోసం నిలిచే ప్రతి పౌరుడి గుండె చప్పుడులో మేజర్ భరద్వాజ్ ఉంటారని,దేశం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం,సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.రాజస్థాన్ రాష్ట్రంలోని జైసల్మీర్ జిల్లాలో ఆదివారం సైనిక విన్యాసాలు చేస్తూ వీరమరణం పొందిన ఆర్మీ అధికారి మేజర్ టిసి భరద్వాజ్ అంతిమయాత్ర శ్రీనివాసరావు పేట మహాప్రస్థానం వరకు జరిగింది.అంత్యక్రియల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని మేజర్‌కు ఘన నివాళుల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మేజర్ భరద్వాజ్ త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు.

## నారాయణకు ఘన నివాళులు



పెదనందిపాడు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) తేళ్ల నారాయణ 3 వ వర్ధంతి సందర్భంగా బుధవారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో వారి చిత్రపటానికి గుంటూరు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ట్రంప్ సుంకాలు భారతదేశంపై ప్రభావం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ తేళ్ల నారాయణ తో తనకు 35 సంవత్సరాల నుంచి అనుబంధం ఉందని తెలిపారు. చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడ్డారన్నారు. రైతులు, కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. పాలపర్రు గ్రామంలో అమరవీరుల స్తూపం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగటమే మనం వారికి ఇచ్చే నివాళి అని తెలిపారు. ట్రంప్ సుంకాలు భారతదేశంపై ప్రభావం గురించి మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం భారతదేశంలతో పాటు ప్రపంచ దేశాలు అన్నింటి పైన తీవ్ర ప్రభావం చూపుతోందని . భారతదేశ వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేస్తుందని, పారిశ్రామిక ఉత్పత్తిని దెబ్బతీస్తుందని, సేవారంగం గందరగోళంలో పడుతుందని, ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని అన్నారు. మన రాష్ట్రంలో ఆక్వా, టెక్స్ టైల్ , గార్మెంట్, పట్టు వంటి రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని . వాటిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. వీసా నిబంధనలు కఠిన తరం చేయడంతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా పోవాలన్న ఎంతోమంది విద్యార్థులు ఆశలు అడియాసలు అవుతున్నాయని తెలిపారు. ఉద్దేశించి దొప్పలపూడి రమేష్ బాబు విజ్ఞాన కేంద్రం 2023 లో నిర్మించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి మహిళలకు కుట్టు శిక్షణ, విద్యార్థులకు శిక్షణా తరగతులు వంటి బహుముఖ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## భారతదేశ క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం

గుంటూరు విద్య,అక్టోబర్ 15,ప్రభాతవార్త : భారతదేశ క్షిపణి పితామహుడు డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు.అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.డాక్టర్



కలాం చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగ దిగ్గజంగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో ఓపేద కుటుంబంలో ఆయన జని ్మంచారన్నారు.రాష్ట్రపతిగా దేశానికి అత్యున్నత సా ్థయిలో సేవలు అందించారన్నారు.అంతరిక్ష క్షిపణి పరిజ్ఞానాల స్వాలంబనలు కీలక భూమిక పోషించారన్నారు.భారత్‌లో తయారీ,ఆత్మనిర్భర్ బారత్ కార్యక్రమాలకు అబ్దుల్‌కలాం స్ఫూర్తిప్రదాతగా నిలిచిరన్నారు.కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అంటూ విద్యార్థి లోకానికి ఆయన ఇచ్చిన పిలుపు ఎంతో స్ఫూర్తిదాయకమైందని పేర్కొన్నారు.భారతదేశ అభివృద్ధిలో అబ్దుల్ కలాం పాత్ర ఎనలేనిదన్నారు.కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30న 'చలో గుంటూరు కలెక్టరేట్' పిలుపు

గుంటూరు విద్య,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లా పాస్టర్ల గెట్ టుగెదర్ నగరంలోని ఓ హోటల్లో బుదవారం జరిగింది.ఈ సమావేశంలో చలో గుంటూరు కలెక్టరేట్ కార్యక్రమానికి క్రైస్తవ సంఘాలు పాస్లర్ల సంఘాలు పిలుపునిస్తూ విజయవంతం చేయాలని కోరాయి.క్రైస్తవులు పాస్టర్లు చర్చిల పరిరక్షణకై ప్రత్యేక చట్టం చేయాలని కోరుతూ పాస్టర్ల గౌరవ వేతనాన్ని రూ.25వేలకు పెంచాలని



కోరుతూ,గుంటూరు నగరంలాంటి కొన్ని పట్టణాల్లో క్రైస్తవ సమాధి తోటలకు భూమిని మంజూరుచేయాలని కోరుతూ,క్రైస్తవులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలో ఏర్పాటు చేయాలనే లాంటి 16డిమాండ్లపై 30వ తేది ఉదయం 10గంటలకు భారీ ర్యాలీ కలెక్టరేట్ వరకు జరుగుతుందని ర్యాలీ నగరంపాలెం బాప్టిస్ట్ చర్చ దగ్గర నుండి గుంటూరు కలెక్టరేట్‌వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.కలెక్టరేట్ వద్ద పాస్టర్లు క్రైస్తవ విశ్వాసులు మోకాళ్లపై ప్రార్థనలు చేస్తారని,ఆ తర్వాత రెవెన్యూ కళ్యాణ మండపంలో సభా కార్యక్రమం జరుగుతుందని ఐక్య వ్యవస్థాపకులు డాక్టర్ గోళ ్ళమూడి రాజసుందరబాబు,లూథరన్ చర్చి బిషప్ డాక్టర్ వరబాబు,రెవ.లాభాను సుకుమార్,రెవ.సుందరసింగ్‌లు ప్రకటించారు.ఈ సందర్బంగా డాక్టర్ గోళ్ళమూడి మాట్లాడుతూ..క్రైస్తవ మత బోదకులు కేవలం దైవవాక్కును మాత్రమే వివరిస్తారని ప్రేమ సమాధానం లాంటి విషయాలపై మాట్లాడతారని చర్చిల్లో ఎటువంటి తీవ్రవాద కలిగించే మాటలు బోధనలు జరగవని,అలాంటి శాంతియుత కేంద్రాలైన చర్చిలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని డాక్టర్ గోళ్ళమూడి అన్నారు.సెప్టెంబర్ 16న కేంద్ర ప్రభుత్వానికి భారత సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి బి.ఆర్.గవాయ్,మత మార్పిడి వ్యతిరేక చట్టాలపై వ్యాఖ్యానించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినందునే ఆయనను బెదిరించే ధోరణిలో సనాతన భావాలు కలిగిన ఒక న్యాయవాది బూటు విసిరి ప్రధాన న్యాయమూర్తిని అవమానించారని ఆవేదన వ్యక్తంచేవారు.ఇది రాజ్యాంగ రాజద్రోహం అని అటువంటి న్యాయవాదిని ఉరితీయాలని డాక్టర్ గోళ్ళమూడి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 30వ తేదిన జరిగే పాస ్టర్లు క్రైస్తవుల ర్యాలీకి కుల పట్టింపులు లేకుండా చర్చిల డిమానామినేషన్ల బేధం లేకుండా వేల సంఖ్యలో తరలి రావాలని లూథరన్ చర్చికి సంబంధించిన బిషప్ రెవ.వరబాబు క్రైస్తవులకు విజ్ఞప్తి చేశారు.పాస్టర్ల గెట్ టు గెదర్ లో మాట్లాడిన వారిలో లాభాను సుకుమార్,జగన్ ప్రార ్ధనా మందిరం పాస్టర్ పి.సురేష్,వట్టిచెరుకూరు మండల పాస్టర్లు అధ్యక్షులు రెవ.సుందర్ సింగ్,సంఘ అధ్యక్షురాలు బేతపూడి భారతి,కార్యదర్శి ద్వారా వెంకటరత్నం,ఐక్య గుంటూరు నగరకార్యదర్శి మునిపల్లి పండు,ప్రముఖ క్రైస్తవ నాయకుడు చిన్నం దేవిడ్ విలియమ్స్ పాల్గొని ప్రసంగించారు.పాస్టర్లు సమావేశంలో అమరావతి, తాడికొండ,పెదకాకాని,గుంటూరు రూరల్ మండలం వట్టి చెరుకూరు కాకుమాను, పెదనందిపాడు,చేబ్రోలు లకు చెందిన పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## 'ప్రత్తిపాడు ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగదు'

గుంటూరు విద్య,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ప్రత్తిపాడు శాసనసభ్యులు విశ్రాంత ఐఎఎస్ అధికారి బూర్ల రామాంజనేయులు పై అనుచిత వ్యాఖ్యలు తగదని మాదిగభవన్ సంక్షేమ,అభివృద్ధి సంఘం అధ్యక్షులు పారి శాలేము రాజు పేర్కొన్నారు.అమరావతి రోడ్డులోని రాష్ట్ర మాదిగ భవన్



కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శాలేము రాజు మాట్లాడారు.ప్రత్తిపాడు నియోజకవర్గం గుంటూరు రూరల్ మండల పరిధిలోని తురక పాలెం గ్రామంలో కొన్ని రోజుల క్రితం జరిగిన విపత్తు సంఘటనలో పేద వర్గాల కుటుంబాల్లోని 30మంది చనిపోవడం జరిగింది.దీనిలో భాగంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు బాధ్యత తీసుకొని బాధితుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేశారు.అయితే కొంతమంది కావాలని ఎమ్మెల్యే ను తూలనాడటం ఎంతవరకు సమంజమని ఆయన ప్రశ్నించారు.తన నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు న్యాయం చేయాలనే సదుద్ధేశ్యంతో ఎమ్మెల్యే పల్లెనిద్రను జరిపి,వారిలో ఆత్మస్థైరా ్యన్ని నింపారని పేర్కొన్నారు.ప్రభుత్వం నుంచి ప్రతి బాధిత కుటుంబానికి అక్షరాల రూ.5లక్షలను నేరుగా వారి సొంత ఖాతాలకు వెళ్ళేలా చర్యలు చేపట్టారు.దీనిలో ఎమ్మెల్యే చొరవ చాలా పెద్దఎత్తున ఉందన్నారు.అలాంటి పాత్ర ఉన్న వ్యక్తిని గతంలో కలెక్టర్‌గా పనిచేసిన వ్యక్తిని అసభ్యకరంగా మాట్లాడడం అనేది మంచి పద్ధతిగా ఉందా అంటూ ప్రశ్నించారు.సమాజానికి దళిత నాయకులుగా ఏమి సంకేతం అందిస్తున్నామన్నారు.సభ్యత సంస్కారంతో నాయకులు మెలగాలని సూచించారు.ఎమ్మెల్యే దూషణ వెనుక ఎంతటి పెద్దవారు ఉండిన సంస్కారం లేని వారిగానే పరిగణించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అది మంచి పద్ధతి కాదని ఇలాంటి సంఘటనలు ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మరలా ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడా కూడా పునరావృతం కావొద్దన్నారు.మరలా ఇలాంటి సంఘటనలు జరిగితే మాదిగ భవన్ రాష్ట్ర కార్యాలయం పెద్దఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంగుంట్ల ఆదామ్,కార్యనిర్వాహక సభ్యులు కాకుమాను శ్రీనివాస్,చిట్టెం సింధు,తాళ్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలాం విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : భారతరత్న,మాజీ రాష్ట్రపతి,డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్బంగా పశ్చిమ నియోజకవర్గం పట్టాభిపురం మెయిన్‌రోడ్డులోని ఆయన విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం ఒక సాధారణ మనిషికాదు,ఒక స్ఫూర్తి స్వరూపం



ఆయన జీవితం మనందరికీ ఒక పాఠం,ఒక ప్రేరణ, కలలు కనండి,వాటిని సాకారాం చేయడానికి కృషి చేయండి అన్న ఆయన మాటలను ప్రతి భారతీయుడికి మార్గదర్శకం,ఆయన చూపించిన దారి అనుసరిస్తే మన దేశం త్వరలోనే అభివృద్ధి శిఖరాలకు చేరుకుంటుందన్నారు.మనందరం అబ్దుల్ కలాం చూపిన మార్గంలో నడుస్తే,మన దేశం మరింత వెలుగొందుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్,పాకలపాటి శ్రీకాంత్,జెట్టిబాబు,అబ్దుల్ రహీం,మహ్మద్ రఫీ,షేక్ నజీర్,ఖాదర్ బుడే,బుడే,రఫీ,నంది సరస్వతీ,డానియేల్,విజయ్‌కాంత్,షేక్ అన్వర్,శ్రీదేవి,.గుర్రం ప్రసాద్,కొల్లి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## కాల్వలో వ్యర్థాలు వేయకుండా చూడండి: మున్సిపల్ చైర్మన్ రాధిక


తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 15 (ప్రభాతవార్త):మురుగుకాల్వలో వ్యర్థాలు వేయకుండా చూడాలని, పారిశుధ్య సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక సూచించారు. బుధవారం పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలోని 18వ వార్డు నందు నిర్వహించిన మెయిన్ డ్రైన్మరియు స్పెషల్ శానిటేషన్ వర్క్ పనులను పర్యవేక్షణ చేసి మునిసిపల్ అధికారులకు



శానిటేషన్ సిబ్బందికి తాగు సూచనలు ఇచ్చిన మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మువ్వా ఏసుబాబు,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలించిన కమీషనర్

గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 15, ప్రభాతవార్త : నగరానికి తాగునీటిని అందించే హెడ్ వాటర్ వర్క్స్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది మినహా ఇతరులను లోనికి రానివ్వవద్దని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జీఎంసి హెడ్ వాటర్ వర్క్స్, మానస సరోవరం దగ్గర కల్వర్టు, ఆర్టీసికాలనీ, చిన్నెరు కుంట, కోబాల్డ్‌పేటలో పీకలవాగు ఆక్రమణలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. సిసి కెమోరాలతో వాటర్ వర్క్స్ ప్రాంగణం పర్యవేక్షణ చేయాలన్నారు. కృష్ణానది నుండి వచ్చే నీటిని నిర్దేశిత శాస్త్రీయ విధానంలో శుద్దిచేసి, ల్యాబ్‌లో తనిఖీ చేసిన అనంతరమే సరఫరాకి పంపింగ్ చేయాలన్నారు. పర్యటనలో కమీషనర్ వెంట డిఈఈ రమేష్‌బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## భారతదేశ దార్శనికుడు డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం

గుంటూరు విద్య, అక్టోబర్ 15, ప్రభాతవార్త : భారత రాష్ట్రపతిగా, అణుశాస్త్రవేత్తగా అత్యున్నత మానవీయ విలువలతో అగ్ర భారతదేశ నిర్మాణం కలలకు దర్పణంగా నిలిచిన డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం విద్యార్థులకు, యువతకు ఆదర్శప్రాయమని కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు, డైరెక్టర్ కన్నామాస్టారు పేర్కొన్నారు. సా ్థనిక ఆర్టీసీ కాలనీలోని ఎకన్నా ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం 95వ జయంతిని విద్యార్థుల స్ఫూర్తి దినోత్సవంగా ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయిని తనూజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమైన రోడ్లమీద గుంటలనైనా పూడ్చండి : అవగాహన విజ్ఞప్తి

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : గుంటూరు నగరంలో, జిల్లాలోని రోడ్ల పరిస్థితి ఆధ్వానంగా ఉందని, ప్రధానరోడ్ల మీద గుంటలనైన పూడ్చే ఏర్పాటుచేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయని, గుంటల పూడ్చివేతకు ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా ఉపయోగం ఉండడం లేదని, వాహనదారులు ఇక్కట్లు పాలవుతూను ఉన్నారని అవగాహన సంస్థ విమరి ్శస్తుంది. కొత్తగా వేస్తున్న రోడ్లు నాణ్యతగా ఉండడం లేదని, రహదారుల పై భాగం వర్షాలకు, ఎండకు దెబ్బ తింటుందని నీరు పారేందుకు వాలు సరిగ్గా లేకపోవడం వల్ల రోడ్ల మీదనే మోకాల్లోతు నీరు నిల్వఉండి ప్రయాణీకులు ఇక్కట్ల పాలువుతున్నారని ప్రజా ప్రతినిధులు, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజల ప్రయాణం సురక్షితంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.



## భారత కీర్తి పతాక అబ్దుల్ కలామ్

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : అంతిమశ్వాసవరకు ఆశయాల కోసం, ఆదర్శాల కోసం జీవించి భారత ప్రజల హృదయాల్లో సజీవస్థానం సంపాదించిన అబ్దుల్ కలాం భారత కీర్తి పతాకంగా నిలిచారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి, భారతదేశ క్షిపణి పితామహుడి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో విద్యావేత్త, విశ్లేషకులు ఏ.చంద్రయ్య, రాజ్యాంగ వేదిక కార్యదర్శి అవధానుల హరి, జనవిజ్ఞాన వేదిక నాయకులు చలామారెడ్డి, రాజన్న మాస్టారు, సత్యనారాయణ తదితరులు డాక్టర్ కలాం కు నివాళులర్పించారు.

## పురుషోత్తపట్నంలో గురుకుల ఎస్టీ హాస్టల్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని పురుషోత్తపట్నం వద్ద గల గురుకుల ఎస్టీ హాస్టల్‌ను మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, భోజనం నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా, కమిషనర్ శ్రీహరి బాబు హాస్టల్ గదులు, వంటశాల, భోజనశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, వారికి అందుతున్న విద్య, భోజనం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, హాస్టల్ పరిసరాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, మంచి వాతావరణంలో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.



### రాష్ట్రస్థాయిలో శ్రీమద్ది కామయ్య జెడ్పీ హై స్కూల్‌కి సిల్వర్ మెడల్ ఘనత

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: రాజమండ్రిలో రాష్ట్రస్థాయిలో జరిగిన వుషు (జుగళీబీగి)(మార్షల్ ఆర్ట్స్) పోటీల్లో శ్రీమద్ది కామయ్య జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, పసుమర్రు విద్యార్థి హమీద్ బాష (9వ తరగతి) సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ విజయంతో పసుమర్రు పాఠశాలకు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చిపెట్టిన హమీద్ బాష ను, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు గారు మరియు పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం.., గ్రామ పెద్దలు గద్దె హరిబాబు గారు, ఎస్ఎంసి చైర్మన్, కోటా సుదర్శన్ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వై హనుమంతరావు గారు, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది.. అభినందించారు. రాష్ట్రస్థాయిలో వుషు పోటీల్లో మా పాఠశాల విద్యార్థి మెడల్ సాధించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. నరసరావుపేట స్టేడియం నందు డివిజనల్ స్థాయిలో నిర్వహించిన అండర్17 బ్యాడ్మింటన్ పోటీల్లో మా పాఠశాల విద్యార్థినులు కోట కవిత, షేక్ పర్వీన్, అట్లూరి శైలు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి సెలక్షన్స్‌కి ఎంపికయ్యారు.



## నాగేశ్వరరావుకు ఘననివాళి

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట రాజా రమేష్ తండ్రి నాగేశ్వరావు ఈనెల 1 వ తేదీన స్వర్గస్తులైనారు. ఈరోజు వారి పెద్దకర్మ కార్యక్రమం స్వగృహం నందు జరుగుచుండగా ఆ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రములో ఉమ్మడి గుంటూరు జిల్లా జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు, పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్త రామకృష్ణ, వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస రాయల్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నిస్సంకరావు శ్రీనివాసరావు, చిలకలూరిపేట యువనాయకుడు మండలనేని చరణ్ తేజ బంధనం జ్యోతి, ఎడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు, మరియుతదితరులు పాల్గొన్నారు నియోజకవర్గాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు



## పేకాట స్థావరంపై చిలకలూరిపేట రూరల్ పోలీసుల దాడి

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం, పోతవరం గ్రామ పొలాల్లో రహస్యంగా పేకాట (కోత ముక్క) ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (శిళీ) శ్రీ ఆర్. శ్రీకాంత్ గారు, వారి సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. పోలీసులు వారి వద్ద నుండి పేకాటకు సంబంధించిన రూ. 5,100/ (ఐదు వేల నూరు రూపాయలు) నగదుతో పాటు, వారు ఉపయోగించిన నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం దర్యాప్తు చేస్తున్నారు. శిళీ. శ్రీకాంత్ మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఎక్కడైనా పేకాట లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## జీవన ఎరువుల వాడకంతో పోషకాల లభ్యత మెండు



యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త : పత్తి పంటలో జీవన ఎరువులను వాడటం ద్వారా పంటకు కావలసిన పోషకాల లభ్యత మెండుగా ఉండి ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ నగేష్ మరియు ప్రదాన శాస్త్రవేత్త డాక్టర్ పివి సత్యగోపాల్ పేర్కొన్నారు. జీవన ఎరువుల ప్రాముఖ్యత పై జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా మంగళవారం యడ్లపాడులోని ఎంపీడివో కార్యాలయంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ జీవన ఎరువులు వాడకం వల్ల దాదాపు 25శాతం రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవడంతోపాటుగా భూసారం పెంపొంది పంటలో జీవ వైవిధ్యాన్ని పెంపొందిచడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, నాణ్యతతో కూడిన దిగుబడి సాధించవచ్చునని అన్నారు. అచార్య యన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా తయారయ్యే అజోస్పిరిల్లామ్, పాస్ఫోబ్యాక్టీరియం, వామ్ వంటి జీవన ఎరువులు రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడివో వి హేమలతాదేవి, అభ్యుదయ రైతు పోపూరి శివరామకృష్ణ, గ్రామీణ అవగాహన కృషి అనుభవ పథకం విద్యార్థినులు పాల్గొన్నారు.

## గూగుల్ భారీ ఏఐ హబ్.. డేటా సెంటర్ .... రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చనున్నాయి. : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: గూగుల్ కమ్స్ టు ఏపీ... దిస్ క్రెడిట్ గోస్ టూ విజనరీ లీడర్ సీబీఎన్. యంగ్ డైనమిక్ లీడర్ నారా లోకేశ్. ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వసనీయత, పట్టుదల ఫలితం ఎలా ఉంటుందో మరోసారి నిరూపితమైంది. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికిన మైక్రోసాఫ్ట్ ను నాడు రాష్ట్రానికి తీసుకురావడంలో బాబు చేసిన కృషి అందరికీ తెలిసిందే. దానికి కొనసాగింపుగా .. తన అభివృద్ధి ఆలోచనల ప్రవాహంలో భాగంగా ప్రపంచ ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ .. నవ్యాంధ్రలో కాలుమోపనుంది. ఏపీ ప్రభుత్వం తాజాగా గూగుల్ తో చేసుకున్న ఒప్పందం దేశ సాంకేతిక రంగంలో నూతన విప్లవానికి నాంది పలకనుంది. గూగుల్ సంస్థ విశాఖపట్నంలో ఏర్పాటు చేయబోయే ఏఐ హబ్, డేటా సెంటర్ లు రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి కేంద్ర బిందువులు కానున్నాయి. జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఆకర్షణలో కీలకంగా నిలవనున్నాయి. వివిధ ప్రతిష్టాత్మక సంస్థల రాకకు మార్గం సుగమం కావడం.. రాష్ట్ర యువత భవితకు గొప్ప వరమనే చెప్పాలి. గూగుల్ సంస్థ సాగరతీరాన ఏర్పాటు చేయబోయే 1 గిగావాట్ ఏఐ హబ్ ప్రపంచంలో ఇదివరకు ఎక్కడా లేనిది.. దేశంలో మొదటిది. దీనిలో భాగంగా విశాఖలో రాబోయే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి (సుమారు 1.32 లక్షల కోట్లు) పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ ప్రకటించడం గమనార్హం. గూగుల్ ఒప్పందం పాలకుల ప్రధాన ధ్యేయమైన విజన్ 2047 లక్ష్యసాధనకు ఎంతగానో దోహదపడనుంది. కూటమి ప్రభుత్వంలో విశాఖ పేరు విశ్వవ్యాప్తంగా మారుమోగుతోంది... చంద్రబాబు చరిష్మాతో సాగర నగరానికి భారీస్థాయిలో పెట్టుబడులు తరలివస్తున్నాయి. పారిశ్రామిక అంశాల ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ విశాఖ నగరం పేరు అంతర్జాతీయంగా పదేపదే వినిపిస్తోంది. తాజా గూగుల్ ఒప్పందంతో ఆ నగరం విశ్వనగరంగా ఖ్యాతి పొందనుంది. దిగ్గజ ఐటీ కంపెనీలు నగరం నుంచి కార్యకలాపాలు సాగించడానికి ఇప్పటికే క్యూ కడుతున్నాయి. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోయే ఏఐ హబ్, డేటా స్టోరేజ్ సెంటర్ లు ప్రపంచ సాంకేతిక రంగానికే ప్రగతి కేంద్రాలుగా నిలవనున్నాయి. గూగుల్ రైడెన్ రూ.1,33,200 కోట్ల పెట్టుడికి సిద్ధమైంది. ఆర్సెలార్ మిత్తల్ సంస్థ, విశాఖలో 1.35 లక్షల కోట్లతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు క్యాప్టివ్ పోర్టులను అభివృద్ధి చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్టీపీసీ రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేయనుంది. వాటితో పాటు.. టీసీఎస్ ,1370 కోట్ల పెట్టుబడితో 12,000 మందికి ఉపాధి కల్పించడానికి సిద్ధమైంది. ఇంకా అదానీ, సిఫి, కాగ్నిజెంట్, యాక్సెంచర్, ఏ.ఎన్.ఎస్.ఆర్. సత్య డెవలపర్స్, ఫీనమ్ పీపుల్, ఉర్సా వంటి దిగ్గజ కంపెనీల విశాఖలో అడుగిడటానికి సిద్ధమయ్యాయి. వైకాపా ప్రభుత్వంలో భూ కబ్జాలు.. సెటిల్ మెంట్లు.. చోరీలు. దందాలు..అసాంఘిక కార్యకలాపాలతో నిత్యం వార్తల్లో నిలిచిన విశాఖనగరం, కూటమి ప్రభుత్వంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల రాకకు సంబంధించిన వార్తలు.. కార్యక్రమాలతో నిత్యం ప్రపంచస్థాయిలో కొనియాడబడుతూ..పరిశ్రమల ఆకర్షణ కేంద్రంగా నిలుస్తోంది. మొత్తంగా విశాఖ..దాని చుట్టుపక్కలే వివిధ పరిశ్రమలు, ప్రధాన సంస్థల అంగీకారంతో ఇప్పటికే రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు, రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం నిజంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్.. కూటమిప్రభుత్వ ఘనతే." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



### జీఎస్టీ సంస్కరణలు దేశప్రజలకు తెలిసేలా చేయడమే ప్రధాని పర్యటన లక్ష్యం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: జీఎస్టీ శ్లాబుల తగ్గింపు చరిత్రాత్మక నిర్ణయమని, ఇంత మంచి సంస్కరణ యొక్క ఫలితాలు ప్రజలు అందరూ పొందాలన్న సదాశయంతోనే ప్రధాని మోదీ పర్యటనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రేపు కర్నూలులో జరిగే ప్రధాని నరేంద్రమోదీ పర్యటన ఏర్పాట్లలో భాగంగా ప్రత్తిపాటి బుధవారం స్థానికంగా ఏర్పాటుచేస్తున్న బహిరంగ సభను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. సభా నిర్వహణ.. భద్రతా ఏర్పాట్లు.. ప్రజలకు కల్పించాల్సిన వసతులు.. పార్కింగ్ నిర్వహణపై ప్రత్తిపాటి, నేతలు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీ సభ రాయలసీమ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు బీజం వేస్తుంది.. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాహితం కోసం చేపట్టిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే కూటమిప్రభుత్వం స్వయంగా ప్రధానమంత్రి పర్యటనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలు ప్రభుత్వాలు అందిస్తున్న ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దేశంలోని 141 కోట్ల మంది ప్రజలకు జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు తెలిసేలా చేయడమే ప్రధాని మోదీ పర్యటన ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. రాయలసీమలో జరిగే ప్రధాని సభ నూతన చరిత్రకు నాంది పలుకుతుందని, సీమ ప్రజలకు మేలుచేసేలా ఈ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. మోదీ ప్రారంభించే వేలకోట్ల ప్రాజెక్టులు.. చేసే శంఖుస్థాపనలు రాష్ట్ర ప్రగతి అధ్యాయంలో కొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా నిలుస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి, డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: భారత మాజీ రాష్ట్రపతి, మిస్సయిల్ మాన్, డాక్టర్ తి. శి. రి. అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ, పట్టణ మైనార్టీ నాయకుల అధ్యక్షతన డాక్టర్ అబ్దుల్ కలాం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారికి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. అనంతరం రైతు బజారు ఎదుట ఉన్న కలాం విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అడ్డ రోడ్డు సెంటరు వద్ద ఉన్న కలాం విగ్రహానికి కూడా పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ వ్యక్తులలో కలాం గారిది ప్రముఖ స్థానమని, అటువంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తారని, అంతటి మహోన్నత వ్యక్తిని రాష్ట్రపతిగా నాడు ఎంపిక చేసిన వ్యవహారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో క్రియాశీల పాత్ర పోషించారని నేతలు గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మురుకొండ మల్లిబాబు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్ష, కార్యదర్సులు బ్యాంక్ బాజీ , షేక్ రియాజ్ , మాజీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అల్లాబక్షు, షేక్ జానీ భాషా, రఫీ, ముస్తాఫా, ముల్లా కరీముల్లా, అజహరుద్దీన్, జరీనా సుల్తానా, కూనల ప్రమీల, ఫాతిమా, నసీమా బేగం మరియు మైనార్టీ ముఖ్య నాయకులు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## అబ్దుల్ కలాం వర్ధంతి

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బుదవారం జనవిజ్ఞాన వేదిక మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం జరిగింది. చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ళ సుబ్బారావు ముక్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు వివరించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కే.యస్. లక్ష్మణ రావు రాసిన యన్ యం యం ఎస్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జె వి వి అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు, కార్యదర్శి బొంత అజయ్ బాబు, డా. పి వి సుబ్బారావు, లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు సిద్ధాంతి కరిముల్లా డా.దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తోట నాగేశ్వరరావుకు ఘననివాళి

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: చిలకలూరిపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట రాజా రమేష్ తండ్రి నాగేశ్వరావు ఈనెల 1 వ తేదీన స్వర్గస్తులైనారు. ఈరోజు పెద్దకర్మ కార్యక్రమం వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించిన శాసన మండలి సభ్యులుమర్రి రాజశేఖర్ ,సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు . ఈ కార్యక్రమంలో వారి వెంట బైరా వెంకట కోటి గారు, ఇమ్మడి జానకిపతి , బైరా శేఖర్ , తిజులీ సుభాని గారు, సాతులూరి కోటి , నార్నె హనుమంతరావు , కొండ్రగుంట రామకృష్ణ , జాలాది సుబ్బారావు గారు, దశరథ రామయ్య , నిడమానూరి హనుమంతరావు, అత్తలూరి షరీఫ్ , పేర్ల శరత్ చంద్ , రావూరి దాసు , షేక్ మస్తాన్ పోతవరం, కొలిశెట్టి సుబ్రమణ్యం , ప్రత్తిపాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా బీసీ నేతలు

చిలకలూరిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ క్రితిక శుక్ల ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా యువజన అధ్యక్షులు మాదాసు పృథ్వీరాజ్ సాయి అనంతరం జిల్లాలోని బీసీ సమస్యలపై చర్చించడం జరిగింది. రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఆలా శివ గోపి, బీసి నాయకులు కాళహస్తి నవీన్ కుమార్, నక్కా గోపి, మాదాసు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



## పశువులలో వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండి

యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు నిత్యం కనిపించే ఆదాయ వనరులలో ప్రధాన మైనది పశుపోషణేనని, కాబట్టి పశువులను నిత్యం గమనిస్తూ వాటికి సీజనల్‌గా వచ్చే వ్యాధులుగాని ఇతర వ్యాధులు సంక్రమించిన వెంటనే స్థానిక పశువైద్యులను సంప్రదించాలని, ఎటువంటి వ్యాధులైనా ఉచితంగా పరిశీలించి తగు మందులు అందజేయటం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి రామారావు, పశుగణాభివృద్ధి సంస్థ గుంటూరు జిల్లా కార్యనిర్వాహన అధికారి డాక్టర్ వై సుధాకర్, విజయవాడ సంయుక్త సంచాలకులు డాక్టర్ టివి సుధాకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలో బుధవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ క్రింద పశు సంవర్ధక శాఖ పల్నాడు జిల్లా మరియు జిల్లా పశు గణాభివృద్ధి సంఘం గుంటూరు వారి అధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిభిరం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించి, పశువైద్య శిభిరాన్ని ప్రారంభించారు. మల్లె రాజు అనే రైతు యొక్క గొర్రె ప్రసవం కష్టతరం కావటంతో వైద్యులు బి కబ్బిరెడ్డి వెంటనే శస్త్రచికిత్స నిర్వహించి గొర్రె పిల్లను క్షేమంగా బయటకు తీయటం జరిగింది. స్థానికంగా నిర్వహించి విజయవంతంగా శస్త్రచికిత్స చేసిన వైద్యులను రైతులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వై రాధాకృష్ణ, సొలస, జగ్గాపురం, తిమ్మాపురం వైద్యులుజి చంద్రశేఖరరెడ్డి, బి కబ్బిరెడ్డి, షేక్ కలీషా బేగం, గ్రామ సర్పంచ్ అంజనేయులు, బోడా శ్రీనివాసరావు, జెవివో, ఎహెచ్ఎలు, గోపాల మిత్రులు పాల్గొన్నారు.



## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



సత్తెనపల్లి టౌన్ అక్టోబర్ 15ప్రభాతవార్త :భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్ భాష ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పాలమాలలు వేసి అబ్దుల్ కలాం చేసిన నేటి తరం కోసం ఎన్నో గొప్ప పనులు జ్ఞాపకం చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ ్మ తులసి సాంబశివరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గుంటూరు జానీ, రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ షేక్ మాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు షేక్ ఘోర, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జలీల్, కౌన్సిలర్ సతీష్, గని, సిరిగిరి వెంకట్రావు, హీరా కరిముల్లా, రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి కోడిరెక్క దేవదాసు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుజ్జర్లపూడి కృపావరం, యర్రం లక్ష్మి ్మ, ట్రేడ్ యూనియన్ నాయకులు వల్లెం నరసింహారావు, తుమ్మల వెంకటేశ్వర్లు, కాజా, ఆల్ కరీం, ఖాసిం, రమణయ్య, బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పై సస్పెండ్ వేటు

సత్తెనపల్లి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండలం లో నీ ఫణిదం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడి కి దేహ శుద్ధి చేసిన విద్యార్థిని తల్లిదండ్రులు. విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు జరార్దు బాబు పై విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పిన విద్యార్థిని జరిగిన ఘటనపై ఎలాంటి ఫిర్యాదు లేకపోవడం తో విషయాన్ని గోప్యంగా ఉంచిన తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారికి తెలియజేయడంతో విద్యాశాఖ అధికారి డి ఈ ఓ చంద్రకళ విషయం తెలిసిన వెంటనే పాఠశాలకు వెళ్లి పూర్తి వివరాలు పరిశీలించి ఉపాధ్యాయుడు ని సస్పెండ్ చేశారని తెలిపారు .

## సిపిఆర్ పై ప్రతిజ్ఞ



క్రోసూరు( అక్టోబర్15 ప్రభాతవార్త ): కోసూరు మండలంలో కమిషనర్, వైద్య ఆరోగ్యశాఖ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు కార్డియో పల్మనరీ రెసిపిరేషన్ (దిశిళి) పై అవగాహన జరుగుతున్నట్లు వైద్యాధికారిని జాఫ్రీన్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు తెలిపారు దీనిలో భాగంగా బుధవారం పీహెచ్సీ నందు సిపిఆర్ పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రాణాలను రక్షి ంచడంలో సమయానుకూలంగా కార్డియో పల్మనరీ రెస్పిరేషన్ (దిశిళి) చేయటం యొక్క ప్రాముఖ్యతను నేను గుర్తిస్తున్నాను, నేను సరి అయిన దిశిళి పద్ధతులను నేర్చుకోవడానికి అభ్యసించడానికి మరియు వాటిలో జరిగే మార్పులను తెలుసుకుంటూ నన్ను ఎప్పటికప్పుడు నవీకరించుకోవడానికి ప్రయత్నిస్తాను . ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులకు ధైర్యం, దయ మరియు బాధ్యతతో సహాయం చేస్తాను. వృత్తిపరమైన వైద్య సహాయం అందే వరకు సహకరిస్తాను అని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజుపాలెం, అక్టోబరు 15 ప్రభాతవార్త : మండలంలోని కొండమోడు జంక్షన్ ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి ఒకరు మృతిచెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మద్యం సేవించి సదరు వ్యక్తి మృతిచెందినట్లు తెలిపారు. మద్యం సేవించడంతో గొంతు ఎండిపోయి ఊపిరి పోయినట్లు చెప్తున్నారు. స్థానికుల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కె.ఎన్.ఆర్.విద్యాసంస్థలలో అబ్దుల్ కలాం జయంతి



రాజుపాలెం, అక్టోబరు 15 ప్రభాతవార్త : కె.ఎన్.ఆర్.విద్యాసంస్థలలో అబ్దుల్ కలాం జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బి.మస్తాన్‌రావులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం ప్రపంచంలోని అందరికీ ఆదర్శమన్నారు. వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.నరసింహారావు, జె.వీరాంజనేయులు, షేక్.రజియా, గోపికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్మశానవాటికలో నీటి సమస్యకు పరిష్కారం

రాజుపాలెం, అక్టోబరు 15 ప్రభాతవార్త : మండలంలోని కొత్త బోధనం గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాసరావు చొరవతో స్మశానవాటిలో నీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని స్మశానవాటిలో బోరు లేకపోవడంతో ఇబ్బంది కలుగుతుంది. గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యను సర్పంచ్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ సమస్య అక్కడ నెలకొన్నట్లు తెలిపారు. సర్పంచ్ శ్రీనివాసరావు వెంటనే స్పందించి బోరు వేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## గల్లీ నుంచి ఎదిగిన అబ్దుల్ కలాం


పెదకూరపాడు, అక్టోబరు 15 ప్రభాతవార్త : ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని పెదకూరపాడు జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా వకృత్వ పోటీలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు మాట్లాడారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



## శాంతి ధామం గెస్ట్‌హౌస్‌కు తాళం

అమరావతి, అక్టోబరు 15 ప్రభాతవార్త : వార్త కథనానికి అధికారులు బుధవారం స్పందించారు. అమరావతిలోని శాంతి ధానం గెస్ట్‌హౌస్‌ను అనధికారికంగా వినియోగిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని "వార్త దినపత్రిక" కథనాన్ని ప్రచురించింది. స్పందించిన ఎంపిడివో పార్వతీ గెస్ట్‌హౌస్‌కు తాళాలు వేశారు. అనధికార నిర్వహణ బోర్డు తొలగించారు. పంచాయితీ కార్యదర్శి నాగరాజుతో మాట్లాడి గెస్ట్‌హౌస్‌కు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. జెడ్పీలో ఇప్పటివరకు ఎటువంటి టెండర్లు పిలవలేదని స్పష్టం చేశారు. తాళాలు తమ అధీనంలో ఉంటాయని ఎంపిడివో పార్వతీ తెలియజేశారు.

## విడిది మండపాన్ని శుభ్రం చేసిన అధికారులు



పెదకూరపాడు, అక్టోబరు 15 ప్రభాతవార్త : అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన విడిది మండపాన్ని బుధవారం ఎండోమెంట్ అధికారులు శుభ్రం చేశారు. ఎండోమెంట్ ఈవో సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 11న "వార్త దినపత్రిక"లో వచ్చిన కథనానికి స్పందించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండపం వద్ద పూజలు నిర్వహించి శుభ్రం చేశారు. ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఉన్న ప్రాంగణానికి ఫినిషింగ్ ఏర్పాటు తమ అధీనంలో ఉంచుతామని ఈవో సత్యనారాయణరెడ్డి తెలిపారు.

## చోరీ కేసులో సి.సి.కెమేరాల పరిశీలన

అమరావతి, అక్టోబరు 15 ప్రభాతవార్త : మండలంలోని అనంతరం గ్రామంలో జరిగిన చోరీకి సంబంధించి పోలీసులు బుధవారం సి.సి.కెమేరాలను పరిశీలించారు. గ్రామానికి చెందిన బాణావత్ గోపినాయక్ కర్లపూడి గ్రామం నుండి రూ.59 వేలు నగదు తీసుకొని రాత్రి 9 గంటల సమయంలో అనంతవరం వెళ్తుండగా మార్గమధ్యంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు అడ్డగించి డబ్బులు గుంజుకొని పారిపోయారు. బాధితుడు గోపి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సి.ఐ. అచ్చయ్య ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి సి.సి.కెమేరాలు, కాల్ డేటా, ఇతర అన్ని మార్గాలలో కేసు విచారణ చేస్తున్నారు.

## పురుగు మందులు, ఎరువులపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయండి

### రైతులను ఆదుకోండి.. దేశభక్తిని చాటండి సారూ

### -సామాజిక కార్యకర్త ముత్యం బాలగంగాధర్‌రెడ్డి

దాచేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త: పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహం వద్ద సామాజిక కార్యకర్త ముత్యం బాలగంగాధర రెడ్డి విన్నవిస్తూ.. ఓ ప్రకటన విడుదల చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదు అంటూ.. రైతులు కొంటున్న పురుగుమందులపై 18 శాతం, ఎరువులపై, బయో మందులపై, డ్రిప్ ఇరిగేషన్ పై, న్యూట్రిన్స్ పై, వ్యవసాయ రంగ ఉత్పత్తులపై, వ్యవసాయ పరికరాలపై, ట్రాక్టర్ల పై, ట్రాక్టర్ టైర్లపై, ట్రాక్టర్ విడిభాగాలపై 5 శాతం జీఎస్టీని మన దేశానికి వెన్నుముకైనా రైతుల నుండి వసూలు చేయటం సిగ్గుచేటు. పాలకులారా! వెంటనే వీటిపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేసి రైతులను ఆదుకోండి, దేశభక్తిని



చాటండి, వ్యవసాయ పరికరాలపై, ట్రాక్టర్ల పై, ట్రాక్టర్ టైర్లపై, ట్రాక్టర్ విడిభాగాలపై, ఐదు శాతం జీఎస్టీని మనదేశానికి వెన్నుముక అయిన రైతుల నుండి వసూలు చేయటం సిగ్గుచేటు పాలకులారా వెంటనే వీటన్నిటిపై ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, రైతు నాదుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరుతూ..ఈ నెల పదవ తారీకు వరకు రిలే నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు.

## భావన డిగ్రీ కళాశాల (విక్టరీ) ఫ్రెషర్స్ డే వేడుకలు



నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : స్థానిక భావన డిగ్రీ కళాశాల (విక్టరీ)లో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ఈ వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, జి.రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ పి.వేణుగోపాల్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రమశిక్షణ, ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత విద్యాబోధనతో తమ కళాశాల నడుస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగానికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్ నూటికి నూరుశాతం ఇచ్చేందుకు కళాశాల యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. విద్య, ఉద్యోగంతో పాటు క్రీడల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభతో రాష్ట్ర, జాతీయస్థాయిలలో రాణిస్తున్నారని డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## యువతకు ఆదర్శనీయం ఏపిజె అబ్దుల్ కలాం



నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : యువతకు ఆదర్శనీయం మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం అని వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం అబ్దుల్ కలాం 95వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎటువంటి అండ లేకపోయినా పేద కుటుంబంలో జన్మించి, ఉన్నత చదువులు చదివి భారత రాష్ట్రపతిగా ఎదిగారని తెలిపారు. దేశానికి, పేద ప్రజలకు ఎలా ఉపయోగపడాలో ఆ విధమైన మార్గాన్ని కలాం అనుసరించారని తెలిపారు. లక్షల విలువ చేసే గుండె స్టంట్‌లను కేవలం రూ.60 వేలకే అందుబాటులోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆయన మార్గంలోనే మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం నడుస్తుందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మైనార్టీ సెల్ నాయకులతో పాటు వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తుంది : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక 29వ వార్డులో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రయోజనాలపై నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకులు నాగసరపు సుబ్బరాయగుప్తా, కపలవాయి విజయకుమార్, వనమా సాంబశివరావు, వనమా పవన్, రంగిశెట్టి రామకృష్ణ, గూడూరు శేఖర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ ప్రయోజనాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులపై అత్యధికంగా జీఎస్టీ భారం తగ్గిందన్నారు. మొబైల్ ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఫ్రిజ్‌లు వంటి వాటిపై రూ.5 వేల వరకు వినియోగదారులకు ఆదాయం లభించిందని ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు. సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## శాఖా గ్రంథాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : అబ్దుల్ కలాం జయంతి వేడుకలను నరసరావుపేట శాఖ గ్రంథాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సిబ్బందితో పాటు పట్టణ ప్రముఖులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రపతిగా ఆయన చేసిన అద్భుతమైన ప్రయోగాలను, సేవలను వక్తలు గుర్తు చేశారు.

## తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు నివాళి



నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం కు ఘనంగా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. పల్నాడురోడ్డులో ఉన్న కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులలో టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, అల్లంశెట్టి మోహన్‌రావు, కొట్టా కిరణ్, గూడూరు శేఖర్, నర్రా మారుతీబాబు, మున్నా రఫీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని కలాం పిలుపునిచ్చారని తెలిపారు. దేశం గర్వించదగిన నాయకుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కొల్లి బ్రహ్మయ్య కోరారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ ఇన్నోవేషన్ డే



నరసరావుపేట టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నేషనల్ ఇన్నోవేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయస్థాయి ఐడియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఇన్నోవేషన్ డే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఛైర్మన్ షేక్.మీరావలి హాజరయ్యారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమా, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించబడిన ఐడియా హ్యాకథాన్ ప్రోగ్రామ్‌లో వివిధ కళాశాలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.

## విద్యుత్ విజిలెన్స్ విస్తృత తనిఖీలు

రొంపిచర్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్త : విద్యుత్ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పర్యవేక్షక ఇంజనీర్ డాక్టర్ పి.విజయకుమార్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలను నిర్వహించారు. ఉప్పలపాడు, చింతలపాలెం, అర్వపల్లి, అల్లూరివారిపాలెం, అచ్చమ్మపాలెం, దొండపాడు, గోనేపూడి, ఇక్కుర్తి, జొన్నలగడ్డ, కాకాని, కేసానుపల్లి, కోటప్పకొండ, కొత్తపాలెంలో తనిఖీలు జరిగాయి. అధికారులు కరీమ్, సి.హెచ్.రాంబాబుతో పాటు డీఈఈ జి.ఎల్.వి.ప్రసాదరావు, అధికారులు ఎస్.శ్రీనివాసరావు, రవికుమార్, మల్లికార్జునప్రసాద్, కె.రాంబాబు, కె.కోటేశ్వరరావు, ఎ.సతీష్‌కుమార్, యు.శివశంకర్‌లు పాల్గొన్నారు. మీటర్ లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న 24 మందికి రూ.35 వేలు, అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వారికి రూ.1.30 లక్షలు, అనుమతి లేని కేటగిరి వాడుతున్న ఐదుగురికి రూ.47 వేలు, అదనపు లోడు వాడుతున్న 81 మందికి రూ.3.54 లక్షలు అపరాధ రుసుము అధికారులు విధించారు.

## లారీ క్రిందకు బైక్ దూసుకెళ్లి ఒకరు మృతి

నరసరావుపేట క్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త : నరసరావుపేట – గుంటూరు రోడ్డుపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాద సంఘటన చోటు చేసుకుంది. వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి టర్నింగ్ వద్ద లారీ క్రిందకు దూసుకెళ్ళింది. ఈ సంఘటనలో బైక్ లారీ టైర్ల మధ్య ఇరుక్కుపోయారు. బసంతకోటేష్ (26) అక్కడికక్కడే మృతిచెందారు. కాగా బైక్‌పై వెనుక ఉన్న హనుమంతరావు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి గురైన ఇరువురు కారంపూడి గ్రామానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. టూటౌన్ సి.ఐ. హైమారావు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ.తెలిపారు.

## సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ. 97.52 కోట్లు



బాపట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా పర్యాటక రంగంలో సరికొత్త శకానికి నాంది పలకనుంది. కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్2.0 పథకం కింద సూర్యలంక బీచ్ అభివృద్ధి పనుల కోసం రూ. 97.52 కోట్లు మంజూరు చేసిందని ఈ పనులు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన వీక్షణ సమావేశంలో కలెక్టర్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌కు మహర్దశ కల్గనుందన్నారు. 3.5 ఎకరాల విస్తీర్ణంలో పర్యాటకుల సౌకర్యార్థం ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందన్నారు. అదనంగా రెండు ఎకరాల్లో శాశ్వత దుకాణాలు, విశాలమైన వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. 1.5 కిలోమీటర్ల కాలువలో బోటు షికార్ల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. బీచ్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడం, పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచేలా నిర్మాణాలు చేపట్టడం, మంచి మొక్కలు నాటడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకునే గదులు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పనులు 2026 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. బీచ్ వద్ద సురక్షితమైన తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, ఏజెన్సీ ప్రతినిధులు, ఎన్ హెచ్ ఏ అధికారులు, కాంట్రాక్టర్ దిగ్విజయ్ సింగ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా భావన బాధ్యతలు స్వీకరణ



బాపట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త: బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా భావన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న జాయింట్ కలెక్టర్‌కు డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, జిల్లా కలెక్టరేట్ ఏ.ఓ. మల్లిఖార్జున రావు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీఓలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్‌కు పూల బొకేలు అందజేశారు. అనంతరం వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమెకు బాపట్ల మండలం తహాశీల్దార్ సలీమా షేక్, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు



బాపట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త: శక్తి యాప్ మహిళలకు ఒక శక్తివంతమైన ఆయుధం వంటిదని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు బుధవారం వారి పరిధిలోని పాఠశాలలు, కళాశాలలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్ వినియోగ విధానం, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండే విధానం, రోడ్డు భద్రతా నియమాలు, ఈవ్ టీజింగ్, మహిళా సంబంధిత చట్టాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లాలోని శక్తి బృందాలు చురుకుగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు ఒక శక్తివంతమైన ఆయుధం వంటిదని, ఇది మొబైల్‌లో ఉంటే ఒక పోలీస్ ఎల్లప్పుడూ తోడుగా ఉన్నట్లేనని, అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళల పట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని, మహిళా సంబంధిత నేరాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠిన శిక్షలు అమలయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అనేక విషయాలపై అవగాహన పొందారు. పోలీస్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థులకు అవగాహన




పిట్టలవానిపాలెం, అక్టోబర్15, ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెం లో విజేత హైస్కూల్ విద్యార్థులకు బుధవారం నాడు శక్తి మొబైల్ యాప్ ఆవశ్యకత, బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు ఇతర మహిళా సంబంధిత నేరాలపై చందోలు ఎస్సై ఎం వెంకట శివకుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో అనుకోని అపద ఎదురైతే ఏ విధంగా ఎదుర్కోవాలి, ఏ విషయాన్ని ఎవరితో పంచుకోవాలి, మొదట ఎవరికీ చెప్పాలి, పోలీసులు సహాయం ఎలా తీసుకోవాలి అనే విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల,చీరాల రామాపురం బీచ్‌లకు వచ్చే పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు




బాపట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త: బాపట్ల, చీరాల రామాపురం బీచ్ లకు వచ్చే పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండా ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బాపట్ల చీరాల రామాపురం బీచ్ ల్లో పర్యాటకులు ప్రమాదాల గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రామపురం బీచ్ లో 5గురు పర్యాటకులు ఈతకొడుతూ ప్రమాదానికి గురై మరణించారన్నారు. బాపట్ల, చీరాల, రామాపురం బీచ్ లో పర్యాటకులు భవిష్యత్తులో ప్రమాదాలు జరగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ లో సముద్ర స్నానానికి వచ్చే పర్యాటకులకు ఆడియో, వీడియోల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సముద్ర తీర ప్రాంతం వద్ద మైకుల ద్వారా అనౌన్స్మెంట్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. సముద్రంలోకి స్నానానికి వెళ్లేవారు మద్యం సేవించకుండా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించిన వారిని తనిఖీలు చేపట్టడానికి పోలీస్ సిబ్బందికి బ్రీత్ ఎనలైజర్ లను ఏర్పాటు చేస్తామన్నారు. సముద్రంలో ఈతకు వెళ్లే పర్యాటకులకు సముద్రంలో నిర్దిష్టమైన లోతు వరకు మాత్రమే వెళ్లే విధంగా వారికి సూచనలు చేయాలని ఆయన చెప్పారు. రిసార్ట్లకు వచ్చే పర్యాటకులకు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని రిసార్ట్ యాజమాన్యానికి కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా అగ్నిమాపక అధికారి వినోద్, జిల్లా అధికారులు, బాపట్ల, చీరాల రామాపురం రిసార్ట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా పార్క్, ఓడరేవు నిర్మాణం ద్వారా మత్స్య,ఆక్వా రంగం మరింత అభివృద్ధి



బాపట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త: ఆక్వా పార్క్, ఓడరేవు నిర్మాణం ద్వారా మత్స్య, ఆక్వా రంగం మరింత అభివృద్ధి కానుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం, నిజాంపట్నం మండలంలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్, ఓడరేవు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం మండలం, యామినేనివారిపాలెం లో 192.42 ఎకరాలలో ఆక్వా పార్క్ అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఆక్వా పార్క్ వలన మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. మత్స్య సంపద అభివృద్ధికి ఈ పార్క్ కేంద్రం కానుందన్నారు. ఆక్వా పార్క్ అభివృద్ధికి టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించకపోవుటకు కారణాలను, అడ్డంకులపై మేరటైన్ బోర్డు అధికారులను ఆయన ఆరా తీశారు. ఆక్వా పార్క్ అభివృద్ధి ప్రాంతంలో చిల్ల మొక్కలను తొలగించి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు టి వి వి ఎస్ యన్ కాంట్రాక్టర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పార్కు అభివృద్ధికి నిధులు మంజూరైనాయని పనులను వెంటనే ప్రారంభించి ఒక సంవత్సరంలోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.
మత్స్య శాఖ జె డి శ్రీనివాస్ నాయక్, ఉప సంచాలకులు గాలిదేవుడు, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, నిజాంపట్నం ఇన్చార్జి తహసిల్దార్ శ్రీనివాసరావు, మేరటైన్ బోర్డు డి.ఈ సూర్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



బాపట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి ని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మర్యాదపూర్వకంగా బుధవారంకలిసి పూలమొక్కను అందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో బుధవారం జిల్లా ఎస్పీ మర్యాద పూర్వకంగా కలిసారు.

## బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాలు పాటించాలి: మండల వైద్యాధికారి నేహ



కొల్లిపర, అక్టోబరు 15 ప్రభాతవార్త: బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు. మండల పరిధిలోని అన్నవరంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వలన అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామీణ ప్రజలు మెడికల్ క్యాంపును సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ జానీబేగం, ఎఎన్ఎం సునీత, డీఈవో బొమ్మ కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు విజయలక్ష్మి, మేరి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంపద ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కలిగించాలి



కొల్లిపర, అక్టోబరు 15 ప్రభాతవార్త: స్వచ్ఛ సంపద ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కలిగించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని వల్లభాపురంలో పారిశుద్ధ్య పనులను ఎంపీడీఓ పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పారిశుద్ధ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తడిచెత్త..పొడిచెత్తను తప్పనిసరిగా వేరు చేయాలన్నారు. వ్యవర్థాలను రోడ్డు ప్రక్కన కాల్చటం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రక్కన వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లో కాల్చవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువుల వాడకంతో భూసారం పెంచుతుంది

== గుంటూరు ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఏ.మనోజ్



కొల్లిపర, అక్టోబరు 15 ప్రభాతవార్త: జీవన ఎరువుల వాడకం వలన భూసారం పెంచుతుందని గుంటూరు ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఏ.మనోజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో వ్యవసాయంలో జీవన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయం దిశగా ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం రైతుల కొరకు వివిధ జీవన ఎరువులను అభివృద్ధి చేసిందని వాటిలో ముఖ్యమైనవి రైజోబియం, అజోటోబాక్టర్, పాస్ఫరస్ సొల్యూబులైజింగ్ బాక్టీరియా, పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా, అజోస్పైరిల్లం, వేమ్ మొదలూనవన్నారు. వీటిని రైతులు వినియోగించడం ద్వారా రసాయనిక ఎరువుల మోతాదుని తగ్గించుకోవచ్చన్నారు. పంట దిగుబడి పెంచటానికి, మొక్కలు బెట్టను తట్టుకునే సామర్థ్యం పొందటానికి సహాయపడతాయని వీటి ద్వారా రైతుకు కొంత వరకు సాగు ఖర్చు తగ్గించ్చుకోవచ్చని తెలియజేసారు.

## జీవవైవిధ్య పంటలు వలన చీడపీడల నివారణ



కొల్లిపర, అక్టోబరు 15 ప్రభాతవార్త: జీవవైవిధ్య పంటలు వలన చీడపీడల నివారణ కలుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి అన్నారు. బుధవారం మండలంలోని చివలూరు, శిరిపురం, అత్తోట, దావులూరు, కొల్లిపర గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ ఆధికారులు వరి పొలాల్లో పర్యటించి రైతులు గట్లపై కూరగాయల పెంపకం గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ పొలం గట్లపైన అన్ని రకాల కూరగాయ పంటలను పండిచుకోవచ్చన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం



కొల్లిపర, అక్టోబరు 15 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని అత్తోటలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మొక్కలు పెంచటం భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగపుణ్యేశ్వరరావు, ఉప సర్పంచ్ దివ్వెల ఏడుకొండలు, డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ లక్ష్మి, నాయకులు కొఠారు ఆంజనేయులు, దాసరి నర్సయ్య, వరికూటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి



కొల్లిపర, అక్టోబరు 15 ప్రభాతవార్త: పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎల్‌పీఓ స్వరూపరాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అత్తోటలో ధీమ్–5 క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు ..పంచాయతీ సిబ్బందికి స్వచ్ఛ సంపద తయారీపై అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ రోడ్ల ప్రక్కన చెత్తా చెదారం లేకుండా చూచుకోవాలన్నారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూచుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయటం వలన అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంపీడీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛ సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగపుణ్యేశ్వరరావు, ఉప సర్పంచ్ దివ్వెల ఏడుకొండలు, డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ లక్ష్మి, నాయకులు కొఠారు ఆంజనేయులు, దాసరి నర్సయ్య, వరికూటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ బాల్ నేషనల్‌కు ఎంపికైన కొల్లూరు ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు




కొల్లూరు, అక్టోబరు 15 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కొల్లూరులోని పోలీస్ స్టేషన్లో సాయంత్రం ఐదు గంటలకు స్కేటింగ్ బాల్ రాష్ట్ర స్థాయిలో ఆడి నేషనల్‌కు ఎంపికైన కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులైన గరిక రిత్విక్, మునిపల్లి పునీత్‌లను బుధవారం కొల్లూరు ఎస్సై జానకి అమరవర్ధన్ అభినందించారు. అదే విధంగా వాళ్ళ తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై జానకి అమరవర్ధన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు నేషనల్ స్థాయికి ఎంపికవటం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటారన్నారు. ఇలాంటి పోటీల్లో గెలుపొందాలంటే తల్లిదండ్రులు పాఠశాలలు సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రంట్ స్కూల్ ప్రిన్సిపల్ అనితకుమార్ రాజన్, స్కేటింగ్ కోచ్ రాకేష్, తల్లిదండ్రులు, ఎంపికైన విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించవచ్చు'

వేమూరు అక్టోబరు 14 (ప్రభాతవార్త) : మద్యం వినియోగదారులు తమ కొనుగోలు చేసిన మద్యం బాటిల్స్ అసలు నకిలీ తెలుసుకునేందుకు సురక్ష యాప్ ద్వారా తెలుసుకోవచ్చని వేమూరు ఎక్సైజ్ సిఐ రవి తెలియజేశారు. మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు సురక్ష యాప్ ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ డౌన్లోడ్ చేసుకున్నట్లయితే మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను అప్లోడ్ చేయడం ద్వారా వారు కొనుగోలు చేసిన మద్యం తెలుసుకోవచ్చునన్నారు. ఈ విధానం బీరు బాటిల్స్‌కు వర్తించదని ఆయన వివరించారు. మద్యం కొనుగోలుదారులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

## 'గ్రామాల పచ్చదనం పరిశుభ్రతకు కృషి చేయాలి'



వేమూరు అక్టోబరు 15 (ప్రభాతవార్త) : గ్రామాలలో పచ్చదనంతో కూడిన పరిశుభ్రతకు గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.రవికుమార్ తెలియజేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లకు ఉప సర్పంచ్‌లకు పరిశుభ్రతపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిస్థితి కార్యక్రమాల అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిదులను సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మన వంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షణ తరగతుల కో ఆర్డినేటర్లు శ్రీనివాసరెడ్డి, సాధిక్ ఆలీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

16-10pg9 GNT 9GNT_16-10pg9 GNT.qxd 10/16/2025 12:52 AM Page 1



# రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీ

## ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ

- తాత్కాలిక భవనాలలో ఏర్పాటు యోచన
- ఈ ఏడాది నుంచే అడ్మిషన్లకు చర్యలు
- రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు
- ప్రత్యేక అధికారుల నియామకానికి ప్రతిపాదనలు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు తెలుగు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాలు ప్రత్యేకంగా ఏర్పడనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రారంభించేందుకు ఏపీ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఉమ్మడి ఏపీలో ఏర్పాటైన ఈ రెండు విశ్వవిద్యాలయాలు హైదరా బాద్‌లో ఉన్నాయి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం గత సంవత్సరం జూన్ 2 నాటికి 10 ఏళ్ల పూర్తయినందున అవి ఏపీలో సేవలను నిలిపివేశాయి. దీంతో రాష్ట్రంలో కొత్తగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరంలో, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయాన్ని ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.




ఇందుకోసం ఏలూరు జిల్లాలో రెండుచోట్ల భూములను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. వీటిల్లో ఒకటి ఎంపిక చేయనున్నారు. భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు అంబేద్కర్ వర్సిటీని తాత్కాలికంగా ఎక్కడో, చోట ఏర్పాటు చేసి, ప్రవేశాలు నిర్వహిస్తారు. తెలుగు విశ్వవిద్యాలయానికి శ్రీశైలం, కూచిపూడి, రాజమహేంద్రవరంలో పీఠాలు ఉన్నాయి. గత ఏడాది ప్రవేశాలు నిర్వహించనందున ఇప్పుడు రెండో ఏడాది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. రాజమహేంద్రవరంలో భవనాలను ఆధునికీకరించి విశ్వవిద్యాయాల కార్యకలాపాలు ప్రారంభిస్తారు. విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రారంభ బడ్జెట్ కింద రూ.20 కోట్లు, జీత భత్యాలు, మౌలిక సదుపాయాల కల్పనకు మరో రూ.30 కోట్లు అవసరం కావొచ్చని ఇటీవల అధికారులు ప్రతిపాదించారు. ప్రస్తుతం హైదరాబాద్ వర్సిటీలో 22 విభాగాలు, 40 కోర్సులు ఉన్నాయి. వీటన్నింటినీ ఇక్కడ ప్రారంభించాలంటే 72 బోధన పోస్టులు, 115 బోధనేతర పోస్టులు అవసరమవుతాయి. మొదట డిమాండ్ ఉన్న కోర్సులను ప్రారంభిస్తారు.

### తాత్కాలిక భవనాల్లో అంబేద్కర్ వర్సిటీ:

అంబేద్కర్ విశ్వవిద్యాలయం తరఫున ఏపీలో 76 దూరవిద్య కేంద్రాలున్నాయి. డిప్లొమో, డిగ్రీ, పీజీ కోర్సుల్లో కలిపి ఏటా 16 వేల మంది వరకు ప్రవేశాలు పొందుతారు. ఫీజుల రూపంలోనే విశ్వవిద్యాలయాలకు ఏపీ నుంచి రూ.21 కోట్ల ఆదాయం వస్తోంది. ఏపీ స్టడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి జీతాల కింద ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.5.40 కోట్లు చెల్లిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా వర్సిటీ ఏర్పాటు చేస్తే బోధన 50, బోధనేతర పోస్టులు 68 వరకు అవసరమవుతాయి. అద్దె భవనంలో దీన్ని ఏర్పాటు చేసి, వీటిని నిర్వహించేందుకు రూ.63.85 కోట్లకు పైగా కావాలని ఇటీవల అధికారులు ప్రతిపాదించారు.

### ఈ ఏడాది నుంచే ప్రవేశాలు:

తెలుగు, అంబేద్కర్ వర్సిటీల్లో గత ఏడాది ఎలాంటి ప్రవేశాలు చేపట్టలేదు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు నిర్వహిస్తారు. అంబేద్కర్ సార్వత్రిక వర్సిటీ ఏపీలోని స్టడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి 10 నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. గతంలో ఏపీ నుంచి జీతాల బిల్లు పంపిస్తే విశ్వవిద్యాలయాలు ఆమోదించిన తరువాతే చెల్లింపులు చేసేవారు. ఇకపై ఈ పరిస్థితులు ఉండవంటున్నారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయించింది. తెలుగు వర్సిటీకి మునిరత్నం నాయుడు, అంబేద్కర్ వర్సిటీకి ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ విజయభాస్కర్‌ను ప్రత్యేక అధికారులుగా నియమించేందుకు ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఉన్నట్లు సమాచారం. ఈ విశ్వవిద్యాలయాల వ్యవస్థ గాడిలో పడాలంటే ప్రత్యేకాధికారులుగా వారినే నియమించాలనే ఆలోచనలో ఉన్నత విద్యాశాఖాధికారులు ఉన్నారంటున్నారు.

---



# రైల్వే స్క్వాడ్ తనిఖీలు

## ఒక్కరోజే రూ.37.06 లక్షలు వసూలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాయలసీమ రైల్వే డివిజన్‌లో టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిపై ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పండుగల సీజన్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో టిక్కెట్‌లు తీసుకోకుండా ప్రయాణిస్తున్న వారి నుండి ఒకేరోజున రికార్డు స్థాయిలో రూ.37.06 లక్షలు వసూలు చేసి సరికొత్త రికార్డును గుంతకల్లు రైల్వే డివిజన్ నెలకొల్పింది. దక్షి ణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డిసిఎం మనోజ్ ఆదేశాలమేరకు డిసిఎం శ్రీకాంత్ రెడ్డి, ఏసిఎం ధనుంజయ్ కుమార్ సింగ్ అధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్ బృందాలు మంగళవారం రైల్వే డివిజన్ వ్యాప్తంగా ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించాయి. యాత్రికులు టిక్కెట్ తీసుకోకుండా/ సరైన టిక్కెట్ లేకుండా రైళ్ళలో ప్రయాణిస్తున్న వారి నుండి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ దాడులలో మంగళవారం సాయంత్రానికి రూ.28 లక్షలు వసూలు చేయగా, నిర్ణీత గడువు అర్ధరాత్రి 12:00 గంటల సమయానికి నమోదైన మొత్తం 5,343 కేసుల నుండి మొత్తం రూ.37.06 లక్షలు వసూలు చేయడం

---



# తమ్ముని చావుచూసి ఆగిన అక్క గుండె

## - మరణంలోనూ వీడని అక్కాతమ్ముళ్ళ బంధం

**చౌడేపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అన్నింటికంటే పేగు బంధాన్ని ఉత్తమమైనది. నలుగురు ఆడపిల్లలకు ఒకడే మగబిడ్డని చిన్నతనం నుంచి తమ్ముణ్ని అల్లారు ముద్దుగా చూసిందా సోదరి... అలాంటి తమ్ముడు ఆకస్మికంగా మృతి చెందిన విషయాన్ని జీర్ణించుకోలేక పోయిందా అక్క... మృతదేహాన్ని చూసిన వెంటనే గుండె పగిలి అక్కడే ప్రాణాలు విడిచింది. ఈ విషాదకరమైన సంఘటన చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పెద్దయల్లకుంట్ల పంచాయతీ చెడుగుట్లపల్లిలో చోటు చేసుకొంది. గ్రామంలోని ఓబులప్ప, గుంటెమ్మలకు నలుగురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లడు జన్మించారు. వారిలో గంగరాజు(45) చివరి వాడు. కాగా జయమ్మ(55) అందరికంటే పెద్దావిడ. తల్లిదండ్రులు మరణించడంతో అందరి బాధ్యతలను జయమ్మ మరికొందరు అక్కాచెల్లెళ్ళు చూసుకొంటూ వచ్చారు. ముఖ్యంగా గంగరాజు అంటే చిన్నతనం నుంచి వారందరికీ మమకారం ఎక్కువగా వుండేది. ఈక్రమంలో గంగరాజు క్యాన్సర్ బారిన పడ్డాడు. వ్యాధి తీవ్రత అధికం కావడంతో మరణించాడు. దీంతో సోమల మండలం సోమాదిగుట్టపల్లిలో వున్న జయమ్మ సోదరుడి మరణవార్త విని వెంటనే అమ్మగారిళ్ళు చెడుగుట్లపల్లికి చేరుకొంది. గంగరాజు మృతదేహాన్ని చూసి రోదిస్తూ కుప్పకూలి పడిపోయింది. గుర్తించిన బంధువులు ఆమెను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మార్గమధ్యలోనే జయమ్మ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఒకే పేగును తెంచుకొని పుట్టిన బంధం చావులోనూ వీడలేదని గ్రామస్తులు, బంధువులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. కాగా జయమ్మ మృతదేహానికి సోమాదిగుట్టపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు.

---


ఉదయపూర్‌లో లేక్‌లో పర్యటిస్తున్న మంత్రి దుర్గేష్

# ఉదయపూర్‌లో మంత్రి దుర్గేష్

## - కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలా, మాన్సూన్ ప్యాలెస్ సందర్శన

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ పర్యాటక శాఖ మంత్రి మంత్రి కందుల దుర్గేష్ ఉదయపూర్‌లో పర్యటించారు. అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. సరస్సుల నగరం ఉదయపూర్ అద్భుతంగా ఉందని ప్రశంసించిన మంత్రి దుర్గేష్, ఇక్కడ పర్యాటక ప్రాంతాల్లో అవలంబిస్తున్న విధానాలు ఏపీలో అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్‌కు హాజరై, సమావేశం ముగిసిన అనంతరం ఉదయపూర్‌లోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాలను మంత్రి కందుల దుర్గేష్ దర్శించారు. ఈ సందర్భంగా బోట్‌లో వెళ్లి కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలాను సందర్శించారు. అక్కడే ఉన్న జగ్ నివాస్, జగ్ మందిర్‌లను దర్శించారు. అక్కడి కోట చారిత్రక వైభవాన్ని స్థానిక గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఉదయపూర్ మాన్సూన్ ప్యాలెస్‌ను సందర్శించి కలియ తిరిగారు. అక్కడ చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలోని అత్యంత అందమైన నగరాల్లో సరస్సుల నగరంగా పేరుగాంచిన ఉదయపూర్ ఒకటని కొనియాడారు. పెద్ద రాజభవనాలు, ప్రశాంతమైన సరస్సులు, చారిత్రక కోటలు ఇక్కడి వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ పర్యాటక పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాల్లో ఇక్కడ అవలంబిస్తున్న విధానాలు అమలు చేస్తే బాగుంటుందని అపించిందన్నారు.

---

# స్కూళ్లల్లో 23 నుంచి ఆధార్ క్యాంపులు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 30 వరకు రాష్ట్రంలోని పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు గల 8,88,923 మందితో పాటు 15 ఏళ్ల పైబడిన వారు మరో 7.6 లక్షల మంది తప్పనిసరిగా తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉందన్నారు. వారి కోసం పాఠశాలల్లో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

---

# పొట్టి శ్రీరాములు విగ్రహ నమూనాలు సిఎం పరిశీలన

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తులో నిర్మించనున్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహ నమూనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. బుధవారం సచి వాలయంలో ఏర్పాటు చేసిన ఈ నమూనాలను సీఎం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరు లో 6.8 ఎకరాల్లో ప్రభుత్వం పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి నాటికి ఈ స్మృతివనంలో 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైస్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ పారేపల్లి దూండీ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



---



# అమ్మ కమ్మనైనా పాట ఇక ఆమె నోట విన్పించదు

## - రావు బాలసరస్వతి కన్నుమూత - సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం

## - తొలి గ్రామఫోన్ రికార్డు పాడింది ఆవిడే... తొలి ప్లేబ్యాక్ సింగర్ ఆవిడే... తొలిసారిగా లలిత సంగీతాన్ని ప్రారంభించింది కూడా ఆవిడే

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** "కమ్మనైన అమ్మ పాట ఎంత ముధురమో....' ఈ గీతం విన్నప్పుడల్లా రావు బాల బాలసరస్వతి గుర్తు కొస్తారు. నిజానికి ఈ పాట అమ్మ పాడలేదు. అయినా అమ్మ పాటను తలుచుకుంటే బాలసరస్వతి(అమ్మ) గుర్తు కొస్తారు. తీవ్ర అడ్డంకులు, ఆంక్షలు నడుమ దుఃఖాన్ని దిగమింగుకుని అమ్మ పాడిన ప్రతి పాట హృదయరంజకమే. ఆల్‌ఇండియా రేడియోలో రావు బాలసరస్వతి పాడిన పాటలకున్న ప్రాచుర్యం చలనచిత్ర గీతాలకు రాలేదు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా సింగర్ రావు బాలసరస్వతి దేవి (97) బుధవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతోపాటుగా అనారోగ్యంతో ఆమె గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. 1928లో పుట్టిన ఆమె ఆరేళ్ల వయస్సు నుంచే పాటలు పాడటం మొదలు పెట్టారు. మొదటగా రేడియోలో ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగువారికి పరిచయమయ్యారు.

### గుంటూరులో బాల్యం..

మద్రాస్‌లో పుట్టిన బాల సరస్వతి, 1934 నాటికి అంటే తన ఐదవ ఏట గుంటూరుకి చేరుకున్నారు. అక్కడ వీరికి రత్న మహల్ అనే సినిమా థియేటర్ వుండేది. 1936 నాటికి ఆ థియేటర్‌ని నాటకరంగ స్థలంగా మార్చారు. అక్కడే సరస్వతి కుటుంబం పలు నాటకాలు ప్రదర్శించే వారు. ఆ నాటకాల్లో పాటల సన్నివేశాలు వచ్చినప్పుడు సరస్వతి ఆలపించే వారు. గుంటూరులోనే కర్నాటక సంగీతం సాధన చేశారు. కర్నాటక సంగీతంలో ప్రావీణ్యుడైన తండ్రి చొరవతో బొంబాయిలో హిందూస్తానీ సంగీతం కూడా నేర్చుకున్నారు. ఆరో ఏట ఒకసారి నాటకంలో పాటలు పాడుతున్న సరస్వతి గానాన్ని, హెచ్ఎంవి కంపెనీ గ్రామఫోన్‌లో రికార్డు చేసింది. ఆకాశవాణి కేంద్రాలు మద్రాసు, విజయవాడ స్టేషన్ల కోసం ప్రారంభగీతం పాడిన రికార్డు కూడా ఆమెదే. చిన్న వయసులో పాటలు పాడుతున్న ఈమెని బాల సరస్వతి అని పిలిచేవారు.

### సినిమాల్లో...

సతీ అనసూయ (1936) సినిమాలో తొలిసారి సరస్వతి పాట పాడారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ అనేక పాటలు ఆలపించారు. దాదాపు రెండువేలకి పైగా పాటలు పాడిన గొప్ప చరిత్ర ఆమెది. తెలుగులో తొలి నేపథ్య గాయని రికార్డు కూడా తనదే. భక్త ధ్రువ, ఇల్లాలు, రాధిక వంటి పలు తెలుగు చిత్రాలతో పాటు తమిళ సినిమాల్లోనూ ఆమె నటించారు.

1944 నాటికి తిరిగి మద్రాసు చేరుకున్న బాలసరస్వతికి కోలంక రాజావారితో వివాహం చేశారు. పెళ్లి తరువాత కూడా తన పాటల ప్రవాహానికి అడ్డురానని మాట ఇచ్చిన భర్త ఆ తరువాత ఆమెపై నిర్బంధం పెట్టారు. సరస్వతి పాడిన హిట్‌సాంగ్స్ గురించి ప్రస్తావిస్తూ తన ఫొటోతో ఓ పత్రికలో అచ్చయ్యింది. ఆ రోజుల్లో అది అవమానంగా భావించిన రాజావారు ఆమె ఇక పాటలు పాడకూడదని షరతు పెట్టారు. పెళ్లి తర్వాత సినిమాల్లో పాడటం మానేశారు. కానీ గొంతు సవరించుకోవడం ఆపలేదు. పుట్టింటికి వచ్చినప్పుడల్లా పాటలు పాడేవారు. ప్రసిద్ధ సంగీత దర్శకులు ఎస్. రాజేశ్వరరావుతో కలిసి ఎన్నో లలిత గీతాలు పాడారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, బసవరాజు అప్పారావు, ఆరుద్ర, ఇంద్రగంటి హనుమఛ్చాబాలాంత్రపు రజనీకాంతారావు రచించిన ఎన్నో గేయాలు రేడియోలో పాడారు. సినారె తెలుగులోకి అనువదించిన మీరాభజన్ గీతాలను ఆలపించారు. కొన్ని లలిత గీతాలను ఎంచుకుని స్వీయ సంగీత దర్శకత్వం వహించి రాధా మాధవం సీడీ విడుదల చేశారు. అలా చివరి వరకు పాడుతూనే ఉన్నారు.

ఫస్ట్ రికార్డు పాడేటప్పటికి రావు బాలసరస్వతి వయస్సు కేవలం ఆరేళ్ళు. ఆ వయసులో దక్షి ణాదిన పాడిన మొదటి గాయని సరస్వతి. ఇదొక్కటే కాదు, ఎన్నో ఘనతలు ఆమె సొంతం. తొలి గ్రామఫోన్ రికార్డు పాడింది ఆవిడే. తొలి ప్లేబ్యాక్ సింగర్ ఆవిడే. తొలిసారిగా లలిత సంగీతాన్ని ప్రారంభించింది కూడా ఆవిడే. ఇవన్నీ పదిహేనేళ్ళ వయస్సు లోపే సాధించారు.

బాలసరస్వతి మృతికి తెలుగు సినీ పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు, ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతిపట్ల తెలుగు చిత్రసీమ సంతాపం వ్యక్తం చేసింది. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నేపథ్య గాయకులు నాగూరు బాబు, ఉపద్రష్ట సునీత, గీతామాధురి, మండలి బుద్ధప్రసాద్, గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేసారు.

---

# అమరావతిలో రాజభవన్ నిర్మాణం

## రూ.212 కోట్లు మంజూరు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రాజ్‌భవన్ నిర్మాణానికి రూ.212.22 కోట్లు మంజూరుచేస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 8న జరిగిన సీఆర్డీఏ 53వ అథారిటీ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలోను ఈ అంశంపై ఆమోదం లభించింది,. గవర్నర్ రెసిడెన్స్ కాంప్లెక్స్ లో గవర్నర్ నివాస సముదాయం, సమావేశ మందిరం, గవర్నర్ కార్యాలయం, రెండు అతిథి గృహాలు, ఆరు ఆఫీసు క్వార్టర్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. రాజ్‌భవన్‌ను కుడా నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

---

# కోనసీమలో దారుణం

## ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, మడికి శివారులోని చిలకపాడు గ్రామంలో బుధవారం రాత్రి హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా సెలూన్ షాప్ నిర్వహిస్తున్న పావులూరి కామరాజు అలియాస్ చంటి (36) తన ఇద్దరు చిన్నారులను విషం తాగించి, అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చంటి భార్య నాగదేవి ఐదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటనపై అప్పటినుంచి కోర్టులో కేసు నడుస్తుండగా, ఇటీవలే రాజీ కుదిరిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైందో తెలియదు కానీ, బుధవారం రాత్రి అయిదవ తరగతి చదువుతున్న కుమారుడు అభిరామ్ (11), ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్ (8)లకు పురుగుమందు తాగించి, అనంతరం ఫ్యాన్‌కు ఉరివేసుకుని చంటి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి చంటి ఓ వీడియో రికార్డు చేసినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్. విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి.నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

---



# రైతు సంక్షేమ పాలన

## - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**విడవలూరు (నెల్లూరు), అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమ పాలన జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యూరియా కార్డుల పంపిణి కార్యక్రమానికి విడవలూరు మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి రైతులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని భరోసా యిచ్చారు. ప్రతి ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియా అందచేస్తామని హామీ యిచ్చారు. యూరియా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారి చేశారు. బ్లాక్ మార్కెట్ నియంత్రించి రైతులకు పారదర్శకంగా యూరియా అందచేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం యూరియా కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. యూరియా కొరత గురించి ప్రతిపక్షం పనికట్టుకొని దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దన్నారు.

---

# ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి ఏకగ్రీవ ఎన్నిక

**అనంతపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** మహిళా సమస్యలపై సమస్యల పోరాటాల నిర్వహించిన మహిళా నాయకురాలు సావిత్రి ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతపురానికి చెందిన సావిత్రి రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపిక కావడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం ఎంకేఎం ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా 57 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. కరువు జిల్లా అనంతపురం నుండి నూతన రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి ఎన్నికైన శుభ సందర్భంగా మహిళా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఉద్యమ అభినందనలు తెలియజేశారు.




---

# దుర్గమ్మవారి ఆలయంలో ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** దుర్గమ్మవారిని దర్శించుకోవటానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణ వెల్లివిరిసేలా చర్యలు తీసుకుంటున్నామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. బుధవారం ఆయన ఆలయ ప్రాంగణ మంతా పర్యటించారు. ఈ సందర్భంగా రాజగోపురం వద్ద వున్న ప్రథమ వైద్య కేంద్రం అభివృద్ధికి చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే యాగశాల వద్ద అన్ని రకాల పూజాదికాలు నిర్వహించడానికి తగు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే కార్తీక మాసానికి సంబంధించిన పూజలన్నీ లక్షకుంకుమార్చన సహా పూజామండపంలో నిర్వహిస్తామన్నారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టే చోటును శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్దకు మార్పు చేశామన్నారు. ప్రస్తుతం కొబ్బరికాయలు కొట్టేచోట కొంత దుర్వాసన వస్తున్నట్లు భక్తులు అసౌకర్యానికి గురవుతున్నట్లు చేసిన సూచనలప్రకారం ఈ మార్పు చేశామన్నారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం మరింత సుందరంగా తీర్చిదిద్దటానికి ఇఒ పలు సూచనలు చేశారు. మరింత ఆధ్యాత్మిక శోభలీనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి మంగపతి దంపతులు రూ.1,01,116ల విరాళాన్ని బుధవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదాలు, జ్ఞాపిక, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.



---

# ఎసిబికి పట్టుబడ్డ ఆడిటింగ్ సిబ్బంది

**అనంతపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** పెన్షనర్ నుంచి లంచం తీసు కుంటూ ఆడిటింగ్ సిబ్బంది ఎసిబికి పట్టు బడ్డారు. అనంతపురం జిల్లా పరిషత్ ప్రాంగ ణంలో ఆడిటింగ్ విభాగంలో సీనియర్ ఆడిటర్ లక్ష్మినారాయణ, అటెండర్ నూర్‌లు బుధ వారం ఎసిబి అధికారులకు పట్టు బడ్డారు. ఎసిబి డిఎస్పీ సోమన్న తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో సీనియర్ అసి స్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు మే 31న రిటైర్డ్ అయ్యారు. తన పెన్షన్ ఫైల్ జడ్పి ప్రాంగణంలోని ఆడిటింగ్ విభాగానికి చేరగా ఫైల్ క్లియర్ చేసేందుకు సీనియర్ ఆడిటర్ లక్ష్మినారాయణ రూ.10 వేలు డిమాండ్ చేశారు. తన ఆరోగ్య పరిస్థితిని వివరించినా లక్ష్మినారాయణ డబ్బు ఇస్తేనే పని జరుగు తుందంటూ డిమాండ్ చేసి చివరకు రూ.8 వేలు చెల్లించాలన్నారు. బాధితుడు లంచం ఇచ్చేందుకు ఇష్టపడక, తమను సంప్ర దించారన్నారు. మధ్యవర్తుల సమక్షంలో బుధవారం సాయంత్రం బాధితుడు శ్రీనివాసులు లక్ష్మినారాయణకు డబ్బు ఇచ్చేందుకు వెళ్లగా అటెండర్ నూర్‌కు ఇవ్వాలని సూచించాన్నారు. అటెండర్ నూర్ తీసుకుని సీనియర్ ఆడిటర్ లక్ష్మినారా యణకు అందజేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఇద్దరిని పట్టుకున్నా మన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
NIT No. EE/TW/SLM/11/2025-26, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 13.10.2025
పని వివరము : పల్నాడు జిల్లా మాచర్ల గ్రామము మరియు మండలము నందు గల బాలుర వసతి గృహము భవనము నందు మెయింటెనెన్స్/మరమ్మతులు చేపట్టుట. అంచనా విలువ : రూ.17.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 21.10.2025 సా.4.00గం.ల నుండి 04.11.2025 సా.4.00గం.ల వరకు. తదుపరి వివరములకు http://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, గిరిజన సంక్షేమము, శ్రీశైలం.
DIPR.NO. 17775/CL/ADVT/1/1/2022-23 తేది: 15.10.2025



కారు డిక్కీలో లభ్యమైన ఎర్రచందనం దుంగలు

## రూ.14 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**చిత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం చిత్తూరు-బెంగళూరు రహదారిలో కాటప్పగారిపల్లి వద్ద బుధవారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన కారు నుండి 14 లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనంను ఢీకొని అదుపు తప్పి రోడ్డు ప్రక్కన వున్న ముళ్ళ చెట్లలో దూరింది. కారులో ప్రయాణిస్తున్న దుండగులు అక్కడి నుండి పరారీ అయ్యారు. ప్రమాదం జరిగిన విషయంను స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలంకు చేరుకున్న పోలీసులు ద్విచక్రవాహనంలో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన కారును పరిశీలించిన పోలీసులకు కారు డిక్కీలో 9 ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. దీంతో ఎర్రచందనం స్మగ్లర్లు పలమనేరు వైపు నుండి చిత్తూరు వైపుకు కారులో ఎర్రచందనం దుంగలను స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కారులో పట్టుబడ్డ 9 ఎర్రచందనం దుంగల విలు 14 లక్షల రూపాయలు వుంటుందని పోలీసులు నిరారించారు. బంగారుపాళ్యం ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ రాష్ట్రానికి రావడం అభినందనీయం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.అక్టోబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ రావడం పట్ల లోకేష్, చంద్రబాబులను అభినందించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సముద్రంలో నుంచి ఒక డేటా కేబుల్ రాబోతోంది.. పదేళ్ళలోపే ఏపీ స్వరూపమే మారబోతోంది. రాష్ట్రానికి అద్భుతమైన అభివృద్ధి రాబోతోంది.. మాజీమంత్రి అమర్నాథ్ కు వీటిపై మాట్లాడే అర్హత ఉందా ? అని రవీంద్ర ప్రశ్నించారు. నవంబర్ 15న కూడా ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ విశాఖలో జరగబోతోంది. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం.. రాష్ట్రంలో అస్థిరత తీసుకు రావాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణడాన్ని మతాల మధ్య చిచ్చుగా చేయాలని చూశారని మంత్రి రవీంద్ర చెప్పుకొచ్చారు. వైఎస్సార్ సిపి నేతలు కులాల్ని మతాలని రెచ్చగొట్టాలని చూస్తున్నారని అని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. గోరంట్ల మాధవ్ కు మాట్లాడే అర్హత ఉందా? కియా మోటార్స్ ను ఏపీకి రాకుండా చేశారు. చాలా ఇండస్ట్రీస్ పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోయాయంటే గోరంట్ల మాధవ్ కారణం కాదా ? అని ఆయన ప్రశ్నించారు. బందరులో ఉన్న వైన్ షాపులన్నీ పేర్ని నాని మను షులవే..



అన్ని షాపుల ముందు డివైజ్ పెడుతున్నాం.. సామాన్యుడు కూడా ఆ డివైజ్ లలో చెక్ చేసుకోవచ్చు.. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించాలని చూస్తున్నారు.. ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తే మీ ప్రయత్నాలు సాగవు.

# పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి

### - ప్రధాని పర్యటన విజయవంతం చేయాలి : సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు 15,పభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నేతలకు ఏపీ సిఎం చంద్రబాబు సూచించారు. ఈ పర్యటనపై ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'బడుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలున్నాయి. ప్రధాని శ్రీశైలం,కర్నూలు పర్యటనలను విజయవంతం చేద్దాం. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున లాభం చేకూరుతోంది. గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు మంగళవారం ఒప్పందం చేసుకున్నాం. ఈ హబ్ రావడంలో ప్రధాని,కేంద్ర మంత్రుతల చొరవ ఉంది. గూగుల్ రావడానికి మంత్రి నారా లోకేష్ ప్రధాన పాత్ర పోషించారు. అధికారం లోకి రాగానే గూగుల్ ప్రతినిథులను సంప్రదించారు.15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. దేశం లోనే ఇది అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. వారి తప్పులను సరిచేయడానికే చాలా సమయం పట్టింది. యోగాంధ్ర,అమరావతి రీస్టార్ట్ కార్యక్రమాలను విజయవంతం చేశాం.ఇప్పుడు ప్రధాని మోడీ పాల్గొనే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' విజయవంతం చేద్దాం. రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం. గత పాలకులు సీమ లోని సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తిరుపతి,శ్రీశైలం,గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. హెల్తీ,వెల్తీ,హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలి' అని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలనాపరంగా అనేక తప్పులు చేశారని వాటిని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల రోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని, సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పని చేయాలని పిలుపునిచ్చారు.ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు దిల్లీలో మంగళవారం ఆ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు.

## కాపు, బలిజ, తెలగ కులాల విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా

### - కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

**సచివాలయం,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** విదేశీ విద్యాపథకం కింద అరు హై ఉన్నత విద్య అభ్యసించేందుకు విదేశాలకు వెళ్ళి కాపు,బలిజ,తెలగ,ఒంటరి కులాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ని కలసి తమ సమస్యను వివరించారు.అనంతరం చైర్మన్‌తో వారు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన తమ పిల్లలకు విడుదల చేయాల్సిన విదేశీ విద్య ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని,తమ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బకాయి నిధులను విడుదల చేయాల్సిందిగా చైర్మన్‌కి అర్జీలు అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తా_నన్నారు.

## ఆలయాన్ని దేవాదాయశాఖ అధీనంలోకి తీసుకోవాలి

### - తిరుపతిలో ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం వివాదం

**తిరుపతి,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతునిపై విశ్వాసం..బలమైన ఆకాంక్షతో తిరుపతి నగరంలోని ఏఐఆర్ బైపాస్‌మార్గంలో దూరదర్శన్‌కేంద్రం సమీపంలో గతంలో నిర్మించిన లక్ష్మీపద్మావతిసమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ ,టిటిడి ఆధీనంలోకి తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఇటీవల ఈ ఆలయం జీర్ణోద్ధారణ,కుంభాభిషేకం కార్యక్రమం చేపడుతున్నందున ఆలయంపై పలువురు రాద్ధాంతం చేయడంతో బుధవారం సాయంత్రం జనసేనపార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, కిశోర్‌తో కలసి ఆలయాన్ని సందర్శించారు. 2016వ సంవత్సరంలో అర్బన్ తాశీల్దార్‌గా పనిచేసిన అధికారి దేవునిపై భక్తి విశ్వాసాలతో ప్రభుత్వస్థలంలో ఆలయాన్ని నిర్మించారు. ఆ ఆలయాన్ని ఇప్పుడు జీర్ణోద్ధారణ పనులు జరుగుతున్నాయి. వివాదాస్పదంగా మారడంతో వస్తున్న విమర్శలతో ఆలయాన్ని సందర్శించారు. అక్కడ అర్చకులతో మాట్లాడి ఆలయం చాలా అద్భుతంగా నిర్మించారని, తాశీల్దార్‌గా ఎవరు బాధ్యతలు చేపడితే వాళ్ళే ఆలయ నిర్వహణ చూస్తారన్నారు. అయితే హిందూయేతరులు వస్తే ఆలయం పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై టిటిడికిగానీ, దేవాదాయశాఖగానీ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించనున్నామన్నారు. అంతేగాక సిఎం,డిసిఎం దృష్టికి తీసుకెళ్ళి శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులు, హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయాన్ని నిర్వహించేలా చూడాలని కోరుతామని కిరన్‌రాయల్ తెలిపారు. ఆలయ నిర్వహణ వ్యక్తుల కన్నా భక్తులకే ప్రాధాన్యత అన్నారు.



## సీమ రైల్వేలో మరో రెండు సెక్షన్‌లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 15, ప్రభాత వార్త:** రైల్వే మంత్రిత్వశాఖ ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన ఆటోమేటిక్ సిగ్నల్ (ఎ బి ఎస్) వ్యవస్థను రాయలసీమలోని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మరో రెండు కీలక సెక్షన్ లలో తెచ్చేందుకు సంబంధిత ఉన్నతాధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సుమారు 750 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 536.57 కిలోమీటర్ల రైలుమార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. భద్రత,సమయపాలనలను మెరుగు పరిచే చర్యల్లో భాగంగా భారతీయ రైల్వేలోనే అత్యధిక కిలోమీటర్లను ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దక్షి ణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈరైళ్ళ నిర్వహణలో ఎలాంటి అవరోధం,ఆలస్యం కలుగకుండా ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు (అప్ అండ్ డౌన్) రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుంతకల్లు డివిజన్ లో రేణిగుంటగుంతకల్లువాడి మార్గంలో పనులను ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా చెన్నైముంబైచెన్నై ప్రధాన రైలు మార్గంలోని వాడిగుంతకల్లువాడి సెక్షన్, సైదాపూర్‌లింగేరియాద్గీర్ సెక్షన్ లో 23.4 కిలోమీటర్ కిలోమీటర్లలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానుంది. ఇందుకు సంబంధించిన నాన్‌ఇంటర్లాంకింగ్ సాంకేతిక పనులను బుధవారం చేపట్టి అదేరోజు పూర్తిచేసి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.తద్వారా రైళ్ళనిర్వహణకు ఎలాంటి అంతరాయం లేకుండా రైళ్ళను సమర్థవంతంగా నడిపేందుకు మార్గంసుగమం అయింది.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి హఠాత్తుగా మృతి



**మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా) అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఎర్ర సామంతవలస గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి తాడంగి చిన్నారి బుధవారం ఉదయం మృతి చెందాడు. బాలుడికి అనారోగ్యంగా ఉందని పాఠశాల సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబరలో వైద్యం చేయించి పనసభద్ర పంచాయతీ మూలవలస గ్రామానికి చెందిన తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఇంటికి పంపించేశారు. తల్లిదండ్రులు పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి విజయనగరం ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తుండగా విద్యార్థి మృతి చెందాడు. బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు తాడంగి ముదిరి తల్లి కాంతమ్మ మృతదేహం వద్ద రోధించారు. విద్యార్థి మరణంతో మూలవలస గ్రామం విషాదఛాయలు అలుముకున్నాయి.



## ఆర్మీ మేజర్‌కు నివాళులర్పించిన గుంటూరు కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** రాజస్థాన్‌లోని సైనిక స్థావరంలో యుద్ధ విన్యాసాలు చేస్తు గుంటూరు సంగడిగుంటకు చెందిన తేజ్ భరద్వాజ్ మరణించారు.ఈ సందర్భంగా బుధవారం మేజర్ భరద్వాజ్ అంత్యక్రియలు పూర్తి అధికార లాంఛనాలతో జరిగాయి.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పుష్పగుచ్చం సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అంత్యక్రియల్లో జిల్లా కలెక్టర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్,గళ్ళా మాధవి,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

### డిజిపి హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరిక

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్టకు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తే డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తీవ్రంగా స్పందిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసారు.ఈ మేరకు డీజీపీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా... సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తున్న కొంతమందిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించుకోవాలి. మతం, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యం అని డీజీపీ స్పష్టం చేశారు. అటువంటి పోస్టులు పెట్టిన వారిని గుర్తించి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. తప్పుడు వార్తలు దుష్ప్రచారం చేసినా కూడా అది నేరమేనని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా పోస్టుల ద్వారా సమాజంలో ఉద్రిక్తతలు రేపే ప్రయత్నం చేసే వారిపై పలు సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలిపారు.

## పొగాకు కంపెనీల ఆఫర్లకు దూరంగా ఉండాలి: వైద్య, ఆరోగ్యశాఖ

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ శాఖలకు వైద్య ఆరోగ్య శాఖ పిలుపు పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీల చిహ్నాలు, ప్రచారం ప్రభుత్వ శాఖల్లో లేకుండా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది. సదరు సంస్థ భాగస్వామ్యంతో క్రీడలు కానీ, సాంస్కృతిక, ఇతర ఎటువంటి కార్యకలాపాలను నిర్వహించొద్దని స్పష్టంచేసింది. పొగాకు వాడకం తగ్గింపు చర్యల్లో భాగంగా పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీలతో స్పాన్సర్ షిప్, ఒప్పందాలు చేసుకోకూడదని, ఇతర నియంత్రణ చర్యలు పాటించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేసింది. వీటిపై ప్రభుత్వ శాఖల అధికారులకు అవగాహన కల్పించే నిమిత్తం విజయవాడలో బుధవారం ప్రత్యేక కార్యశాలను(వర్క్ షాప్‌ను) వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించింది. విజయవాడలోని బెంజి సర్కిల్లోని ఓ హోటలులో జరిగిన ఈ కార్యశాలకు పోలీసు, పంచాయతీ రాజ్, పర్యాటక, మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ, పాఠశాల, ఇంటర్, కళాశాల, సాంకేతిక విద్య శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ ఓ) రూపొందించిన ఎఫ్ సీటీసీ (ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ అన్ టూబాకో కంట్రోల్) ఆర్టికల్ 5.3 అమలు గురించి ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న వైటల్ స్ట్రాటజీస్ సంస్థ ముఖ్య ప్రతినిధులు డాక్టర్ అమిత్ యాదవ్ ఉన్నారు.

## విజయవాడ మెట్రో రైల్ టెండర్ల గడువు పెంపు

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మెట్రో ప్రాజెక్టులో రూ.4,150 కోట్ల సివిల్ పనులకు సంబంధించి టెండర్లు వేసేందుకు మరోసారి గడువు పొడిగించారు. వివిధ సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తిపై ఈ నెల 24 వరకు గడువు పెంచాలమని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి తెలిపారు. 'మెట్రో రైల్ ప్రాజెక్ట్ పనుల కోసం ముందు నిర్ణయించిన ప్రకారం మంగళవారం బిడ్లు తెరవాలి. ఎక్కువ సంస్థలు టెండర్లు వేయడం ద్వారా పోటీ పెరుగుతుందన్న ఉద్దేశ్యంతో గడువు మరో 10 రోజులు పెంచాం'అని ఎండీ వివరించారు. మెట్రో రైల్ పనులకు సంబంధించి టెండర్ల గడువు పెంచడం ఇది రెండో సారి. మొదటి టెండర్ నోటిఫికేషన్ ప్రకారం గత నెల 18న బిడ్లు తెరవాలి. గుత్తగా కాకుండా పనులు విడదీసి టెండర్లు పిలవాలన్న సంస్థల వినతి.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో విద్యావల్లభతీర్థస్వామి



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి కణియూరుమఠం పీఠాధిపతి విద్యావల్లభతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావు, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికిచేరుకున్న విద్యావల్లభతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ సింఘాల్ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 22నుండి కపిలతీర్థంలో కార్తీకమాస పూజలు



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరు పతి లోని శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో 22వతేదీ నుండి నవంబర్ 20వతేదీ వరకు నెలరోజులు కార్తీకమాస విశేష పూజ మహోత్సవాలు జరగనున్నాయి. 22వతేదీ హోమమహోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 22,23తేదీల్లో గణపతిహోమం, 24న సుబ్రమణ్యస్వామి హోమం, 27న దక్షిణామూర్తిస్వామి హోమం, 28న నవగ్రహహోమం, 29న కాలభైరవస్వామి హోమం, 30న కామాక్షి అమ్మవారి హోమం ఇలా నవంబర్ 20వతేదీ వరకు పలు రకాల హోమాలు నిర్వహిస్తారు. నవంబర్ 20వతేదీ చండికేశ్వరస్వామి హోమం,

త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం ఉంటాయి. 500 రూపాయలు చెల్లించి గృహస్థభక్తులు ఒకరోజు హోమంలో పాల్గొనవచ్చునని టిటిడి తెలిపింది. గృహస్థులకు ఒక ఉత్తరీయం, ఒక రవిక, అన్నప్రసాదం అందజేస్తారు. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరుకావాలి. కార్తీకమాస హోమమహోత్సవాలకు విశేష ఆదరణ ఉంటుంది.

## అందరికి శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం తమిళనాడు రాష్ట్ర ఎమ్మెల్యేలు కె.రాధాకృష్ణన్, కదంబూరురాజు, ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, పుదుచ్చేరి ప్రభుత్వ విఫ్ ఆర్ముగం వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుని దర్శనంతో అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో తప్పిపోయిన మహిళ

### - కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో వెలుగులోకి



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం గతనెలలో తిరుమలకు వచ్చిన ఓ భక్తబృందంలో ఓ మహిళ తప్పిపోయిన ఉదంతం ఆలస్యంగా కుటుంబసభ్యులు ఫిర్యాదుతో వెలుగుచూసింది. తిరుమల వన్‌టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్,ఏఎస్ఐ మోహన్‌నాయుడు వివరాలు తెలిపారు. అన్నమయ్యజిల్లా టి.సుండుపల్లిమండలం మదిలేడుకు చెందిన బుక్కే సోమ లమ్మ('59)భర్తతో కలసి గతనెల 2వతేదీ తిరుమలకు వచ్చారు. పదిరోజులు తిరుమలలోనే ఉండి సెప్టెంబర్ 12వతేదీ శ్రీవారి దర్శనం చేసుకున్నారు. అదేరోజు సాయంత్రం 4గంటలకు లడ్డూకౌంటర్‌కెళ్ళే మార్గంలో అధిక రద్దీతో ఆమె తప్పిపోయింది. తిరుమల అంతటా తిరుపతిలో వెదికినా ఆచూకీ తెలియలేదు. ఆ తరువాత కుటుంబంతో కలసి స్వగ్రామం వెళ్లారు. బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్ళలో వెదికినా ఫలితం లేకపోయింది.ఇప్పటివరకుఆమె ఆచూకీ తెలియలేకపోవడంతో బుధవారం తిరుమలకు చేరుకుని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. మహిళ ఆచూకీతెలిస్తే 0877-2289027,9440796769, 9440796771 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతి, ఒకరికి గాయాలు

**కలిగిరి (నెల్లూరు), అక్టోబర్ 15, ప్రభాతవార్త :** కలిగిరి మండలం తెల్లపాడు క్రాస్‌రోడ్డువద్ద, కొండాపురం కలిగిరి రోడ్డుపై బుదవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకేకుటుంబానికి చెందిన నలుగురిలో ,ముగ్గురు మృతి చెందగా ఓబాలిక గాయాలతో బయట పడింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు కథనం మేరకు కలిగిరి మండలం తూర్పు దూబగుంటకు చెందిన చవలమూడి బాబు కుటుంబసబ్యులు పనిమీద కలిగిరివచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కలిగిరినుండి మృతుడుకుటుబం దూబగుంటకు బార్య ఇద్దరు పిల్లలతో బైక్‌పై వెళ్తుండగా మార్గమద్యంలో రోడ్డుప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న బోర్లు వేసే లారీని తప్పించే ప్రకమంలో రోడ్డుకిందకు దిగారని, బైక్‌ను అదుపుచేసుకోలేక రోడ్డుపై పడడంతో ఎదురుగా వస్తున్న లారీ వీరిపైకి ఎక్కింది. ఈ ప్రమాదంలో మృతుడు చవలమూడి బాబు(27) మమత(22)కూతురు చవలమూడిదుగ్గి(10) మృతిచెందగా మరోకూతురు మేఘన గాయాలతో బయటపడింది. గాయాలపాలైన బాలికను వైద్య నిమిత్తం వింజమూరు, మెరుగైన వైద్యంకోసం ఆత్మకూరు తరలించారు. బోర్లువేసే లారీ ఎదురుగా రావడంతో లారీని తప్పించే క్రమంలో రోడ్డుకిందకు బైక్ దిగిందని ఆక్రమంలోనే బైక్‌పైనుండి మృతుడు, బార్యఇద్దరు పిల్లలు రోడ్డుమీద పడ్డారు. ఎదురుగా వస్తున్నలారీ కిందపడ్డవారిపైకి దూసుకెళ్లడంతో ముగ్గురు చనిపోగా ఒక బాలికమాత్రం గాయాలతో బయట పడింది. కేసునమోదుచేసి ప్రమాదానికి కారణమైన లారీని అదుపులోకి తీసుకున్నామనిఉదయగిరి సిఐ వెంకట్రావు తెలిపారు.కాగా మృతుడు బేల్దారి పని చేసుకుంటూాయ మహబూబ్‌నగర్‌లో ఉన్నాడని గ్రామంలో బందువుల వివాహానికి హాజరయ్యేందుకు దుబగుంటకు వచ్చిన వీరు కలిగిరికి పనిమీద వచ్చితిరుగు ప్రయాణంలో మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం జరగడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.ఒకేకుటుం బానికి చెందిన ముగ్గురు చనిపోవడం, ఓబాలికమాత్రం గాయాలతో పయటపడింది. ఈవార్త తెలిసిన కుటుంబ సభ్యులు బోరునవిలపిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో రోడ్డుపనులు జరుగుతున్నాయి. ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయిబైక్‌ను కంట్రోలు చేసుకోలేక రోడ్డుపైన పడడంతో ఈ ప్రమాదం సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

## రాష్ట్రంలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా

**విజయవాడ, అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా పడింది. సీఎస్ విజయానంద్, విద్యుత్ సీఎండీలో నిన్న విద్యుత్ సంఘాల నేతలు చర్చలో పాల్గొన్నారు. కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, మరికొన్ని పెండింగ్లో ఉన్నాయని జేఏసీ నేత కృష్ణయ్య తెలిపారు. ప్రధాని మోదీ పర్యటన కారణంగా సమ్మెను రెండు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి చర్చలకు హాజరై, ఆ తర్వాత సమ్మెపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## జనావాసాల మధ్యకు కొండచిలువ



తాడేపల్లి,అక్టోబర్ 15,ప్రభాతవార్త : కొండ చిలువ రాకతో ఆ ప్రాంతంలో ఉన్న వారంతా ఒక్కసారిగా భయాందోళనకు గురైయ్యారు.ఉండవల్లి సెంటర్ స్మశానం వద్ద కొండ చిలువ కలకలం.7అడుగుల కొండ చిలువ రావడంతో చంపిన స్థానికులు.ఇంత పెద్దకొండ చిలువ నివాస ప్రాంతాల్లోకి రావడంతో ఏ క్షణంలో ఇంకేం వస్తాయో అంటూ బిక్కుబిక్కుమంటున్న స్థానికులు.వెంటనే అటవీశాఖ అధికారులు కొండ ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు.

## ఉండవల్లి సెంటర్‌లో ఓట్ల చోరిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

తాడేపల్లి,అక్టోబర్ 15,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఏపి రాష్ట్ర



అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఆదేశాలతో బుధవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి సెంటర్లో కాంగ్రెస్‌పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ ఆధ్వర్యంలో ఓటు చోరిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రజలనుండి సంతకాలు సేకరించారు.ముందుగా ఉండవల్లి సెంటర్లో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిషాప్‌కు వెళ్ళి ఓట్ల చోరిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంతకాలు సేకరించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ షేక్ సలీం పాల్గొని మాట్లాడుతూ ఓటుచోరీని అరికట్టాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 15నుంచి అక్టోబర్ 15వరకు మంగళగిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఓటు చోరిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాపు సాధికారక చైర్మన్ రెమిడిశెట్టి హనుమంతరావు,మంగళగిరి మండల అధ్యక్షులు కొప్పాకుల కృష్ణ చౌదరి,తాడేపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ ముని,జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సమర్పణ కుమార్,చినకాకాని గ్రామ అధ్యక్షులు దేవినేని శ్రీరామ్ మూర్తి,జాకీన్ రెడ్డి,షేక్ నాగూర్,షేక్ ఆలీ బేక్,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దివ్యాంగులకు కృత్రిమ చేతులు పంపిణీ

మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త: మంగళగిరి వీటిజెఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరము అనే పేరుతో ఈనెల 14 నుండి 17 వరకు జరుగుతున్న నాలుగో విడత దివ్యాంగులకు కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన బుధవారం 32 మంది



దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రోటరీ ఇంటర్నేషనల్ 3150 ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జాస్తి రంగారావు హాజరై దివ్యాంగులకు కృత్రిమ చేతులను పంపిణీ చేశారు. అనంతరం రంగారావు మాట్లాడారు. దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ చేయాలని రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి సంకల్పం ఎంతో అభినందనీయమన్నారు. దివ్యాంగులు వారి జీవితంలో ఎదుర్కొంటున్న చేదు అనుభవాలను వెల్లడిస్తుంటే మనసు చలించిపోతుందన్నారు. దివ్యాంగులకు కృత్రిమ చేతులు అమర్చిన తర్వాత వారి కళ్ళల్లో ఆనందం చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ 3150 డిస్ట్రిక్ట్ చైర్, ఆర్టిఫిషియల్ లింబ్స్ డీ సాంబశివరావు, అవార్డు కమిటీ చైర్మన్ డాక్టర్ పి విష్ణు బాబు, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ట్రెజరర్ కేవీఎస్ ప్రకాశరావు, ప్రాజెక్టు చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, రోటరీ ప్రతినిధులు రేవంత్ కుమార్, అందే మురళీ మోహనరావు, వడ్లమూడి శ్రీనివాసరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, చనుమోలు గోపాల్, కావరౌతు సుందరయ్య, అవ్వారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' పాలనతోనే అభివృద్ధి సాధ్యం'


మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త: తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకు పోతోందని పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నే చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం సాయంత్రం




మంగళగిరి లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అంతా అరాచకమే రాజ్యమేలిందని విమర్శించారు. ఆయనకు అమ్మ అన్నా, అమరావతి అన్నా ఇష్టం వుండదని అన్నారు. జగన్ కు అక్రమాస్తులు అన్నా, ఆస్తులను కూడబెట్టడం అన్నా ఇష్టం అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సంతోషంతో ధైర్యంగా జీవిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలైన పెన్షన్ల పంపిణీ, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు వంటి తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని తెలిపారు. అమరావతి, విశాఖపట్టణం, తిరుపతి, అనంతపురం నగరాలను కూటమి ప్రభుత్వం సమానంగా అభివృద్ధి చేస్తోందని తెలిపారు. టిడిపి నాయకులు బోయపాటి రమేష్ మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డికి 5 సంవత్సరాలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు అభివృద్ధిలో వెనక్కు తీసుకు పోయారని, రాష్ట్రం అప్పుల పాలైందని, 5 ఏళ్ళు సైకో పరిపాలన చూసామని, ప్రశ్నిస్తే అరెస్టు చేయించే వారని అన్నారు. కూటమి ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.
తెలుగుదేశం పార్టీ పెదవడ్లపూడి గ్రామ సీనియర్ నాయకులు అన్నే నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: తమపై ఉంచిన కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వర్తించి



దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులు స్పష్టం చేశారు. దేవాదాయధర్మాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ధర్మకర్తల మండలిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు బుధవారం సాయంత్రం సాక్షి భావదేవుని సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం సభ్యులుగా సంతకాలు చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా ఏర్పాటు చేసేందుకు, దేవాలయం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా అనువంశిక ధర్మకర్త రాజావాసిరెడ్డి సుధా స్వరూప్ ఈ నెల 13వ తేదీన బాధ్యతలు స్వీకరించిన సంగతి పాఠకులకు విధితమే, మిగిలిన సభ్యులు అయిన పరాశరం రంగవల్లి, శిఖాకొల్లి గుర్నాధరావు, ఆకురాతి అనూరాధ, ధరణికోట పద్మావతి, ఊటుకూరి బాజి శిరీష, సింహాద్రి వెంకటలక్ష్మి, ఎక్స్ అఫిషియో సభ్యులు పొన్నూరు బాలగంగాధర తిలక్ ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవం

పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే తప్పని సరిగా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ రకాల అనారోగ్యాలపై ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు ప్రతి సంవత్సరం అక్టోబరు 15వ తేదీన వినూత్నంగా ప్రపంచ చేతుల పరిశుభ్రతా దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే ప్రధానోద్దేశంగా ఈ కార్యక్రమం సాగుతుందన్నారు. మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆర్పీలు, మెప్మా సిబ్బంది హ్యాండ్ వాషింగ్ హీరో అవ్వండి అనే థీముతో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఇ వెంకయ్య, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, మునిసిపల్ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, టిడిపి అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం

మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : అన్ని రంగాల్లో ఏపీ నెం.గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష ్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ ్మ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ్మ ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్



షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్ కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 201924 మధ్య రోజులు గుర్తుకువచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్ ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స కవేటర్స్ ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్ల అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసే వారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎకో సిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చా. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయా, నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నా. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను.
2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని నన్ను చాలా మంది కోరారు. అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పా. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరా. ఏకంగా నన్ను 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపించారు. ఈ రోజు సీఎం గారు, డిప్యూటీ సీఎం గారు, సహచర మంత్రులను కలిసి మంగళగిరి పని అంటే కాదు అని చెప్పేవారే లేరు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఇది బుల్డోజర్ ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ను మంగళగిరిలో ఏర్పాటుచేస్తాం. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తాను. గూగుల్ ఎంత ముఖ్యమో డీలర్ షిప్ కూడా నాకు అంతే ముఖ్యం.

### ..గూగుల్‌తో పాటు డీలర్ షిప్ లు కూడా ముఖ్యమే..

డీలర్ షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్ కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబు గారిని చూసే నేను ఇది నేర్చుకున్నా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్ షిప్ ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకో సిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్ షిప్ లను కూడా మంగళగిరి ఏర్పాటుచేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నా. లక్ష్మీ ్మ గ్రూప్ ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను.

## ఘనంగా కలాం జయంతి వేడుకలు



మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం సందర్భంగా మంగళగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వైసిపి నియోజవర్గ సమన్వయకర్తరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుడు హనుమంతరావులు మీడియాతో మాట్లాడుతూ. భారతదేశ చరిత్రను మార్చిన వ్యక్తి అబ్దుల్ కలాం దేశానికి ఆయన చేసిన మంచి పనులను స్ఫూర్తిగా తీసుకొని యువకులందరూ ఆయనను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు .ఓ నిరుపేద కుటుంబం నుండి వచ్చి దేశం గౌరవించేలా ఆయన చేసిన పనులు మరువలేని అన్నారు.ప్రపంచ దేశాలకు భారతదేశ విలువలను చాటి చెప్పిన మహోన్నతవ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. మహానుభావుడు అడుగుజాడల్లో అందరూ నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ యాదవ్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు పచ్చల రత్నకుమారి, జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకే సునీత, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17శాతం కంటే ఎక్కువ తేమ లేకుండా చూడాలి



పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. మండల పరిధిలోని ములుకుదురు, చింతలపూడి, మునిపల్లె, వెల్లలూరు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. గోతాలు, రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ప్రభుత్వం రూ.1792(75కిలోల బస్తాకు) ప్రకటించిందన్నారు. రైతులు తేమ శాతం 17కంటే ఎక్కువ లేకుండా ఆరబెట్టుకొని తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ధ్యేయంగా కూటమి ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఇనగంటి శ్రీకాంత్, జీడిసిఎంఎస్ ప్రతినిధులు కొల్లి ప్రసాదరావు, జి.రవిబాబు, వ్యవసాయ సహాయకులు సిహెచ్ భానురేఖ, పి.దుర్గా, సుప్రజ, ఎ.భావన, ఎంపీఈఓ ఎస్.సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## కలామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: శాస్త్రవేత్త, భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. అబ్దుల్ కలాం చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకొన్నారు. నేటి విద్యార్థులు అబ్దుల్ కలాం చెప్పినట్లుగా కలలు కనండి...కలలు సాకారం అయ్యే వరకు విశ్రమించవద్దని చెప్పిన మాటలను గుర్తుంచుకోవాలన్నారు. పేదరికం ఉన్నత పదవులు అలంకరించేందుకు అడ్డుకాదని నిరూపించిన ఘనుడు అబ్దుల్ కలాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, షేక్ బాబ్జి, మగ్బుల్‌బేగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి

పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: మండల పరిధిలోని మాచవరం పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి, ప్రపంచ విద్యార్థి దినోత్సవం సందర్భంగా జరిగిన




కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దూపం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి దూపం రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. చదువు ద్వారానే అసమానతలు తొలగిపోతాయన్నారు. ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం నేర్పించాలన్నారు.చిన్న తరగతుల్లోనే వ్రాయడం, చదవడం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలు మారుతీదేవి మండల విద్యాశాఖాధికారికి పాఠశాల పూర్తి వివరాలను తెలియజేశారు.

## సీపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు

పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: ఛాతి నొప్పి వచ్చిన సమయంలో సీపిఆర్ అందించడం ద్వారా సంబంధిత వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చని డాక్టర్ వంశీ సూచించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం సీపిఆర్(కార్డియోపల్మనరీ రిససిటేషన్) అవగాహన, శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గుండె ఆగిపోయిన సందర్భంలో




సిపిఆర్ ఎంతో కీలకమైందన్నారు. సరైన సమయంలో సీపిఆర్ అందించడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. ముఖ్యంగా సాధారణ ప్రజలు ఈ నైపుణ్యాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. శిబిరంలో ఆరోగ్య నిపుణులు, శిక్షకులు సీపిఆర్ యొక్క ప్రాథమిక పద్ధతులను, ఛాతి కుదింపులు, కృత్రిమ శ్వాస అందించే విధానాన్ని డమ్మీలపై ఆచరణాత్మకంగా నేర్పించారు. అత్యవసర సమయాల్లో ప్రాతమిక చికిత్స అందించడంపై అవగాహన కల్పించడం, తద్వారా పౌరుల భద్రతను పెంపొందించడం ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, రోటరీక్లబ్ సభ్యులు నన్నపనేని బాలకృష్ణ, పాములపాటి రవీంద్రనాథ్ తదితరులున్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి

తెనాలి టౌన్ అక్టోబర్ 15 (ప్రభాతవార్త):మాజీ రాష్ట్రపతి,ప్రముఖ అణు శాస్త్రవేత్త,దివంగత డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను,పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



అనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దుస్ మాట్లాడుతూ,మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పిలువబడిన ఏకైక వ్యక్తి డా.ఏపీజే అబ్దుల్ కలాం అని, పద్మభూషణ్,పద్మ విభూషణ్,భారతరత్న గా అవార్డులు అందుకోవడంలో అబ్దుల్ కలాం కృషి ఎనలేనిదని,ఐక్యరాజ్య సమితి ఆయన జన్మదినాన్ని ప్రపంచ విద్యాదినంగా పేర్కొనడం ముదావహమని ,ఆయన గొప్ప సైన్సిస్ట్ భారత కీర్తిని అగ్రశిఖరానికి చేర్చారని కొనియాడారు.ఈకార్యక్రమంలో జొన్నాదుల మహేష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహిద్దీన్,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని,జిలానీ ఖాన్,రబ్బానీ, షంషుద్దీన్,సిల్వర్ జిలానీ,ఇర్ఫాన్,ఫణిదపు దుర్గ,మల్లవరపు విజయ్,వసంతం అశోక వర్ధన,ముళ్ళపూడి వెంకట్,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, దొప్పలపూడి శ్యామ్,పూర్ణ, కుదరవల్లి శ్రీను,శ్రీరాం సుభాష్ బాబు, పాల్గొన్నారు

## అనాధశవానికి శ్రీ శివలింగేశ్వర సేవాసమితి అంత్యక్రియలు

తెనాలి టౌన్ అక్టోబర్ 15 (ప్రభాతవార్త): రైలు ప్రమాదంలో మృతి చెందిన అనాధ శవానికి శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.గత పది రోజుల క్రితం రేవేంద్రపాడు పెదవడ్లపూడి మధ్య రైల్వే ట్రాక్ పై మృతిచెందిన అనాధ శవాన్ని రైల్వే పోలీసులు తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల నందు భద్రపరిచి విచారించగా,మృతునికి బంధువులు ఎవరు లేరని అనాధశవంగా గుర్తించి, అంత్యక్రియల నిమిత్తం పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవాసమితి



అధ్యక్షులు కుర్రా శ్రీనుకి తెలుపగా,సేవాసమితి సభ్యుల సహకారంతో బుర్రిపాలెం రోడ్డులోని మహాప్రస్థానం స్మశాన వాటికలో సంప్రదాయ పద్ధతిలో ఖననం చేసి అంత్యక్రియలు నిర్వహించారు.అనంతరం సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాలుగా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అనాధలుగా నిస్సహాయులుగా మరణించిన వారికి శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి ఆధ్వర్యంలో దహన సంస్కారాలు,ఖననం చేయడం జరుగుతుందని,అదేవిధంగా నేడు ఈ నిస్సహాయ వృద్ధునికి దహన సంస్కారాలు చేయటం జరిగిందని,అంతేకాకుండా దహనసంస్కారాలు చేసిన అస్తికలను తీసుకుని, కాశీలోని పవిత్ర గంగానదిలో నిమజ్జనం చేసి తదుపరి పిండప్రధానం చేయటం జరుగుతుందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లెల వాసు, ఆవులమంద ప్రసాద్, పోతురాజు, శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ ఏర్పాట్లపై ఆర్డీఓ కార్యాలయంలో సమీక్ష:

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 15 (ప్రభాతవార్త):రానున్న దీపావళి పండుగ సందర్భంగా తెనాలి



పట్టణం మరియు డివిజన్ పరిధిలో ఏర్పాట్లు,తీసుకోవాల్సిన జాగ్రతల గురించి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో, ఇంచార్జి సబ్ కలెక్టర్ లక్ష్మీ ్మ కుమారి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్, ఫైర్ ఆఫీసర్లు,పోలీస్ అధికార్లు, పాల్గొన్నారు.బాణాసంచా దుకాణాలకి కావలసిన అనుమతులు,స్టాల్స్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని విభాగాల వారు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు సంతోషంగా పండుగ జరుపుకునేలా చూడాలన్నారు.దుకాణాల ఏర్పాటుకు అనుమతులకు గడువు నేటితో ముగుస్తుందని, లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన వ్యాపారులకు మాత్రమే స్టాల్స్ నిర్వహించుకోవాలని, అనుమతి లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రౌడీషీటర్లపై నిరంతర నిఘా: ఎస్పీ వకుల్ జిందాల్

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 15 (ప్రభాతవార్త): రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంటుందని, జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన ఆయన,డిఎస్పి,సీఐ లతో పెండింగ్ కేసుల గురించి చర్చించి,రికార్డులను పరిశీలించారు. అలాగే పట్టణంలోని రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందని,అసాంఘిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించేది లేదని, అంతేకాకుండా ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. అలాగే చెంచుపేటలో



మంగళవారం జరిగిన హత్య గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు నిందితుడిని సాధ్యమైనంత త్వరగా పట్టుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా మహిళలకోసం జిల్లావ్యాప్తంగా "శక్తి"టీంను ఏర్పాటుచేశామని ఇవి సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో గంజాయి,రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేసేందుకు కృషి చేస్తున్నామని, రౌడీషీటర్లను ఎలా నియంత్రించాలో తమకు తెలుసని,అలాగే వరుస నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ పర్యటనలో ఎస్పీ వెంట పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు, డిఎస్పి బి జనార్దన్ రావు పాల్గొన్నారు.

## తెనాలిలో పెరుగుతున్న నేరాలు

తెనాలి టౌన్ అక్టోబర్ 15 (ప్రభాతవార్త): ఇటీవల పట్టణంలో జరుగుతున్న వరుస నేరాలతో ప్రజల్లో భయాందోళనలు రేకెత్తుతున్నాయి. మంగళవారం పట్టణంలోని చెంచుపేటలో పట్టపగలు జనాలందరూ చూస్తుండగా టిఫిన్ బండి వద్ద,టిఫిన్ తింటున్న కోడితాడిపర్రుకు చెందిన జూటూరు తిరుపతిరావు అనే వ్యక్తిని పాతకక్షల నేపథ్యంలో దారుణంగా హత్య చేసిన సంఘటన ప్రజలను భయాందోళనకు




గురిచేసింది. గత కొన్ని నెలల నుండి గమనిస్తే వేర్వేరు కారణాలతో ఏడుగురు హతమయ్యారు. మంగళవారం చెంచుపేటలో జరిగిన హత్య లాగానే,కొన్ని నెలల క్రితం పండ్లవ్యాపారిని దారుణంగా కత్తితో నరికి చంపారు. అలాగే ముత్యంశెట్టి వారి పాలెంలో కూడా ఒంటిమీద నగల కోసం మహిళను హత్య చేయగా, మారిస్ పేట రెండుగేట్లు మధ్య చినపరిమి డొంకరోడ్డులో ఇద్దరు మహిళల హత్యోదంతం,మరల పినపాడులో ఒక హత్య,వార్ఫ్ రోడ్డులో భిక్షగాడిని హత్య,ఇలా వరుస హత్యోదంతాలతో తరచూ జరుగుతున్న చోరీలు, కోట్లాటలు,పట్టణ ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నాయి.గత కొంతకాలంగా పట్టణంలోని రౌడీషీటర్ల పై పోలీసులు కఠినంగా వ్యవహరించగా, మళ్లీ అదేతరహాలో నేర తీవ్రతను తగ్గించటానికి పోలీసులు మరింత నిఘాను పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

16-10pg10fGOBV 12 GNT_16-10pg10fGOBV.qxd 10/16/2025 12:33 AM Page 1



# సహజ సంచలనం

## యుఎస్ ఓపెన్ మాజీ చాంప్ ఓటమి



**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ మాజీ చాంపియన్‌పై భారత్‌కు చందిన యామలపల్లి సహజ సంచలన విజయం సాధించింది. బుధవారం జరిగిన డబ్ల్యూటిఏ 125 అబిర్టో టాంపికో తొలి రౌండ్‌లో భారత క్రీడాకారిణి సహజ మాజీ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఛాంపియన్ స్లోన్ స్టీఫెన్స్‌ను ఓడించింది.

ప్రపంచ ర్యాంక్‌లో 347వ స్థానంలో ఉన్న సహజ, మాజీ ప్రపంచ ర్యాంక్‌లో 3వ స్థానంలో గల స్లోన్‌పై 6-2, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. 24 ఏళ్ల భారత క్రీడాకారిణి మొదటి సెట్‌లోని రెండవ గేమ్‌లోనే స్టీఫెన్స్ సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ ఆధిపత్యం చెలాయించింది. నాల్గవ గేమ్‌లో ఆమె మళ్ళీ బ్రేక్ చేసి 4-0 ఆధిక్యంలో నిలిచింది. ఐదవ గేమ్‌లో స్టీఫెన్స్ ఒక గోల్ సాధించగలిగింది. ఎనిమిదో గేమ్‌లో సహ జా మళ్లీ బ్రేక్ చేసి మొదటి సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది. కాగా 2017యుఎస్ ఓపెన్ ఛాంపియన్ సహజ ఒకదాన్ని వెనక్కి తీసుకునే ముందు 5-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో రెండవ సెట్ కూడా ఇదే తరహాలోసాగింది.సహజా ఎనిమిదోగేమ్‌లో మరోసారిబ్రేక్ పాయింట్‌ను గెలుచుకుని, రెండవ సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది మరియు మ్యాచ్‌ను గంటా 12 నిమిషాల్లో ముగించింది. సహజా తదుపరి మ్యాచ్‌లో గురువారం రెండో సీడ్ పెట్రా మార్కింకోతో తలపడనుంది.

## ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో..

# ఆల్ టైమ్ లీడింగ్ స్కోరర్‌గా రొనాల్డో



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో క్రిస్టియానో రొనాల్డో ఆల్ టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పోర్చుగల్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో బుధవారం నాడు హంగేరీతో జరిగిన 2026 క్వాలిఫైయర్‌లో రెండుసార్లు గోల్ చేయడం ద్వారా ఫిఫా ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ చరిత్రలో ఆల్ టైమ్ లీడింగ్ గోల్ స్కోరర్‌గా నిలిచాడు. రొనాల్డో 22వ నిమిషంలో నెల్సన్ సెమెడో ఇచ్చిన క్రాస్‌ను ముగించి, పోర్చుగల్‌ను సమం చేశాడు, ఆ తర్వాత నునో మెండిస్ గోల్ చేసి ఆతిథ్య జట్టును 2-1 ఆధిక్యంలో ఉంచాడు. దీంతో 40 ఏళ్ల ఫార్వర్డ్ తన 40వ మరియు 41వ క్వాలిఫైయింగ్ గోల్స్ సాధించి, 1998 నుండి 2016 మధ్య 39 గోల్స్ చేసిన మాజీ గ్వాటెమాల అంతర్జాతీయ కార్లోస్ రూయిజ్‌ను అధిగమించాడు. ప్రపంచ కప్ క్వాలిఫయర్స్ చరిత్రలో టాప్ 3 గోల్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్టియానో రొనాల్డో, పోర్చుగల్ 41 గోల్స్, కార్లోస్ రూయిజ్ గ్వాటెమాల 39 గోల్స్, లియోనెల్ మెస్సీ, అర్జెంటీనా 36 గోల్స్‌తో ఉన్నారు.

# టెస్ట్‌లో పాకిస్థాన్ గెలుపు

## 93 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

**న్యూఢిల్లీ:** 2025-27 సీజన్‌లో పాకిస్తాన్ శుభారంభం చేసింది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. లాహోర్‌లో బుధవారం జరిగిన తొలి టెస్టులో స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై రాణించి పర్యాటక సఫారీ జట్టును 93 పరుగుల తేడాతో ఓడించి తద్వారా డబ్ల్యూటిసి తాజా ఎడిషన్‌లో తొలి గెలుపు నమోదు చేసింది.



విజయానికి 277 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఆతిథ్య జట్టు, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ నాలుగో రోజు 183 పరుగులకు ఆలౌటైంది. రెండు జట్ల నుండి స్పిన్నర్లు 34 వికెట్లు పడగొట్టారు. కేవలం ఆరు వికెట్లు మాత్రమే ఫాస్ట్ బౌలర్లకు దక్కాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం బౌలర్ సెనురాన్ ముత్తుసామి 174 పరుగులకు 11 వికెట్లు తీసుకున్నాడు. పాకిస్తాన్ తన తొలి ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 269 పరుగులు చేసింది. ఆతిథ్య జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 167 పరుగులకు కుప్పకూలింది. లంచ్ సమయానికి టూరిస్ట్ ఆరు వికెట్లకు 137 రన్స్ చేసిన తదుపరి సాజిద్ ఖాన్ ముత్తుసామిని 6 రన్స్‌కు అవుట్ చేశాడు. పేసర్ షాహీన్ షా అఫ్రిది కైల్ వెర్రెయిన్ (19), ప్రెనెలన్ సుబ్రాయెన్ (8), కగిసో రబాడ (6)లను అవుట్ చేసి 33 పరుగులకు 4 వికెట్లు పడగొట్టాడు. బ్రెవిస్ 6 ఫోర్లు, 2 సిక్సర్లతో దూకుడుగా కెరీర్‌లో అత్యుత్తమ 54 రన్స్‌కు చేరుకున్నాక నోమన్ అతనిని బౌల్డ్ చేశాడు. సాజిద్ లంచ్ ముందు 45 పరుగులు చేసి బద్దలు కొట్టాడు. పాకిస్తాన్ జట్టు తొలి ఓవర్లోనే ఫాస్ట్‌బౌలర్ షాహీన్ ద్వారాదెబ్బకొట్టింది. అతను టోనీ డిజోర్జిని 16పరుగులవద్ద ఔట్ చేశాడు.


# వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు తన్వీ, రక్షిత, ఉన్నతి

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మహిళా షట్లర్లు టాప్ సీడ్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ రామ్‌రాజ్ 16వ రౌండ్‌కు దూసుకెళ్లారు. పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన ఏకైక భారత షట్లర్‌గా తలసిల జ్ఞాన దత్తు నిలిచాడు. గౌహతిలో బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. తన్వి ఇండోనేషియాకు చెందిన ఓయి వినార్టోను 15-12, 15-7 తేడాతో, ఉన్నతి 15-8, 15-5 తేడాతో అమెరికాకు చెందిన అలిస్ వాంగ్‌ను, రక్షిత సింగపూర్‌కు చెందిన ఆలియా జకారియాపై 11-15, 15-5, 15-8 తేడాతో గెలిచారు. బాలుర సింగిల్స్ విభాగంలో జ్ఞాన దత్తు మాత్రమే భారత్‌కు ఆశాకిరణంగా నిలిచాడు. అతడు 15వ సీడ్ సూర్యాక్ష్ రావత్‌ను 32 మందితో కూడిన ఆల్ ఇండియన్ రౌండ్‌లో 11-5, 15-6, 15-11 తేడాతో ఓడించాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భవ్య ఛబ్రా-విశాఖ టోప్పో జోడీ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకుంది. 14వ సీడ్ భారత ద్వయం డెన్మార్క్‌కు చెందిన అస్కే రోమర్-జాస్మిన్ విల్లిస్ జోడీల చివరి పోరాటాన్ని 15-13, 15-11తో ఓడించాల్సి వచ్చింది. తదుపరి రక్షిత జకారియా 2-12 ఆధిక్యాన్ని నిలిపింది. 18 ఏళ్ల ఆమె ఆ తర్వాత అంతరాన్ని తగ్గించగలిగింది. తనకు అనుకూలంగా ఉండటంతో రక్షిత ఆటను తన ఆధీనంలోకి తీసుకుని తదుపరి రెండు గేమ్‌లను చాలా సులభంగా గెలిచి 32 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించింది.



# ఆసిస్ పర్యటనకు టీమిండియాలో కొత్త ప్లేయర్లు

## తొలిసారి అంతర్జాతీయ అరంగేట్రం



**న్యూఢిల్లీ:** భారత్, వెస్టిండీస్ మధ్య టెస్ట్ సిరీస్ ముగిసింది. టీం ఇండియా ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు బయలు దేరనుంది. రెండు జట్లు అక్టోబర్ 19 నుండి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడతాయి. తర్వాత ఐదు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు కూడా జరుగుతాయి. రెండు సిరీస్‌లకు భారత జట్టును ప్రకటించారు. ఈ పర్యటనలో అంతర్జాతీయ మ్యాచ్ ఆడని ఆరుగురు భారతీయ ఆటగాళ్లు తొలిసారి ఆస్ట్రేలియాలో అడుగుపెడుతున్నారు. వీరిలో తిలక్ వర్మ టీ20 క్రికెట్‌లో భారత జట్టుకు కీలక బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఆసియా కప్ ఫైనల్‌లో భారత దేశం తరపున మ్యాచ్‌విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఫార్మాట్‌లో అతను రెండు సెంచరీలు కూడా చేశాడు. అయితే, ఇది అతని మొదటి ఆస్ట్రేలియా పర్యటన అవుతుంది. రింకు సింగ్ ఇంతకు ముందు ఆస్ట్రేలియాతో ఆడాడు, కానీ ఇది అతని మొదటి పర్యటన అవుతుంది. రింకు 2023లో టీమిండియాలో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత జట్టు టెస్ట్ సిరీస్ ఆడటానికి ఆస్ట్రేలియాకు వెళ్లినా రింకు ఇంకా ఆ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయలేదు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌కు వరుణ్ చక్రవర్తి గట్టి పోటీ ఇస్తాడు. అతను కేవలం 24 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనే 40 వికెట్లు పడగొట్టాడు. ఆసియా వెలుపల, అతను దక్షిణాఫ్రికాలో మాత్రమే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అక్కడ అతను నాలుగు టీ20లలో 12 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ ప్రస్తుతం ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాట్స్‌మన్ కాకుండా మొదటి బంతి నుంచే దాడి చేస్తాడు. బౌలర్లలో అతన్ని భయంకరమైన లక్ష్యంగా మారుస్తాడు. అయితే ఆస్ట్రేలియా పెద్ద మైదానాల్లో సిక్సర్లు కొట్టడం అభిషేక్‌కు సవాలుగా ఉంటుంది. అలాగే జితేష్ శర్మ భారత టీ20 జట్టులో బ్యాకప్ వికెట్ కీపర్‌గా పనిచేస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఐపీఎల్ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించాడు. అయితే, అతను జనవరి 2024 నుండి భారతదేశం తరపున టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆడలేదు. శివం దూబే 2019 లో భారత జట్టులోకి అరంగేట్రం చేశాడు. అయినప్పటికీ, అతను ఇంకా ఆస్ట్రేలియాలో ఆడలేదు. 41 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో, దూబే 419 పరుగులు చేసి 18 వికెట్లు పడగొట్టాడు.

# ఆర్బీఐ ఆదేశించినా తీరుమారని చెక్కుల క్లియరెన్స్!




**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** చెక్కులను ఒక్క రోజులోనే క్లియర్ చేసి ఖాతాదారులకు వేగవంతమైన సేవలు అందించాలన్న ఆర్‌బీఐ సదుద్దేశం బెడిసికొట్టింది. ఈ నెల 4వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన కొత్త చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్) సాంకేతిక సమస్యలతో విఫలమై, దేశవ్యాప్తంగా ఖాతాదారులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోంది. రోజుల తరబడి చెక్కులు క్లియర్ కాకపోవడంతో ఏపీ, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల లావాదేవీలు స్తంభించిపోయాయి. గతంలో చెక్కు క్లియరెన్స్‌కు రెండు రోజులు పట్టేది. అయితే, సీటీఎస్ విధానంతో అదే రోజు క్లియరింగ్ పూర్తవుతుందని ఆర్బీఐ ప్రకటించడంతో అంతా హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఆచరణలో పరిస్థితి తలకిందులైంది. చెక్కు జారీ చేసిన వారి ఖాతా నుంచి డబ్బు డెబిట్ అవుతున్నా, స్వీకరించాల్సిన వారి ఖాతాల్లో ఐదారు రోజులైనా జమ కావడం లేదని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. దీనిపై బ్యాంకులను సంప్రదిస్తే, సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ జరుగుతోందంటూ ఎస్ఎంఎస్‌లు పంపి చేతులు దులుపుకుంటున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ గందరగోళానికి ప్రధాన కారణం బ్యాంకుల సాఫ్ట్‌వేర్‌కు, సీటీఎస్ వ్యవస్థకు మధ్య సరైన అనుసంధానం లేకపోవడమేనని తెలుస్తోంది. చెక్కులపై ఉన్న కొన్ని అంకెలు, కోడ్‌లను కొత్త సిస్టమ్ సరిగ్గా గుర్తించలేకపోతోంది. దీంతో సిబ్బంది వాటిని మళ్లీ మాన్యువల్‌గా పరిశీలించి ప్రాసెస్ చేయాల్సి వస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనికి తోడు, ఈ కొత్త విధానంపై బ్యాంకు సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకపోవడం కూడా సమస్యను మరింత జటిలం చేసింది. ఈ ఇబ్బందులతో విసిగిపోయిన వ్యాపార సంస్థలు చెక్కులను నిరాకరించి, నెఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్ ద్వారా చెల్లింపులు చేయాలని ఖాతాదారులను కోరుతున్నాయి. మొత్తం మీద, వేగవంతమైన సేవలే లక్ష్యంగా ప్రవేశపెట్టిన సీటీఎస్ ప్రస్తుతం ఖాతాదారులకు చుక్కలు చూపిస్తూ, బ్యాంకింగ్ వ్యవస్థకు పెను సవాలుగా మారింది. కొన్ని బ్యాంకుల్లో అయితే చెక్కుల క్లియరెన్స్ పక్షం రోజులు దాటినా కావడంలేదు.

# రెండురోజుల నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 15:** రెండురోజుల నష్టాలనుంచి స్టాక్ మార్కెట్లు లాభాల్లోకి మారాయి. గ్లోబల్ సెంటిమెంట్ బలపడటం, దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరిఆవడం వంటి సెన్సెక్స్,నిఫ్టీలకు మద్దతునిచ్చాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 575.45 పాయింట్లు పెరిగి 82,605.43 వద్దముగిస్తే నిఫ్టీ 50 సూచీ 178.05 పాయింట్లుపెరిగి 25,323.55 వదనద స్థిరపడింది. గడచిన రెండు సెషన్లలో సెన్సెక్స్ 0.57శాతం, నిఫ్టీ 0.55శాతం క్షీణించిన సంగతి తెలిసిందే. ఆర్థికరంగ షేర్లు భారీగాపెరిగాయి. బజాజ్‌ఫైనాన్స్ 4.03శాతం, బజాజ్ ఫిన్‌సెర్వ్ 3.18శాతం, ఎల్‌అండ్‌టి 2.23శాతం వంటివినిఫ్టీలో పెరిగాయి. మార్కెట్‌పరంగా బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.07శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.78శాతంపెరిగినట్లు స్పష్టం అవుతోంది.



# వడ్డీరేట్లు సవరించిన ఎస్‌బిఐ

**ముంబయి, అక్టోబరు 15:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌భారతీయ స్టేట్ బ్యాంక్ అక్టోబర్ నెలకు సంబంధించి కీలక రుణ రేట్లను ప్రకటించింది. ఇది అంతకుముందుతో పోలిస్తే ఏం మారలేదు. ఇక్కడ రెపో లింక్డ్ లెండింగ్ రేట్లకు సంబంధించి.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు ఎంటే వ్యయాధారిత రుణవడ్డీరేటు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేట్లను మార్చలేదు. స్థిరంగానే ఉంచుతున్నట్లు వెల్లడించింది. ఈ వడ్డీ రేట్లు ఇప్పుడు అక్టోబర్ 15 నుంచే అమల్లోకి వస్తున్నట్లు బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆర్బీఐ ఇటీవల కీలక రెపో రేట్లను యథాతథంగానే ఉంచిన సంగతి తెలిసిందే. దీంతో బ్యాంకులు కూడా రుణ రేట్లను పెద్దగా మార్చట్లేదు. ఎస్బీఐ రుణ ఆధారిత వడ్డీ రేట్లు ఎంసీఎల్ఆర్ 7.90 శాతం నుంచి 8.85 శాతంగా ఉన్నాయి. ఓవర్‌నైట్, ఒక నెల ఎంసీఎల్ఆర్ 7.9 శాతంగా ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.30 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతంగా ఉంది. ఇక బ్యాంక్ ఏడాది ఎంసీఎల్ఆర్ 8.75శాతంగా ఉంది. చాలావరకు కన్స్యూమర్‌లోన్స్ ఈ ఏడాది ఎంసీఎల్ఆర్‌తోనే లింక్ అయి ఉంటాయి. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ 8.8 శాతంగా ఉండగా.. మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 8.85 శాతంగా ఉంది. ఆర్బీఐ తన ఎంపిసి 3 సమీక్షల్లో కలిపి ఏకంగా 100 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లు తగ్గించింది. దీంతో 6.50 శాతం నుంచి 5.5 శాతానికి చేరింది. ఇప్పటికీ కొన్ని బ్యాంకులు, ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నా యి. ఎంసీఎల్ఆర్ అంటే వేర్వేరు ఫ్లోటింగ్ రేట్ లోన్లపై వడ్డీ రేట్లను నిర్ణయించేందుకు ఉద్దేశించింది.ముఖ్యంగా పర్సనల్‌లోన్, హోంలోన్, వెహికిల్‌లోన్స్ వడ్డీరేట్లను ఇదే నిర్ణయిం చింది. అన్ని బ్యాంకులు ఒకే విధానాన్ని పాటించాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ.. ఎంసీఎల్ఆర్ విధానం తీసుకొచ్చింది. ఇక్కడ ఎంసీఎల్ఆర్ అంటే బ్యాంకులు లోన్లపై వసూలు చేసే కనీస వడ్డీరేటు అన్నమాట. ఇంతకంటే తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వకూడదు. ఎస్బీఐ హోం లోన్ వడ్డీ రేట్లు 7.50% ాతం నుంచి 8.70 శాతంగా ఉన్నాయి. టాప్ అప్ హోం లోన్ వడ్డీ రేట్లు 8 10.75 శాతంగా ఉన్నాయి. ఇవిఆగస్ట్1 నుంచే అమల్లో ఉన్నాయి.హోంలోన్ ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 0.35%గా ఉంది.కనీసం రూ.3వేలు గరిష్టంగా 12వేలు ప్లస్‌జీఎస్టీగా ఉంది.

# హెచ్‌ఆర్ విభాగంలో అమెజాన్ ఉద్వాసనకు రెడీ!

## ఎఐ వినియోగంపై భారీ పెట్టుబడులే కారణం



**ముంబయి, అక్టోబరు 15:** ప్రముఖ ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతున్నది. ఈసారి సంస్థలోని మానవ వనరుల (హెచ్‌ఆర్) విభాగంలో దాదాపు 15 శాతం మంది ఉద్యోగులపై వేటు వేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీపై భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో, ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అమెజాన్‌లో హెచ్‌ఆర్ విభాగాన్ని పీపుల్ ఎక్స్‌పీరియన్స్ టెక్నాలజీ గ్రూప్‌గా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ విభాగంలో 10,000 మందికి పైగా పనిచేస్తున్నారు. తాజా తొలగింపుల ప్రభావం ప్రధానంగా వీరిపైనే ఉండనుంది. హెచ్‌ఆర్‌తో పాటు ఇతర వినియోగదారుల వ్యాపార విభాగాల్లోనూ ఉద్యోగాల కోత ఉండే అవకాశం ఉందని సంస్థ అంతర్గత వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ వార్తలపై స్పందించేందుకు అమెజాన్ ప్రతినిధి కెల్లీ నాంటెల్ నిరాకరించారు. కంపెనీ కార్యకలాపాల్లో ఏఐ వాడకాన్ని పెంచేందుకు అమెజాన్ భారీగా సన్నాహాలు చేస్తోంది. ఏఐ ఆధారిత డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్ సౌకర్యాల కోసం 2025లో 100 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగుల ఖర్చులను తగ్గించుకొని, సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఈ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. సీఈవో ఆండీ జెస్సీ నేతృత్వంలో 2022 చివరి నుంచి ఇప్పటివరకు కార్పొరేట్ కార్యాలయాల్లో సుమారు 27,000 మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. మెటా, గూగుల్ వంటి ఇతర టెక్ దిగ్గజాలు కూడా ఇదే బాటలో నడిచిన విషయం తెలిసిందే. గత జూన్‌లో ఉద్యోగులకు పంపిన ఒక మెమోలో సీఈవో ఆండీ జెస్సీ ఏఐ ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. ఏఐని అందిపుచ్చుకుని, దాని సామర్థ్యాలను మెరుగుపరచడంలో సహాయపడే వారు కంపెనీని పునర్నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఏఐ వాడకం పెరిగేకొద్దీ మా కార్పొరేట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, రానున్న పండుగల సీజన్ కోసం అమెజాన్ సుమారు 2,50,000 మంది తాత్కాలిక సిబ్బందిని నియమించుకోనుంది. ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, సీజనల్ పద్ధతుల్లో ఈ నియామకాలు చేపట్టనుంది. వీరికి గంటకు సగటున 19 డాలర్లు చెల్లించనున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14